సాక్షి 24|7

వికారాబాద్

మంగళవారం 29-8-2017

సామాజిక తనిఖీలో పాల్గొన్న జిల్లా అధికారులు



వారంలో చెల్లింపులు

ఉపాధి బకాయిలపై డీఆర్‌డీఏ ఏపీడీ వెంకటేశం

జిల్లా వ్యాప్తంగా రూ. 1.80 కోట్లు పెండింగ్

తాండూరులో కొనసాగుతున్న సామాజిక తనిఖీ

తాండూరు:

ఉపాధి హామీ పథకంలో పని చేసిన కూలి డబ్బును వారం రోజుల్లో చెల్లిస్తామని డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ వెంకటేశం అన్నారు. సోమవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 10వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. జిల్లాలోని 18 మండలాల్లో ఉపాధి కూలీల బకాయిలు రూ.1.80 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. తాండూరు మండలంలో రూ.79 లక్షలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. వారం రోజుల్లో కూలీల ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయన్నారు. ప్రస్తుతం తాండూరు మండలానికి సంబంధించిన సామాజిక తనిఖీ కొనసాగుతోందన్నారు. సామాజిక తనిఖీల్లో ముఖ్యంగా కూలి డబ్బులు రాలేదని కూలీలు మొరపెట్టుకుంటున్నారని తెలిపారు. అదేవిధంగా కొంత మంది కూలీలకు పని కల్పించలేదని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఆయా గ్రామాల్లో వర్మీ కంపోస్టుల నిర్మాణాల్లో నాణ్యత పాటించలేదని తనిఖీల్లో తేలిందని,

మిగతా 2వ పేజీలో ▶



ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వలసలు

కదిలిస్తే.. కన్నీళ్లే

ఒక్కో ఇంటిది ఒక్కో దీన గాథ.. మనిషి మనిషికో వ్యధ.. ఎవరిని కదిలించినా.. కష్టాలు.. కన్నీళ్లే.. వ్యవసాయం అచ్చిరాక.. బతుకుదెరువు లేక.. ఉపాధి కోసం మధ్య వర్తుల సాయంతో ఎడారి దేశాలకు వలస వెళ్లి అక్కడ ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న అభాగ్యులు ఎందరో. అక్కడ పడుతున్న సాధకబాధకాలు కుటుంబ సభ్యులకు చెప్పలేక.. అక్కడి నుంచి రాలేక ఒకరు ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారు. మరొకరు ఆరు నెలల జీతం లేక ఇండియన్ ఎంబసీ చొరవతో బతుకు జీవుడా అంటూ ప్రాణాలతో బయటపడ్డారు. వెలుగు చూడని సంఘటనలు ఇంకా మరెన్నో..! - పరిగి

వీరి దారి.. ఎడారి

- సరాసరి రూ. 20 వేలు మించని సంపాదన
- బ్రోకర్ల మాయతో మోసపోతున్న అభాగ్యులు
- కష్టనష్టాలను ఓర్చినా తప్పని ఇబ్బందులు
- ఒక్క ఇబ్రహీంపూర్ నుంచే 300 మంది వలసబాట
- ఒకరు శవమై.. మరొకరు ఎంబసీ చొరవతో ఇంటికి..
- వెలుగు చూడని సంఘటనలు ఎన్నో..

పరిగి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో 350.. ఇబ్రహీంపూర్ తండాలో 60 కుటుంబాల వరకు ఉన్నారు. ఇందులో 90 శాతం మందికి ఎకరం, అరెకరం భూములే ఉన్నాయి. ఉన్న కొద్ది పొలంలో వ్యవసాయం చేసి బతకలేక.. స్థానికంగా ఉపాధి దొరకక.. బతుకుదెరువు వెతుక్కుంటూ ఎడారి దేశాలకు వలస పోతున్నారు. ఆ గ్రామ పంచాయతీలో దాదాపుగా ఇంటికొకరి చొప్పున 300 మంది వలస బాట పట్టారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే వెళ్లి వచ్చిన వారితో కలుపుకుంటే ఈ సంఖ్య మరింత ఎక్కువగానే ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

మోసపోతున్న అభాగ్యులెందరో..

స్థానికంగా ఉపాధి కరువై ఎడారి దేశాలకు వలస వెళుతున్న వారిలో ఎందరో అభాగ్యులు మోసపోయి.. శవాలై ఇళ్లకు చేరుతున్నారు. మూడు నెలల కాలంలో ఒక్క ఇబ్రహీంపూర్‌లో రెండు ఘటనలు చోటు

మిగతా 2వ పేజీలో

మూడో గడువూ సరిపోదు!

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటికీ రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ప్రభుత్వం తాజాగా ఈ నెల 31 తేదీ లోపు ఎట్టిపరిస్థితు ల్లోనూ ఆధార్ నమోదును పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. – సాక్షి, వికారాబాద్, సిద్దిపేట

పూర్తి కథనాలు.. 9లో..



ఆహార సలహా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

సమస్యలు పరిష్కరిస్తాం

- కుటుంబ సభ్యులు ఎవరు వెళ్లినా.. రేషన్
- ఖాళీగా ఉన్న డీలర్ పోస్టుల భర్తీకి చర్యలు
- 'ఈ పాస్' నెట్‌వర్క్ సమస్యను అధిగమిస్తాం
- ఆహార కమిటీ సమావేశంలో కలెక్టర్ దివ్య

అనంతగిరి(వికారాబాద్):

ప్రజా పంపిణీ వ్యవస్థలో సమస్యలుంటే సరిచేస్తామని కలెక్టర్ దివ్య అన్నారు. జిల్లాలో మొట్టమొదటి సారిగా ఆహార సలహా సంఘం సమావేశం కలెక్టర్ దివ్య అధ్యక్షతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులైన ఎమ్మెల్యేలు సంజీవరావు, రామ్మోహన్‌రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 45 అంగన్‌వాడీ సెంటర్లకు చిరుధాన్యాలను అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఈపాస్ మిషన్లు ప్రవేశ పెట్టామని, అవి సమర్థవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. అనంతరం కమిటీ సభ్యుడు, వికారాబాద్ ఎమ్మెల్యే సంజీవ రావు మాట్లాడుతూ గ్రామాల్లో రేషన్‌కార్డులు ఉన్నవారికి నిత్యావసర సరుకులు అందడం

మిగతా 2వ పేజీలో ▶

'బతుకమ్మ' పండుగకు ఇవ్వాలని నిర్ణయం

- చర్యలు వేగవంతం చేసిన అధికారులు
- జిల్లాలో 3 లక్షల చీరలు పంచాలని అంచనా
- చేనేతను ఆదుకునేందుకేనంటున్న అధికారులు
- పంపిణీకి ఆధార్ కార్డు తప్పనసరి



రేషన్‌లో చీరలు

జిల్లాలో ఆహారభద్రతా కార్డులు :	2,34,421
అంత్యోదయ కార్డులు :	27,322
రేషన్ దుకాణాలు :	598

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రేషన్ దుకాణాల ద్వారా చీరల పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం ఎట్టకేలకు కార్యరూపం దాలుస్తోంది. ఇటీవల రంజాన్, క్రిస్మస్ పండుగలను పురస్కరించుకుని ఆ సామాజిక వర్గాలకు ప్రభుత్వం దుస్తులు పంపిణీ చేసింది. ఈ సారి దసరా పండుగ సందర్భంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అయితే ఈసారి కుల మతాలకు అతీతంగా కార్డుల్లో పేర్లున్న ప్రతి మహిళకూ చీరను పంపిణీ చేయనున్నారు. తెలుపు రంగు ఆహారభద్రతా కార్డు కలిగి ఉండి అందులో పేర్లున్న 18 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ చీరలు ఇవ్వనున్నారు. – సాక్షి, వికారాబాద్

వివరాలు 2లో ▶

సమస్యలు పరిష్కరిస్తాం

▶ మొదటి పేజీ తరువాయి

లేదని సమావేశానికి దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ.. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ఈ పాస్ మిషన్లకు నెట్‌వర్క్ సమస్య ఉందని, కొన్ని కార్డుల్లో నలుగురు పేర్లు ఉన్నా.. ఇద్దరికే రేషన్ అందుతోందని తెలిపారు. అంత్యోదయ కార్డులకు బియ్యం ఇవ్వడం లేదని, బియ్యాన్ని ఇదే నెల కాకుండా వచ్చే నెలలో కూడా ఇస్తే బాగుంటుందన్నారు. కార్డు లేని వారికి కొత్త కార్డులు ఇవ్వాలని డీలర్లకు సరుకులు సరిగా తూకం చేసి ఇవ్వాలని, వారికి కమీషన్ పెంచాలని కోరారు. ఇందుకు కలెక్టర్ మాట్లాడుతూ నలుగురిలో ఇద్దరికి బియ్యం అందుతున్న సమస్యను వెంటనే పరిష్కరిస్తామన్నారు. రేషన్‌కార్డులు రద్దయిన వారికి కొత్త కార్డుల ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పెడతామన్నారు. ప్రతి నెలా 25వ తేదీ లోగా సరుకులు తీసుకోవాలని, కుటుంబ సభ్యుల్లో ఎవరు వచ్చినా.. రేషన్ తీసుకోవచ్చని వివరించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న 45 డీలర్ల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామన్నారు. రేషన్ షాపులతో కందిపప్పును కూడా అందించాలని కొందరు సభ్యులు కోరగా దీనిపై కూడా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ పార్టీల సభ్యులతో పాటు డీఆర్వో సంధ్యారాణి, డీసీఎస్ఓ పద్మజ, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, సివిల్‌సప్లై డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

వారంలో చెల్లింపులు

▶ మొదటి పేజీ తరువాయి

అంతేగాక మస్టర్లపై అధికారుల సంతకాలు లేవని కూడా తేలిందని వివరించారు. 2015లో గోనూర్ గ్రామానికి చెందిన బోయిని చంద్రప్ప మరణించాడు. అయితే 2016లో ఆయన ఉపాధి కూలీ పనులు చేసి డబ్బులు తీసుకున్నట్లు సామాజిక తనిఖీలో గుర్తించినట్లు తెలిపారు. అయితే కంప్యూటర్ ఆపరేటర్ వల్ల ఈ సమస్య తలెత్తిందని గుర్తించామన్నారు.

కొనసాగుతున్న సామాజిక తనిఖీ..

తాండూరు మండలంలో 2016 ఫిబ్రవరి నుంచి 2017 ఏప్రిల్ వరకు 25 గ్రామ పంచాయతీల్లో రూ. 6 కోట్ల 19 లక్షల పనులకు సోమవారం ప్రజావేదిక నిర్వహించారు. సోమవారం తాండూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 6 గంటల వరకు 10 గ్రామాలకు సంబంధించిన సామాజిక తనిఖీలు జరిగాయి. ఇందులో బెల్కటూర్, బిజ్వార్, ఐనెల్లి, కోటబాసుపల్లి, ఓగిపూర్, అంతారం, ఖాంజాపూర్, నారాయణపూర్, గోనూర్ గ్రామాలకు సంబంధించి ప్రజావేదికలో వివరాలు వెల్లడించారు. మిగతా గ్రామాల సామాజిక తనిఖీలు కూడా కొనసాగుతున్నాయి. ఈ తనిఖీల్లో జిల్లా అదనపు పీడీ వెంకటేశం, డీవీఓ అమరేష్, ఎస్ఆర్‌పీ అంజయ్యగౌడ్, ఎంపీపీ కొస్గి లక్ష్మమ్మ, ఎంపీడీఓ జగన్మోహన్‌రావు, ఏపీఓ శారద, వైస్ ఎంపీపీ శేఖర్, మండల కో – ఆప్షన్ సభ్యులు రషీద్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆకాశవాణి సేవలు నిరుపమానం


మాట్లాడుతున్న మారుతీరావు

సాక్షి, హైదరాబాద్: తెలుగు సాహిత్యం, భాషా వికాసానికి ఆకాశవాణి చేసిన సేవలు నిరుపమానమని నటుడు, రచయిత గొల్లపూడి మారుతీరావు అన్నారు. సాహిత్య అకాడమీ, ఆకాశవాణి, తెలంగాణ భాషా సాంస్కృతిక ఆధ్వర్యంలో రవీంద్ర భారతిలో నిర్వహిస్తున్న రెండు రోజుల సెమినార్ సోమవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవులపల్లి, దాశరథి, బుచ్చిబాబు, గోపీచంద్, మునిమాణిక్యం, రావూరి భరద్వాజ, పింగళి లక్ష్మీకాంతం తదితర ఎందరో సాహితీవేత్తలు అకాశవాణికి తమ సేవలందించారని గుర్తు చేశారు. అలా అకాశవాణి భాషా సాహిత్యాలకు ఒక ఒరవడి దిద్దిందన్నారు.

ఆకాశవాణి సేవలను గుర్తు చేస్తూ ఈ సెమినార్ ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. తొలిరోజు శ్రవణ భాషా వైశిష్ట్యం, రేడియో నాడు–నేడు, రేడియోను తీర్చిదిద్దిన సాహితీమూర్తులు, రేడియో నాటకం, కథ, కవిత్వం అంశాలపై డాక్టర్ పీఎస్ గోపాలకృష్ణ, ఇంద్రగంటి శ్రీకాంత శర్మ, గొల్లపూడి మారుతీరావు, ఓలేటి పార్వతీశం పత్రాలు సమర్పించారు.

సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి అధ్యక్షులు ఆచార్య ఎన్.గోపీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీరి దారి.. ఎడారి

ఉపాధి కోసం వెళ్లి శవమై వచ్చాడు..



బతుకు దెరువు కోసం వెళ్లిన ఓ యువకుడు సౌదీలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇబ్రహీపూర్ తండాకు చెందిన గోవింద్‌నాయక్, మాణిబాయిలకు ముగ్గురు కుమారులు, ఓ కుమార్తె. పెద్ద కుమారులిద్దరూ వారి కున్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తున్నాడు. అయితే చిన్న కుమారుడు శ్రీనివాస్ (26) 10వ తరగతి వరకు చదువుకుని మూడున్నరేళ్ల క్రితం బతుకు దెరువు నిమిత్తం సౌదికి వెళ్లాడు. అక్కడే ఉంటున్న అఖిల్ అనే వ్యక్తి శ్రీనివాస్‌ను హౌస్ డ్రైవర్‌గా పనిలో పెట్టాడు. కాగా.. ఈ ఏడాది ఫిబ్రవరి చివరలో శ్రీనివాస్ కారులో సిగ్నల్ క్రాస్ చేస్తుండగా ముందుగా వెళుతున్న వాహనాన్ని ఢీ కొట్టాడు. దీంతో సౌదీ పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. అక్కడి చట్టాల ప్రకారం నేరం చేసిన వ్యక్తికి పది రోజుల జైలు (ఈ శిక్షను పోలీస్ స్టేషన్లోనే అమలు చేస్తారు). దీనికి తోడు రూ. మూడు వేల రియాల్ జరిమానా విధిస్తారు. శ్రీనివాస్ శిక్షణ అనుభవిస్తుండగా.. అనుమానాస్పద స్థితిలో పోలీస్‌స్టేషన్‌లోనే మృతి చెందాడు. కుటుంబానికి అండగా ఉంటాడనుకున్న కుమారుడు ఇలా అర్ధంతరంగా తనువు చాలించడంతో శ్రీనివాస్ తల్లిదండ్రులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎన్నో ప్రయత్నాల అనంతరం ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో శ్రీనివాస్ మృతదేహాన్ని 40 రోజులకు ఇంటికి తీసుకువచ్చారుట.

ఎంబసీ చొరవతో..



ఇబ్రహీంపూర్‌కు చెందిన జడల బాబయ్యకు అర ఎకరం పొలం ఉంది. అందులో వ్యవసాయం చేసి కుటుంబాన్ని పోషించలేనని భావించిన ఆయన.. గత 15 ఏళ్ల క్రితం మస్కట్‌కు వలస వెళ్లాడు. అతడికి అక్కడ నెలకు వెళ్లిన కొత్తలో రూ. 8 వేలు ఇచ్చే వారు కాగా.. ప్రస్తుతం రూ. 15 వేలకు పెరిగింది. ప్రతి రెండేళ్లకోసారి ఇంటికి వచ్చి నెల రోజుల పాటు ఇక్కడ ఉండేవాడు. అక్కడి సంపాదనతో కుటుంబాన్ని పోషిస్తూ వచ్చాడు. కాగా.. తాను పనిచేస్తున్న కంపెనీ ఓనర్.. ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదు. చివరకు తినేందుకు తిండి కూడా లేని పస్తున్నాడు. ఈ నేపథ్యంలో బాధితులంతా.. రోడ్డెక్కినా ఫలితం లేకుండాపోయింది. చివరకు ఇండియన్ ఎంబసీ చొరవ చూపడంతో బాబయ్య ఇటీవల ఇంటికి వచ్చాడు. తమకు స్థానికంగా ఉపాధి లేకే వలస వెళుతున్నామని.. ప్రభుత్వం స్పందించి ఇక్కడే ఉపాధి చూపించాలని ఆయన కోరుతున్నాడు.

▶ మొదటి పేజీ తరువాయి

చేసుకున్నాయి. ఇందులో ఒకరు లాకప్‌డెత్ రూపంలో శవమై ఇంటికి చేరగా.. మరొకరు.. ఓనర్ చేతిలో మోసపోయి ఆరు నెలల వేతనం వదిలేసి ఇండియన్ ఎంబసీ చొరవతో ఇంటికి చేరాడు. ఇక్కడి నుంచి వెళ్లే సమయంలో బ్రోకర్ల చేతిలో, అక్కడికి వెళ్లాక ఓనర్ల చేతిలో మోసపోయి తిరిగి వస్తున్నవారు అనేకమంది. అయితే జరిగిన విషయాన్ని చెబితే.. పరువుపోతుందని మిన్నకుండిపోతున్నారు.

నెల సంపాదన అంతంత మాత్రమే..

గల్ఫ్ దేశాలైన దుబాయ్, సౌది, మస్కట్ తదితర దేశాలకు బతుకు దెరువుకోసం వలసలు వెళుతున్న వారు నెలకు రూ. 10 నుంచి 15 వేలకు మించి సంపాదించడం లేదు. ఇందులో సాధారణ కూలీ పనులు చేసే వారు నెలకు రూ. 10 వేలు మాత్రమే సంపాదిస్తుండగా తాపీ మేస్త్రీలు రూ. 15 వేల నుంచి రూ. 18 వేల వరకు సంపాదిస్తున్నారు.

కుటుంబ పోషణకే సరీ..

కుటుంబాన్ని వదిలి.. రెండేళ్లకోసారి వచ్చి వెళ్లే వారి సంపాదన కుటుంబ పోషణకు సరిపోతోంది. మహా అయితే పెళ్లిళ్లు, పేరంటాలు, ఇతర చిన్నచిన్న ఫంక్షన్లు చేసిన సమయంలో చేసిన అప్పులు తీరుస్తున్నారు. తప్పిస్తే జమ చేసి ఆస్తులు కొనుగోలు చేసిన దాఖలాలు ఎక్కడా కనిపించవు. చాలా కుటుంబాల్లో వివాహం చేసుకున్న నెల రెండు నెలలకే అప్పులు తీర్చేందుకు వలస బాట పడుతున్నారు.

స్థానికంగా ఉపాధి లేకే..

తరతరాలుగా వస్తున్న వృత్తులు చాలా వరకు నేడు కాలగర్భంలో కలిసిపోగా.. గ్రామాల్లో ఉపాధి మార్గాలు కూడా మూసుకుపోయాయి. తమకున్న ఎకరం, అరెకరం పొలంలో వ్యవసాయం చేయలేక.. స్థానికంగా బతుకు దెరువు లేక వలసబాట పట్టక తప్పడం లేదంటున్నారు ఇక్కడి వాసులు. కార్పొరేషన్ రుణాలిచ్చి స్వయం ఉపాధికి ఊతమిస్తున్నామని చెబుతున్న చిలుక పలుకులు చేతల్లో కనిపించడం లేదు. ఎప్పుడో ఒక సారి గ్రామానికి ఒకరిద్దరికి రుణాలిచ్చినా.. అవి ఆయా పార్టీలు, పలుకుబడి ఉన్న నేతలకే ఇస్తుండడంతో వసలు తప్పడం లేదు.

రేషన్‌లో చీరలు..

సాక్షి, వికారాబాద్: బతుకమ్మ పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా వ్యాప్తంగా ఉన్న ఆహార భద్రతాకార్డు దారులకు చీరలు పంపిణీ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో ఆహార భద్రతా కార్డులు 2,34,421 ఉన్నాయి. ఇవి కాకుండా 27,322 అంత్యోదయ కార్డులున్నాయి. అయితే ఒకరికంటే ఎక్కువ మహిళలు ఆహార భద్రతా కార్డులో 18 సంవత్సరాలకు పైబడినవారు సుమారుగా 20 వేలకు పైగా ఉన్నారని అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో జిల్లాకు సుమారుగా 3 లక్షల చీరలు అవసరమవుతాయని భావిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా వచ్చేవారంలోగా చీరలు జిల్లాలో ఎంపిక చేసిన స్టాక్ పాయింట్లకు వచ్చే అవకాశం ఉంది. తద్వారా ఏయే గ్రామానికి ఎన్ని చీరలు అవసరమవుతాయో లెక్కేసి వాటిని వచ్చేనెల 15వ తేదీలోగా గ్రామాల్లో ఎంపిక చేసిన స్టాక్ పాయింట్లకు చేర్చాలని ప్రభుత్వం ఇప్పటికే జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

వచ్చేనెల 18, 19, 20 తేదీల్లో పంపిణీ..

చీరల పంపిణీ కార్యక్రమాన్ని వచ్చే నెల 18, 19, 20 తేదీల్లో పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో వీటిని పంపిణీ చేస్తారు. కులమతాలకు అతీతంగా ఆహారభద్రతా కార్డులో పేరున్న ప్రతి మహిళలకూ ఒక చీరను అందజేయనున్నారు. చీరను తీసుకెళ్లే సమయంలో సంబంధిత రేషన్‌డీలర్ లేదా అధికారికి ఆహారభద్రతా కార్డుతో సహా ఆధార్‌కార్డును కూడా చూపించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. పంపిణీలో ఎలాంటి అక్రమాలు చోటుచేసుకోకుండా అర్హులైన వారికే చీరలను అందించే విధంగా జిల్లా స్థాయిలో ఈ బాధ్యతను కలెక్టర్లకు ప్రభుత్వం అప్పగించింది. డివిజన్ స్థాయిలో ఆర్డీఓ, మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీఓలు, గ్రామస్థాయిలో వీఆర్వోలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారు.

చేనేతలకు అండగా ఉండేందుకే..

చేనేత కార్మికులకు అండగా ఉండేందుకే ప్రభుత్వం చీరల పంపిణీ కార్యక్రమాన్ని తలపెట్టింది. ఇప్పటికే వారానికి ఒక్కరోజు (ప్రతి సోమవారం) అధికారులంతా చేనేత వస్త్రాలనే ధరించాలని ప్రభుత్వం సూచించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆహార భద్రత కార్డు లబ్ధిదారులకు చేనేత చీరలను అందించడం ద్వారా వారికి ఆర్థికంగా చేయూత నిచ్చినట్లవుతుందని ప్రభుత్వం భావించింది. ఇందుకు విధివిధానాలను రెండు నెలల క్రితమే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ అధ్యక్షతన ఉన్నతాధికారుల సమావేశం నిర్వహించి ఖరారు చేశారు. చేనేత కార్మికుల వద్ద రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాలకు సరిపోయినన్ని చీరలు అందుబాటులో లేకుంటే చేనేత కార్మికులకు ఆర్డర్ చేసి తయారు చేయించారు. చీరల పంపిణీ ద్వారా తెలంగాణకే సొంతమైన బతుకమ్మ ప్రాధాన్యతను మరింత ప్రాచుర్యంలోకి తేవడమే కాకుండా మహిళలకు కూడా సముచిత గౌరవాన్ని ఇచ్చినట్లు భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలుస్తోంది.

పారదర్శకంగా చీరల పంపిణీ

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగానే సుమారు 3 లక్షల చీరలు అవసరం అవుతాయని ఇప్పటికే నివేదిక పంపాం. వచ్చేనెల 18, 19, 20 తేదీల్లో జిల్లాలోని గ్రామాల్లో పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పారదర్శకంగా ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు చేశాం. – **తాండూరులో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ దివ్య**

సోషల్ మీడియాను వినియోగించుకోవాలి

హైదరాబాద్: ప్రభుత్వం సోషల్ మీడియా సహయంతో ప్రజలకు సేవలందిస్తోం దని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి పి.మురళీధర్‌రావు అన్నారు. బీజేవైఎం ఆధ్వర్యంలో సోమవారం హనుమాన్‌టేకిడిలోని శ్రీప్రగతి మహావిద్యాలయంలో సోషల్ మీడియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీజేపీ సత్తా చాటేందుకు సోషల్ మీడియాను విరివిగా ఉపయోగించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. మీడియా బీజేపీని మతతత్వ పార్టీగా చిత్రికరిస్తోందని ఆరోపించారు. విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ ట్వీటర్ ద్వారా ఎన్నో సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. బీజేపీ కార్యకర్తలు సామాజక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిషన్ తెలంగాణ పేరుతో రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలకు సోషల్ మీడియాపై శిక్షణనిస్తామన్నారు.

చెరువులోకి కలుషిత నీరు


మేనేజర్‌కు కలుషిత నీటిని చూపిస్తున్న స్థానికులు

- కోళ్లఫారం నుంచి విడుదల
- అనారోగ్యం బారిన పడుతున్న జనం
- కోళ్లఫారం ఎదుట స్థానికుల ఆందోళన
- గడువు ఇవ్వాలని మేనేజర్ విజ్ఞప్తి

ధారూరు(వికారాబాద్):

కోళ్లఫారం నుంచి విడుదలవుతున్న కలుషిత జలాలు చెరువులో కలుస్తున్నాయి.. జనం అనారోగ్యం పాలవుతున్నారని స్థానికులు సోమవారం కోళ్లఫారం ఎదుట ఆందోళనకు దిగారు. మండల పరిధిలోని అంపల్లి గ్రామ సమీపంలో శ్రీఆజేశ్వరీ గ్రూప్స్ అధ్వర్యంలో కోళ్లఫారం కొనసాగుతుంది. అందులో నుంచి వెలువడుతున్న కలుషిత నీరంతా పక్కనే ఉన్న రాస్నం గ్రామం(యాలాల మండలం) గంగిరెడ్డి చెరువులోకి చేరుతుంది. దీంతో చెరువులోని నీరంతా కలుషితమై అందులోని చేపలు మృత్యువాత పడుతున్నాయి. దీంతోపాటు స్థానికులు అనారోగ్యంబారినపడుతున్నారని తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు చెరువు నీటితో సాగుచేసిన పంటలు నాశనం అవుతున్నాయని మండిపడుతూ సోమవారం సర్పంచ్ పద్మలత అధ్వర్యంలో కోళ్లఫారం ఎదుట ఆందోళనకు దిగారు. చెరువు నీరుతాగిన కొన్ని పశువులు చనిపోయాయని, మరికొన్ని అనారోగ్యం పాలయ్యాయని తెలిపారు. చెరువు కింద 300 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారని వివరించారు. రాస్నం గ్రామంతో పాటు పక్కనే ఉన్న గంగాసాగర్, తంగెడిపల్లి తండాల ప్రజలు సైతం కలుషిత నీటితో ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని ధ్వజమెత్తారు. ఆయా గ్రామాల్లోని బోరుబావుల్లోని నీరు కలుషితమవుతుందన్నారు. దాదాపు వెయ్యి కుటుంబాలు కలుషిత కోరల్లో చిక్కుకున్నాయని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొంత సమయం ఇవ్వండి

కోళ్లఫారంలోని కలుషిత నీరు చెరువులోకి చేరుతుందన్న విషయం తమ దృష్టికి రాలేదని కోళ్లఫారం మేనేజర్ రామారావు తెలిపారు. తమకు కొంత గడవు ఇవ్వాలని ప్రాధేయపడ్డారు. చెరువులోకి కలుషిత జలాలు చేరకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో జనం ఆందోళన విరమించారు.

చేపల వేటకు వెళ్లి మృత్యుఒడిలోకి


మోత్యానాయక్ మృతదేహం

యాలాల(తాండూరు): చేపలు పట్టేందుకు చెరువులోకి వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు నీటమునిగి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలోని బాణాపూర్‌లో సోమ వారం జరిగింది. ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జర్పుల మోత్యానాయక్(30) ఈనెల 26న రాత్రి సమయంలో గ్రామ శివారులోని చెరువులో చేపలు పట్టేందుకు వెళుతున్నానని చెప్పి ఇంట్లో నుంచి బయలుదేరాడు. మరుసటి రోజు ఉదయం ఆయన ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు, గ్రామస్తులు చెరువు వద్ద గాలించారు. గట్టుపై మోత్యానాయక్ దుస్తులు కనిపించడంతో చెరువులో గజ ఈతగాళ్లతో వెతికించారు. అయినా ఫలితం లేకుండా పోయింది. అయితే, సోమవారం ఉదయం చెరువులో మోత్యానాయక్ మృతదేహం తేలడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారమిచ్చారు. చేపలవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతిచెంది ఉంటాడని కుటుంబసభ్యులు, పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహానికి తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు అప్పగించారు. మృతుడి భార్య సక్రిబాయి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ తెలిపారు.

అనారోగ్యంతో డిగ్రీ విద్యార్థి మృతి


ఆశప్ప(ఫైల్)

యాలాల(తాండూరు): అనారోగ్యంతో ఓ డిగ్రీ విద్యార్థి మృతి చెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని దేవనూరులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డె రాములు, అమృతమ్మ దంపతులకు నలుగురు సంతానం. వీరిలో రెండో కొడుకు ఆశప్ప(23)తాండూరు పట్టణంలోని ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆశప్ప కొన్ని రోజులగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. పలు ఆస్పత్రుల్లో కుటుంబీకులు చికిత్స చేయించినా ఫలితం లేకుండా పోయింది. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం అతడు ఇంట్లో ఉండగా ఒక్కసారిగా కుప్పకూలిపోయి మృతి చెందాడు. చేతికి అంది వచ్చిన కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి.

నాలాలో పడి వ్యక్తి మృతి

హైదరాబాద్:

నాలాలో చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం చోటుచేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మూడు రోజుల నుంచి వరుసగా కురుస్తున్న వర్షాలకు చెరువుల్లో నుంచి చేపలు నాలాల్లోకి వస్తుండటంతో సోమవారం ఆల్విన్ కాలనీ నాలాలో చేపలు పట్టేందుకు ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన మధు (35) వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో అతడికి ఫిట్స్ రావడంతో నాలాలో పడి మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో...

భాగ్యనగర్‌కాలనీ: ప్రమాదవశాత్తు నాలాలో పడి ఓ వృద్ధుడు మృతి చెందాడు. కూకట్‌పల్లి ఎస్ఐ గోపీనాథ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగద్గిరిగుట్ట శ్రీనివాస్ నగర్‌లో నివాసముంటున్న షేక్ బషీర్ (65) కూకట్‌పల్లి శక్తినగర్‌లో సింధూ ట్రావెల్స్‌లో వాచ్‌మన్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇదిలా ఉండగా, ఆదివారం సాయంత్రం ఆయన స్థానికంగా ఉన్న నాలా కల్వర్టుపై కూర్చొని ఉన్నాడు. ఈక్రమంలో ప్రమాదవశాత్తు జారి అందులో పడిపోయి మృతిచెందాడు. సోమవారం ఉదయం కాలనీ వాసులు గమనించి పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

సైకిల్‌ను తప్పించబోయి ఆటో బోల్తా

- ఐదుగురు విద్యార్థులకు తీవ్రగాయాలు
- తాండూరులోని జిల్లా ఆస్పత్రిలో చికిత్స
- గొట్టిగఖుర్దు–కాశీంపూర్ మార్గంలో ఘటన


గాయపడిన విద్యార్థిని శిరీష

బషీరాబాద్(తాండూరు): స్కూల్ విద్యార్థులతో వెళ్తున్న ఓ ఆటో సైకిల్‌ను తప్పించే క్రమంలో అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో ఐదుగురు విద్యార్థులు గాయపడ్డారు. మండల పరిధిలోని గొట్టిగఖుర్దు–కాశీంపూర్ మార్గంలో ఈ ఘటన సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. పాఠశాల హెచ్‌ఎం నర్సింగ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొట్టిగఖుర్దు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బహదూర్ తండాకు చెందిన 8 మంది విద్యార్థులు రోజు మాదిరిగా సాయంత్రం పాఠశాల వదిలిపెట్టిన తర్వాత ఆటోలో ఇంటికి బయలుదేరారు. అయితే, కాశీంపూర్–గొట్టిగకుర్దు మార్గంలో సైకిల్‌పై వెళ్తున్న ఓ విద్యార్థిని తప్పించే క్రమంలో ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని మీన, 7వ తరగతి విద్యార్థులు నందిని, శిరీష, వినోద్‌తో పాటు మొత్తం ఐదుగురు విద్యార్థుల కాళ్లు, చేతులు విరిగిపోయాయి. హఠాత్ పరిణామంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. క్షతగాత్రులను స్థానికులు చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న విద్యార్థు తల్లిదండ్రులు ఆస్పత్రికి చేరుకున్నారు. పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు రవికాంత్, కార్యదర్శి నర్సింహ్మారెడ్డి తదితరులు విద్యార్థులను పరామర్శించారు. ఆటో బోల్తా ఘటనపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. త్రుటిలో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చెబుతున్నారు.


ఆస్పత్రిలో విద్యార్థిని మీన


క్షతగాత్రురాలు నందిని

మొక్కజొన్నను ధ్వంసం చేసిన అడవిపందులు


ధ్వంసమైన మొక్కజొన్న పంట

దోమ(పరిగి): అడవి పందులు మొక్కజొన్న పంట ధ్వంసం చేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. దోమ మండల కేంద్రానికి చెందిన రైతులు భీమయ్య, సత్తయ్య, దస్తయ్య, నర్సింలు రెండెకరాల చొప్పున ఖరీఫ్‌లో మొక్కజొన్న సాగుచేశారు. ఈనేపథ్యంలో ఆదివారం రాత్రి అడవి పందులు మొక్కజొన్న కంకులను తిని ఇష్టానుసారంగా పంటను ధ్వంసం చేశాయి. తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



క్షతగాత్రులు నారాయణ, భూపతి

బైక్‌ను ఢీకొన్న అడవిపంది

ఇద్దరికి గాయాలు

యాలాల(తాండూరు): అడవిపంది బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండల పరిధిలో సోమవారం ఉదయం జరిగింది. వివరాలు.. బండమీదిపల్లికి చెందిన గడ్డల నారాయణ, కొమ్ము భూపతి పనినిమిత్తం బైక్‌పై కొడంగల్ వెళ్లారు. అనంతరం తిరిగి స్వగ్రామానికి వస్తుండగా ఎరన్‌పల్లి సమీపంలోకి రాగానే పొలాల్లోంచి వచ్చిన ఓ అడవిపంది వీరి బైక్‌ను ఢీకొంది. దీంతో అదుపుతప్పి బైక్ కిందపడడంతో నారాయణ, భూపతికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఇద్దరినీ చికిత్స నిమిత్తం తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో నారాయణ పరిస్థితి విషమంగా ఉండటంతో నగరంలోని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, అలాగే ముంబైలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తూర్పు రాజస్తాన్, పశ్చిమ మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళలో మోస్తరు వర్షం పడుతుంది. దక్షిణ తమిళనాడు మినహా మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు పడే అవకాశం ఉంది.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
27.1°/22.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.2	26.6
కోల్‌కతా	32.2	26.4
బెంగళూరు	26.2	20.5
ముంబై	28.7	24.2
చెన్నై	31.8	27.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	34.0/26.8	నల్లగొండ	30.0/25.4
అనంతపురం	33.0/24.2	ఆదిలాబాద్	30.0/22.1
గుంటూరు	32.8/24.8	ఏలూరు	29.7/25.6
నెల్లూరు	32.6/25.6	తాడేపల్లిగూడెం	29.7/25.6
చిత్తూరు	32.5/26.5	ఖమ్మం	29.2/21.4
తిరుపతి	32.5/26.5	కరీంనగర్	29.1/26.0
కడప	31.2/25.5	నిజామాబాద్	28.9/24.0
వరంగల్	30.7/24.5	కాకినాడ	28.1/26.0
శ్రీకాకుళం	30.6/25.5	హైదరాబాద్	27.1/22.3
విజయనగరం	30.6/25.5	రంగారెడ్డి	27.1/22.3
విజయవాడ	30.3/25.2	విశాఖపట్నం	27.0/24.0
మహబూబ్‌నగర్	30.3/23.7	రాజమండ్రి	26.7/25.6
కర్నూలు	30.2/23.4	మెదక్	26.6/21.3

బుల్లితెర

W

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 కాకినాడ ఓట్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 కాకినాడ ఓట్
ఉ.10.30 కాకినాడ ఓట్
మ.02.30 కాకినాడ ఓట్
సా.04.30 కాకినాడ ఓట్
సా.05.00 కాకినాడ ఓట్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 సోగ్గాడి పెళ్ళాం
ఉ.09.30 గోపి గోడమీద పిల్లి
మ.12.00 జెమిని
మ.03.00 అల్లరి ప్రియుడు
రా.09.00 బంగారు బుల్లోడు



మూవీస్ నౌ
ఉ.08.50 హూ యామ్ ఐ?
ఉ.11.05 మోడరన్ టైమ్స్
మ.12.50 ఆక్టోపస్సీ
సా.04.35 ట్రెమోర్స్ 2
రా.06.35 యాంట్-మ్యాన్



హెచ్‌బీవో
ఉ.06.40 రష్ అవర్ 2
ఉ.11.59 మ్యాన్ ఆఫ్ స్టీల్
మ.02.28 ద ఇటాలియన్ జాబ్
సా.04.26 వెల్కమ్ టు ద జంగిల్
రా.09.00 ద హ్యాంగోవర్-2



స్టార్ గోల్డ్
ఉ.06.50 రామాయణ: ద ఎపిక్
ఉ.09.05 వాంటెడ్
మ.12.20 ధృవ
మ.03.40 గంగాజల్
సా.06.55 సింగం రిటర్న్స్



మా మూవీస్
ఉ.07.00 సిసింద్రీ
ఉ.09.00 హలో బ్రదర్
మ.12.00 ఆవిడా మా ఆవిడే
మ.03.00 రాజన్న
సా.05.00 శిరిడి సాయి



జీ క్లాసిక్
ఉ.06.29 గోపిచంద్ జాసూస్
ఉ.09.24 శిఖర్
మ.12.25 దీవార్
మ.03.05 రంగ్
రా.10.42 భవానీ జంక్షన్

పాడి-పంట

బంతి తోటలో లాభాల పరిమళం

- సీజన్‌ను బట్టి సాగుచేస్తే మంచి ధర
- దసరా, బతుకమ్మ పండుగలకు ఫుల్ గిరాకీ



షాబాద్ మండలంలోని లక్ష్మారావుగూడలో సాగు చేస్తున్న బంతి తోట

రాయితీ ఇస్తే బాగుంటుంది...



పూల తోటల పెంపకంపై ప్రోత్సాహం అవసరం. కరువు పరిస్థితుల్లో ఆరుతడి పంటగా బంతిని సాగు చేసుకుంటే మంచి ఆదాయం పొందవచ్చు. ప్రభుత్వం పూలతోటల పెంపకంపై శిక్షణ ఇవ్వడంతో పాటు సబ్సిడీలను పెంచి ఇవ్వాలి. అలా చేస్తే అందరూ పూలతోటల పెంపకంపై ఆసక్తి పెంచుకుంటారు.

– బంటు కిష్టయ్య, రైతు, లక్ష్మరావుగూడ

షాబాద్(చేవెళ్ల): బంతి మొక్కలను నాటేందుకు ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలి. మార్కెటింగ్ సీజన్‌ను బట్టి బంతినారు నాటడం మంచిది. శుభాకార్యాలు, పండుగలు, పెళ్లిళ్ల సీజన్లను బట్టి బంతిని సాగు చేస్తే రైతులు మంచి లాభాలను ఆర్జించే అవకాశం ఉంటుంది. ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు, సూచనలతో మేలైన రకాలను ఎంపిక చేసుకోవడంతో పాటు బంతి తోటలో తీసుకొవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవడం మంచిది.

సాగు ఇలా...

- బంతి మొక్కలను నాటే ప్రదేశాన్ని దుక్కి దున్ని ఉంచుకోవాలి.
- మార్కెట్‌లో లభించే మేలైన విత్తనాలను తీసుకుని వరి పంట మాదిరిగానే బంతి నారును పోసుకోవాలి.
- నెలరోజుల పాటు నారును పెంచడం ఉత్తమం.
- మొక్కలు ఎదిగిన తరువాత నాటుకోవాలి.
- నాటిన కొద్దిరోజులకు కలుపు మొక్కలు వస్తే వాటిని తీసివేయాలి.
- తగిన మోతాదులో ఉద్యాన అధికారులు సూచించిన ప్రకారం తగినంత యూరియా, డీఏపీ, అవసరమైనప్పుడు క్రిమిసంహారక మందులను పిచికారీ చేయాలి.

45 రోజులకు పూత మొదలు...

- నారు నాటిన 45 రోజుల నుంచి బంతి చెట్టు పూలు పూయడం మొదలవుతుంది. బంతి పూలు సూమారు మూడు నుంచి నాలుగు నెలల వరకు పూలు పూసే అవకాశం ఉంటుంది. అయితే వాతావరణంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పంటకు తగిన యాజమాన్య పద్ధతులను పాటించాల్సి ఉంటుంది.

పండుగలతో ఫుల్ గిరాకీ...

నెల రోజుల క్రితం చాలా తక్కువ ధర ఉన్న బంతి పూలు అక్టోబర్ మాసం మొదలు కాగానే అమాంతం పెరిగిపెయింది. ఇందుకు కారణం ఈ నెలలో బతుకమ్మ ఉత్సవాలు, దసరా పండుగ తోపాటు దీపావళి పండుగలు వరుసగా రావడమే. ఏటా రైతు దసరా మాసం చూసే బంతిపూలను సాగు చేస్తుంటారు.

అంతేకాకుండా. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత బతుకమ్మను అధికారికంగా నిర్వహించడంతో పూల గిరాకీ పెరిగిపోయింది. గత నెల రూ.20. రూ.30 పలికిన పూల ధర ప్రస్తుతం రూ.60 పలుకుతోంది. అంతేకాకుండా డిసెంబర్, జనవరి నెలలో అయ్యప్ప, శివ స్వాముల మాలధారణ, పెళ్లిళ్ల వంటి శుభకార్యాలు ఉండటంతో పూల ధరలు ఇప్పట్లో పడిపోయే అవకాశం లేదు. ఇలా సీజన్‌కు అనుకూలంగా పూలతోటలను సాగు చేస్తే రైతులు తక్కువ సమయంలో, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుంది.



చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
130	150

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి, క్యూ వెలుపలకు వచ్చింది.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు– ఖాళీ లేవు

సేవలు:

సహస్రదీపాలంకరణ సేవ –ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



పెండింగ్ కేసులపై జారీ చేసిన సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలి



మాట్లాడుతున్న సంఘం ప్రతినిధులు

హైదరాబాద్: 2012కు ముందునాటి పెండింగ్ కేసుల న్నింటినీ 2018 మార్చి నాటికి పూర్తి చేయాలని ఉమ్మడి హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్‌ను వెనక్కి తీసుకోవాలని భారత ప్రజా న్యాయవాదుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి న్యాయవాది డి.సురేశ్‌కుమార్ డిమాండ్ చేశారు. దీనిని వ్యతిరేకిస్తూ మంగళవారం అన్ని కోర్టుల్లో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపాలని పిలుపునిచ్చారు. హైదర్‌గూడ ఎన్ఎస్ఎస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెండింగ్ కేసులను సత్వరమే ముగించాలని ఉమ్మడి హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్‌తో సుదీర్ఘకాలంగా ఎన్నో కారణాలతో పెండింగ్‌లో ఉన్న కేసులు మరుగునపడే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేశారు. హైకోర్టులో తగినంత మంది న్యాయమూర్తులు లేరన్నారు. 69 మంది జడ్జీల అవసరం ఉన్నప్పటికీ, 36 మంది మాత్రమే ఉన్నారన్నారు. దీంతో అనేక ఏళ్లుగా చాలా కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 1న విధులను బహిష్కరించి న్యాయవాదులందరూ సమ్మె చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వెంకన్న, దశరథ్, భల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. మిత్రులతో స్వల్ప వివాదాలు. ఆలోచనలు కలసిరావు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

వృషభం: పనులు విజయవంతంగా సాగుతాయి. ఆప్తుల నుంచి శుభవార్తలు. వాహనయోగం. చర్చల్లో పురోగతి. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతులు.



మిథునం: అప్రయత్న కార్యసిద్ధి. ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

కర్కాటకం: శ్రమ తప్పదు. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో వివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళం.

సింహం: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబంలో చికాకులు. ఆరోగ్యభంగం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో మార్పులు.

కన్య: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థిక ప్రగతి. నూతనోత్సాహంతో ముందడుగు వేస్తారు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

తుల: వ్యవహారాలలో అవరోధాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపార విస్తరణ. ఉద్యోగులకు నూతనోత్సాహం.

ధనుస్సు: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో అకారణంగా విరోధాలు. దూరప్రయాణాలు. ఆరోగ్యసమస్యలు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప చికాకులు.

మకరం: కుటుంబసభ్యులతో సఖ్యత. విందు వినోదాలు. యత్నకార్యసిద్ధి. వస్తులాభాలు. పాతమిత్రుల కలయిక. వృత్తి, వ్యాపారాలలో ముందడుగు.

కుంభం: అనుకూల సమాచారం. ఇంటాబయటా ప్రోత్సాహం. ఆర్థికాభివృద్ధి. భూవివాదాల పరిష్కారం. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

మీనం: కుటుంబ, ఆరోగ్య సమస్యలు. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. మిత్రులతో కలహాలు. వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటాయి. ఉద్యోగులకు పనిభారం.

– సింహంభట్ల సుబ్బారావు

ప్రహరీని నిర్మించండి



ధారూరు: నాగారంలోని ప్రాథమిక పాఠశాలకు నిర్మించిన ప్రహరీ పాడైంది. దీంతో మేకలు, పశువులు లోపలికి వస్తున్నాయి. హరితహారం కింద నాటిన మొక్కలను నాశనం చేస్తున్నాయి. ప్రహరీ లేక పందులు కూడా పాఠశాల లోపలికి వస్తున్నాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

బడిలో అన్నీ సమస్యలే



పాఠశాలలో వర్షం నీటి గుంట



పాఠశాల ఆవరణలోకి వస్తున్న మురుగు నీరు



మురుగు నీటిలోంచి వస్తున్న విద్యార్థులు

వికారాబాద్:

మండలంలోని ఘనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు తాండవిస్తున్నాయి. పాఠశాలలో సుమారు 140 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి సరిపడు గదులు, మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ముందు ఉన్న క్రీడా మైదానం గుంతలమయంగా మారడంతో వర్షం నీరు పాఠశాల ఎదుట వర్షం నీరు నిలువ ఉండడంతో దుర్గంధంగా వ్యాపిస్తోంది. దీంతో విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళ్లాలంటే ఆ నీటిగుంట నుంచే వెళ్లాల్సి వస్తోంది. మరుగుదొడ్లు ఉన్నా నీటి వసతి లేక నిరుపయోగంగా మారాయి. మురుగు కాలువలు లేక గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వచ్చే మురుగు నీరు పాఠశాల ముందుకు వస్తోంది. ఈ నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలకు ఆవాసంగా మారింది. పాఠశాలకు ప్రహరీ లేక పోవడంతో పశువులు లోనికి చొరబడి చదువులకు ఆటంకం కలిగిస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

స్ప్రే పంపుల కోసం ఎదురుచూపు

వికారాబాద్: పత్తి, కూరగాయ పంటలకు స్ప్రే చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే పంపుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. సకాలంలో ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది పత్తి వేయరాదని చెప్పిన వ్యవసాయ అధికారుల మాటలు విన్న రైతులు సోయాబీన్ ఇతరేతర పంటలు వేసి ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు చవిచూశారు. ఈ ఏడాది వ్యవసాయ అధికారుల మాటలు నమ్మకుండా మండలంలో రైతులకు ఇష్టమైన పత్తి పంటను అధిక విస్తీర్ణంలో సాగుచేశారు. నెలరోజులుగా వర్షాలు లేక పత్తిపంటకు ఎర్రతెగుళ్ల సోకి పాడవుతోంది. ఈ క్రమంలో పంటకు క్రిమి సంహారక మందులు పిచికారీ చేసి కాపాడుకునేందుకు స్ప్రే పంపుల కోసం రెండు నెలలుగా వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు స్పందించడంలేదు. మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు పత్తిపంట చిగురించడంతో ఆశలు పెంచుకున్న రైతులు సబ్సిడీ స్ప్రే పంపుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్ప్రే పంపులు సరఫరా చేయాలని కోరుతున్నారు.

సామూహిక సెలవు పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

ధారూరు: సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పోస్టర్‌ను మండల పరిషత్, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది సోమవారం విడుదల చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని, పాత పెన్షన్ స్కీంను మంజూరు చేయాలని డిమాండు చేస్తూ సామూహిక సెలవు కార్యక్రమాన్ని వారు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మాస్ లీవ్ పత్రాన్ని రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది తహసీల్దార్ గాయత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ మున్నయ్య, ఆర్ఐలు యాదయ్య, శ్రీలత, ఐకేపీ ఏపీఎం దేవయ్య, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

నత్త నడకన 'భగీరథ'



ఎన్కేపల్లిలో కొనసాగుతున్న భగీరథ పనులు

మోమిన్‌పేట: మిషన్ భగీరథ పనులు నత్త నడకన కొనసాగడంతో మండలంలోని ఎన్కేపల్లి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి వెంట వేస్తున్న పైపులైన్ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. పైపులైన్ పనులు మందకొడిగా నడవడంతో పొలాలకు ఎరువులు, వ్యవసాయ పనిముట్లను తీసుకెళ్లేందుకు గ్రామస్తులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామం సమీపంలో పనులు చేయడంలో జాప్యం చేస్తున్నారు. మర్పల్లి మండలానికి చెందిన నాలుగు గ్రామాల ప్రజలు నిత్యం వికారాబాద్‌కు ఎన్కేపల్లి మీదుగా వెళ్తుంటారు. వారంతా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ పనులు వేగవంతం చేయడం లేదని ఆరోపిస్తున్నారు. వర్షాలు పడితే రోడ్డంతా బురదమయంగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పనులు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పూజలందుకుంటున్న గణనాథులు



ధారూరు: వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



ధన్నారంలో పూజలు చేస్తున్న ప్రసాద్‌కుమార్

ధారూరు: మండల కేంద్రంలో నెలకొల్పిన వినాయక విగ్రహాలకు నాలుగు రోజుల నుంచి పూజలు కొనసాగుతున్నాయి. గ్రామంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేస్తున్నారు. సోమవారం వీరభద్రేశ్వర ఆలయంలో వినాయక మండపం వద్ద అన్నదానం చేశారు. అనంతరం కోట్‌పల్లి ప్రాజెక్టులో నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని ధన్నారంలో మాజీమంత్రి ప్రసాద్‌కుమార్ గణనాథున్ని సోమవారం దర్శించుకున్నారు.

లోకల్ వాయిస్

వీధిలైట్లు వేయడం లేదు



నవాబుపేట: గ్రామాల్లో వీధిలైట్లు కూడా వేయడంలేదు. ఇదేమని స్థానిక సర్పంచ్‌ను అడిగితే నిధులు లేవని సమాధానం చెబుతున్నాడు. ఏడాది నుంచి గేట్‌వనంపల్లిలో వీధిలైట్లు లేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గ్రామం మొత్తం అంధకారంలో మునుగుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. అధికారులు స్పందించి లైట్లు వేయించాలి.

- రత్నం, టీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు

బీటీ రోడ్డు వేయాలి



మోమిన్‌పేట: కోల్కుందకు చంద్రాయన్‌పల్లి మీదుగా ఉన్న రోడ్డుకు బీటీ వేయాలి. మండల కేంద్రానికి వచ్చేందుకు మూడు గ్రామాల ప్రజలు 8 కిలోమీటర్లు అదనంగా తిరిగి వెళ్లాల్సి వస్తోంది. బీటీ రోడ్లకు రీబీటీ, మెటల్ రోడ్లను నూతన బీటీ రోడ్లుగా ప్రభుత్వం మారుస్తున్నా ఈ రోడ్డుకు మోక్షం లభించడం లేదు. రోడ్డు మొత్తం కంకర తేలి గుంతలమయమైంది.

- శంకర్, ఎంపీటీసీ సభ్యుడు కోల్కుంద

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

విద్యార్థులకు మొక్కల పంపిణీ



మొక్కలు తీసుకెళ్తున్న విద్యార్థులు

బొంరాస్‌పేట(కొడంగల్) :మండల పరిధిలోని రేగడిమైలారం ఎంపీహెచ్‌ఎస్‌లో సో మవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మొక్కల ను పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు హరితహారం, మొక్కల సంరక్షణ, చెట్ల పెంపకం ఆవశ్యకతను వివరించారు. ప్రతి విద్యార్థి కి రెండు మొక్కలను పంపిణీ చేశారు.

బడ్జెట్‌ను రజకులు సద్వినియోగం చేసుకోవాలి

అనంతగిరి(వికారాబాద్): రజకుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.250 కోట్లు ఇచ్చినందుకుగాను సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రాష్ట్ర రజక జేఏసీ జిల్లా అధ్యక్షుడు పీ.రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బడ్జెట్‌ను రజకులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ కుటుంబం నుంచి ఒక్కరి చొప్పున 11–15 మంది వరకు ఒక సంఘాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ అవకాశంను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వాలి




ఎంఈఓకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

దౌల్తాబాద్ (కొడంగల్): సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 1న సామూహిక సెలవుకు అనుమతి ఇవ్వాలని మండలంలోని వివిధ ఉపాధ్యాయ సంఘా ల నాయకులు సోమవారం ఎంఈఓ హాజిమలాంగ్‌మియాకు వినతిపత్రం అందజేశారు. నూతన పెన్షన్ విధానంతో రాష్ట్రంలోని 1లక్ష 20వేల మంది ఉద్యోగుల కుటుంబాలు వీధినపడుతాయని చెప్పారు. ఈ నేపథ్యంలో తాము నిర్వహించే నిరసనకు వచ్చే నెల 1న సెలవు ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో బందెప్ప, సాయిలు, రాజు, రాములు ఉన్నారు.

లేగదూడల పట్టివేత

ఆందోళనకు దిగిన గోరక్షక దళ సభ్యులు



యువకులు అడ్డుకున్న లేగదూడలు

ధారూరు(వికారాబాద్): గోవులను తరలిస్తున్నారని అనుమానించి గోరక్షక దళ యువకులు అడ్డగించారు. లేగదూడలతో పాటు నాలుగు అవులను తరలిస్తున్నారనే సమాచారంతో ధారూరుకు చెందిన యువకులు (గోరక్షక సభ్యులు) అడ్డగించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. వివరాలు.. బంట్వారం మండలం తొర్మామిడి గ్రామం నుంచి ధారూరుకు రోడ్డు మార్గంలో ఆవులను తరలిస్తున్నారని వెంకటాపూర్‌కు చెందిన ఓ యువకుడు ధారూరులోని గోరక్షక దళ సభ్యులకు సమాచారం ఇచ్చాడు. దీంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చి బైక్‌లపై వెళ్లి సభ్యులు రుద్రారం గ్రామ సమీపంలో రోడ్డుపై తరలిస్తున్న లేగదూడలను అడ్డగించారు. ధారూరు పశువైద్యాధికారి స్వాతి పోలీసుల సూచన మేరకు అక్కడికి వెళ్లి లేగదూడల వయసును నిర్ధారించారు. ఆవులు లేకపోవడంతో పోలీసులు లేగదూడలను వదిలిపెట్టారు. రెండేళ్ల లోపు దూడలను విక్రయించడానికి వీలులేదని, ఇతర వాటిని విక్రయించవచ్చని ఎస్‌ఐ సంతోష్‌కుమార్ చెప్పారు. లేగదూడలను విక్రయించవచ్చని, వధించేందుకు వీలులేదని పశువైద్యాధికారి స్వాతి తెలిపారు.

విజృంభిస్తున్న విషజ్వరాలు

- తండాల్లో అడుగడుగునా పైపులైన్ లీకేజీలు
- కలుషిత నీరే దిక్కంటున్న తండావాసులు
- మరమ్మతులు చేయిస్తా: ఈఓపీఆర్డీ



పైపులైన్ లీకేజీ



గ్లూకోజ్ బాటిల్ ఎక్కిస్తున్న దృశ్యం



బాలుడితో కుటుంబ సభ్యులు

పెద్దేముల్(తాండూరు):

గిరిజన తండాల్లో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. కలుషిత నీరు తాగి తండావాసులు రోగాల బారిన పడుతున్నారు. స్థానికంగా మౌలిక వసతులు కరువైనా వారిని పట్టించుకునే నాథుడు లేక బిక్కుబిక్కుమంటున్నారు.

పెద్దేముల్ మండలంలోని ఆత్కూర్ తండాల్లో గిరిజనులు జ్వరాలతో తల్లడిల్లుతున్నారు. అడుగడుగునా పైపులైన్ల లీకేజీలు, తాగునీళ్ల కలుషిత కావడంతో అదే నీరు తాగి రోగాలబారిన పడుతున్నారు. పైపులైన్ లీకేజీకి గురవుతున్నా ఇప్పటి వరకు సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు. ఆత్కూర్ పంచాయతీ అనుబంధం గ్రామం ఆత్కూర్ తండా. తండాకు చెందిన సేనాబాయి (50), వేదిత్ (12), కమిలిబాయి (40), నర్సింగ్ (45), కమిలిబాయి(35), శంకర్ (25), కవలలు రాము, లక్ష్మన్ (12)లతో పాటు మరికొంత మంది జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారు. సేనాబాయికి మూడు రోజుల నుంచి జ్వరం తగ్గకపోవడం సోమవారం ప్రైవేట్ వైద్యులు గ్లూకోస్ పెట్టారు. 12ఏళ్ల వేదిత్‌ను పెద్దేముల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించినట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. తండాల్లో ఎండకాలంలో పైపులైన్ కోసం తవ్విన గుంతలు మూయకపోవడం, పైపులైన్‌లు మరమ్మతులు చేయకపోవడం, వర్షం నీరు కలుషితం కావడంతో రోగాల బారిన పడుతున్నామని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరమ్మతులు చేయిస్తా : ఈఓపీఆర్డీ

అత్కూర్ తండాలో పైపులైన్ లీకేజీల విషయమై ఈఓపీఆర్డీ మధుసుదన్‌కు వివరణ కోరగా అత్కూర్ పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి రెండు రోజుల్లో పైపులైన్ లీకేజీకి మరమ్మతులు చేయిస్తానన్నారు. తండాలో వైద్య శిబిరం ఏర్పాటుకు వైద్యాధికారులతో మాట్లాడతాని తెలిపారు. దోమల నివారణకు కూడా బ్లీచింగ్ పౌడర్, దోమల మందులను పిచికారి చేయిస్తాని చెప్పారు.

మౌలిక వసతులు కల్పించాలని ధర్నా



మోమిన్‌పేటలో బస్టాండులో నిలిపిన బస్సులు



ధర్నా చేస్తున్న రాజకీయ జేఏసీ నాయకులు

మోమిన్‌పేట(వికారాబాద్): మండల కేంద్రంలోని బస్టాండులో మౌలిక వసతులు కల్పించాలని మండల రాజకీయ జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగుదొడ్లు, తాగునీటి వసతి, విద్యుత్ సరఫరా లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. చినుకు పడితే చాలు బస్టాండ్ మొత్తం బురదమయంగా మారుతోందని, దీంతో ప్రయాణికులు రోడ్డుపై నిల్చోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. పలు మార్లు వికారాబాద్ డిపో మేనేజర్‌కు సమస్యలు విన్నవించినా ఎలాంటి స్పందనలేదన్నారు. రాష్ట్ర రావాణా శాఖ మంత్రి ఇలాఖాలో బస్టాండు దుస్థితి ఘోరంగా ఉందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు బస్సులు వదిలేది లేదన్నారు. వికారాబాదు డిపో మేనేజర్ భాను ప్రకాష్, డీవీఎం హరి అక్కడకు చేరుకొని సమస్యలు పరిష్కరిస్తామని ధర్నా ఉపసంహరించుకోవాలని వారితో తెలిపారు. వారు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిరాజోద్దీన్, సుభాష్‌గౌడ్, వెంకట్, హఫిజ్‌ఖాన్, మజార్, సాంబారెడ్డి, బ్రహ్మానంద్‌రెడ్డి, నారాయణ, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ అంతం.. జాక్టో పంతం

- ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఎస్‌టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం
- నల్ల బ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ ఎదుట నిరసన



అధికారులకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

వికారాబాద్ అర్బన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని అమలుచేయాలని ఎస్‌టీయూటీఎస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బసిరెడ్డి, మాణిక్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, ఉద్యోగులు పలకల బ్యాడ్జీలు ధరించి కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల పాలిటశాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని ఎత్తేసే వరకు పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానంతో ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం 2004 నుంచి సీపీఎస్ విధానాన్ని విధానపరంగా తీసుకొస్తూ దాని అమలు విషయాన్ని ఆయా రాష్ట్రాల ఇష్టాయిష్టాలకు వదిలేసిందన్నారు. అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానంలో ఉన్న సుమారు 1.25 లక్షల మంది ఉద్యోగుల క్షేమం కోరి సీపీఎస్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానంను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను అమలుచేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్ అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నర్సింహులు, వేణుగోపాల్, బసప్ప, సత్తయ్య, రాములు, రామక్రిష్ణ, రహీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరిస్తాం

- కలెక్టర్ దివ్య దేవరాజన్
- తాండూరులో ప్రజావాణి
- ప్రజల నుంచి 63 అర్జీల స్వీకరణ

తాండూరు టౌన్: సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ దివ్యదేవరాజన్ సూచించారు. సోమవారం ఆమె తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యలు ప్రజావాణి ద్వారా పరిష్కారమవుతున్నాయన్నారు. సమస్య తీవ్రతను బట్టి ఆయా అధికారులకు ఆదేశాలు జారీ చేసి వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా ప్రజలు ప్రజావాణిలో అర్జీలు పెట్టుకోవచ్చని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు సరిగా పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా సోమవారం 63మంది వివిధ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీ పెట్టుకున్నారు. పలుమార్లు అర్జీలు పెట్టుకున్నా ఫలితం లేకుండా పోతుందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో మళ్లీమళ్లీ అర్జీలు పెట్టుకోవాల్సి వస్తోందని చెప్పారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, డీఆర్‌డీఓ పీడీ జాన్సన్ తదితరులు ఉన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ దివ్య దేవరాజన్

బీసీ కార్పొరేషన్ బడ్జెట్‌ను విడుదల చేయండి



2014–15 సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ కింద మంజూరు అయిన రుణాలకు సంబంధించి బడ్జెట్‌ను వెంటనే విడుదల చేయాలి. రుణాలు మంజూరై మూడేళ్లు గడుస్తున్నా బడ్జెట్ విడుదల కాకపోవడంతో బీసీలు నిరాశలో ఉన్నారు. అలాగే 2017–18కి బడ్జెట్ మంజూరు చేసిన ప్రభుత్వం వెంటనే యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేయాలి. రెండు నెలల క్రితం రూ.102 కోట్లు కేటాయించిన ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలి.

–బొప్పి సురేష్, జిల్లా అధ్యక్షుడు, బీజేపీ ఓబీసీ మోర్చా

కల్యాణలక్ష్మి ఎప్పుడు వస్తుందో?



గతేడాది ఏప్రిల్ నెలలో నా కూతురు వివాహం చేశాను. కల్యాణ లక్ష్మి పథకం కింద డబ్బులు ఇస్తామంటే పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకున్నాం. ఏడాదిగా తిరుగుతున్నాను. మొదట్లో బిడ్డ పేరుపై బ్యాంకు ఖాతా తెరవమన్నారు. ఇప్పుడేమో తల్లి పేరుతో ఖాతా తెరవాలంటున్నారు. అసలు డబ్బులు ఇస్తారో లేదో తెలియడం లేదు.

–భీమప్ప, గోనూరు, తాండూరు మండలం

నాలుగు నెలలుగా పింఛన్ లేదు



నాకు కళ్లు కనిపించవు. గతంలో నెలనెలా పింఛను వచ్చేది. గత నాలుగు నెలలుగా పింఛను రావడం లేదు. మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశాను. వాళ్లు ఏ వివరాలు సరిగా చెప్పడం లేదు. తిరిగి తిరిగి విసిగిపోయాను. కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి వచ్చాను. కనీసం పింఛన్ ఎందుకు నిలిచిపోయిందో కూడా ఎవరూ చెప్పడం లేదు.

– అన్వర్, పాత తాండూరు

మీసేవ ఏర్పాటు చేయండి



మాది రుద్రారం గ్రామం, కొడంగల్ మండలం.సుమారు ఆరువేల జనాభా కలిగిన మా గ్రామంలో ఒకే మీసేవా కేంద్రం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలకు సేవలు త్వరగా అందడం లేదు. గ్రామంలో మరో మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. నిరుద్యోగినైన నాకు స్వయం ఉపాధి పొందేందుకు అధికారులు మీసేవ కేంద్రం ఏర్పాటు చేయిస్తే బాగుంటుంది.

–ప్రవీణ్, రుద్రారం, కొడంగల్

గెస్ట్ లెక్చరర్ల వేతనాలు పెంచాలి



ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అతిథి అధ్యాపకులుగా పనిచేస్తున్న వారికి కేవలం రూ.7200 మాత్రమే ఇస్తున్నారు. రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా పీరియడ్లు బోధిస్తున్నాం. చాలీచాలని జీతంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సర్కార్ స్పందించి గంటకు రూ.500 మేరకు పెంచాలని కోరుతున్నాం.

– తారకాచారి, గెస్ట్ లెక్చరర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు

తక్షణమే చర్యలు తీసుకోండి

అనంతగిరి(వికారాబాద్): ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి సంధ్యారాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈమేరకు సోమవారం వికారాబాద్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ప్రజావాణిలో భాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ విశ్వనాథం, ఆయా శాఖల అధికారులు ఉన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

దుర్వాసనతో ఇబ్బందిగా ఉంది..



వికారాబాద్ అనంతగిరి ఘాట్ రోడ్డులో రోడ్డు పక్కనే చెత్త డంప్ చేయడంతో పక్కనే ఉన్న ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు, సిబ్బంది తీవ్ర దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. అధికారులకు విన్నవించినా ఫలితం లేదు.

–మాలిని, ఆశ్రమ పాఠశాల నిర్వాహకురాలు,

నా భూమిని కబ్జా నుంచి కాపాడాలి



నవాబుపేట మండలంలోని చించల్‌పేటలో 189/6 సర్వేనంబర్‌లో నాకు 5 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. 1976లో అలాట్ చేసింది. నాటి నుంచి నేను భూమి సాగు చేస్తున్నాను. కొందరు వ్యక్తులు వచ్చి భూమి కబ్జా చేయడానికి యత్నిస్తున్నారు. –కృష్ణారెడ్డి, మాజీ సైనికుడు

ఇల్లు ఇప్పించండి



మాది నిరుపేద కుటుంబం. ఉండటానికి సొంత ఇల్లు లేదు. నేను కోట్‌పల్లిలో చెప్పులు కుడుతూ జీవనం కొనసాగిస్తున్నాను. కిరాయి ఇంట్లో ఉంటూ బతకడం కష్టంగా మారింది. ప్రభుత్వం అందిస్తున్న ఇళ్ల పథకంతో నాకు సొంత ఇల్లు ఇప్పిస్తే బాగుంటుంది.

– మహాదేవమ్మ, కోట్‌పల్లి

- సెప్టెంబర్ 18న బతుకమ్మ చీరల పంపిణీ
- వచ్చేనెలలో ఎనిమిది మండలాల్లో గొర్రెల పంపిణీ
- నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తి
- వచ్చే ఏడాది 100 శాతం మట్టి వినాయకుల ప్రతిష్ఠాపనకు చర్యలు
- కలెక్టర్ దివ్యదేవరాజన్

త్వరలో రూ.18 లక్షల టేకు మొక్కలు

తాండూరు టౌన్: హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా త్వరలో రైతులకు టేకు మొక్కలను అందించనున్నట్లు కలెక్టర్ దివ్యదేవరాజన్ పేర్కొన్నారు. సోమ వారం ఆమె తాండూరులో జరిగిన ప్రజావాణిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. వర్షాలు బాగానే కురుస్తున్నాయని, వెంటనే జిల్లా వ్యాప్తంగా 18 లక్షల టేకు మొక్కలను రైతులకు అందజేయనున్నట్లు చెప్పారు. అక్టోబర్ మాసంలోగా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. తొలి విడత హరితహారంలో జిల్లా వ్యాప్తంగా 46లక్షల మొక్కలను పలుచోట్ల నాటించామన్నారు. ప్రతి గ్రామంలో హరిత పుస్తకం ఏర్పాటు చేసి నాటిన మొక్కల వివరాలను అందులో పొందుపరుస్తున్నామని తెలిపారు. అలాగే సిమెంటు కర్మాగారాల పరిధిలో ఐదు లక్షల మొక్కలను నాటాలని ఆయా కంపెనీల యాజమాన్యాలను ఆదేశించామన్నారు. సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో జిల్లాలో బతుకమ్మ చీరల పంపిణీ చేపట్టనున్నామన్నారు. సెప్టెంబర్ 15న లోపు గ్రామాల్లోని స్టాక్ పాయింట్లకు చీరలను చేరవేయనున్నట్లు చెప్పారు. ఆహార భద్రతా కార్డుల్లో పేరు ఉండి, 18 ఏళ్ల వయసు నిండిన మహిళలకు మాత్రమే చీరలను అందజేస్తామన్నారు. ఒకవేళ కార్డుల్లో పేర్లు లేకపోతే తమ వివరాలను నమోదు చేసుకుంటే వారికి కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. గ్రామాల్లోని అన్ని మతాలు, కులాల వారికి చీరలను పంపిణీ చేస్తామని వివరించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 3లక్షల మందికి చీరలను అందిస్తామన్నారు. జిల్లాలో గొర్రెల లబ్ధిదారులకు త్వరలోనే జీవాలను పంపిణీ చేస్తామని తెలియజేశారు. దోమ, మర్పల్లి, బొంరాస్‌పేట్, పెద్దేముల్, కొడంగల్, పూడూరు, వికారాబాద్, కోటపల్లి మండలాల్లో 10,954 గొర్రెలను అందజేస్తామని చెప్పారు. గొర్రెలను వైద్యుల పర్యవేక్షణలో బీజాపూర్, షోలాపూర్, యాద్గిర్ తదితర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్నట్లు చెప్పారు. ఒక్కో యూనిట్‌కు రూ.1,25,000 ఖర్చు చేస్తున్నామన్నారు. ఇందులో 25శాతం డబ్బులను లబ్ధిదారులు డీడీల రూపంలో వెంటనే చెల్లించాలన్నారు. తాండూరు పరిధిలో వినాయక నిమజ్జనం మంగళవారం జరుగనున్నందున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలీసు, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల అధికారులు ఆయా పనుల్లో నిమగ్నమై ఉన్నారన్నారు. అలాగే వికారాబాద్, కొడంగల్‌లో 11 రోజులకు నిమజ్జనం చేయనున్నారని తెలిపారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలని కోరారు. వచ్చే ఏడాది జిల్లా వ్యాప్తంగా అన్ని చోట్ల 100 శాతం కేవలం మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించే విధంగా భక్తులకు అవగాహన కల్పిస్తామన్నారు. తాండూరు సబ్‌కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, డీఆర్‌డీఓ పీడీ జాన్సన్ ఉన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ దివ్యదేవరాజన్

- పాఠశాలల్లో మైదానాలు, సామగ్రి కరువు
- ఆటలకు దూరమవుతున్న విద్యార్థులు
- మరుగున పడుతున్న గ్రామీణ క్రీడా నేపుణ్యం
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

మొక్కుబడి క్రీడలు



మైదానంలేని పాఠశాల



ఖోఖో ఆడుతున్న విద్యార్థులు

కరన్‌కోట్: హాకీలో భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఆటగాడు ధ్యాన్‌చంద్. ఒలింపిక్ ఆటగాడిగా, కోచ్‌గా తన ప్రతిభ చూపి మనదేశానికి మూడుసార్లు స్వర్ణ పతకాలు సాధించి పెట్టారు. 1905 అగస్టు 29న అలహాదాబాద్‌లో జన్మించిన ఆయన పుట్టినరోజును జాతీయ క్రీడల దినోత్సవంగా జరుపుకుంటున్నారు. క్రీడల్లో దేశం ముందుండాలన్న ఆయన కన్న కలలు నేటికీ నెరవేరడం లేదు. అంతర్జాతీయ స్థాయిలో మన రాష్ట్రమంత జనాభా కూడా లేని చిన్న చిన్న దేశాల క్రీడాకారులు పదుల సంఖ్యలో బంగారు పతకాలు సాధిస్తూ విశ్వ విజేతలుగా నిలుస్తున్నారు. మరీ సుమారు 135 కోట్ల జనాభా గల భారతదేశం ఇప్పటివరకు సరిగ్గా రాణించలేకపోవడం ఎవరి తప్పిదం, ఈ దుస్థితికి కారణమేమిటి? క్రీడల్లో రాజకీయ పెత్తనమా, క్రీడలను ప్రోత్సహించని ప్రభుత్వాల తప్పిదమా? కిందిస్థాయి నుంచి క్రీడలను ప్రోత్సాహించలేని తల్లి దండ్రులదా? అని ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది యువకులు ఆ యా క్రీడల్లో ప్రతిభను కనబరుస్తున్నా వారి ప్రోత్సాహం లేకపోవడంతో పంథాను మార్చుకుని కాలం వెళ్లదీస్తున్నారు.

కరువైన ఆదరణ

మార్కులు, ర్యాంకుల పోటీ ప్రపంచంలో ఆటలకు ఆదరణ కరువైంది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఆటల్లో పూర్తిగా వెనుకబడిపోతున్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడాకారులను తీర్చిదిద్దాల్సి ఉండగా ఏ పాఠశాల్లో అలాంటి ప్రయత్నం జరగడంలేదు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. మరి వారు రాణించాలంటే పాఠశాల స్థాయిలోనే బలమైన పునాదులు పడాలి. ఆ దిశగా సాధన చేసేందుకు ప్రధానంగా క్రీడా పరికరాలు, మైదానాలు అందుబాటులో ఉండాలి. కాని ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవి కనిపించవు. ఉన్నా అరకొరే. జిల్లాలోని సగం పాఠశాలల్లో కొన్నేళ్లుగా పీఈటీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పలు పాఠశాలల్లో పీఈటీలు ఉన్నప్పటికీ క్రీడా మైదానాలు ఇరుకుగా ఉండడంతో విద్యార్థులకు పుర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వలేకపోతున్నారు. అంతేకాకుండా పలు క్రీడలకు అవసరమయ్యే సామగ్రి కూడా అందుబాటులో లేవు. పాఠశాలలకు సమీపంలో ప్రభుత్వ స్థలాలున్నా వాటిని క్రీడా మైదానాలుగా ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. తాండూరు మండల పరిధిలో 9 జడ్పీ పాఠశాలలకు 3 పాఠశాలల్లో మాత్రమే పీఈటీలు ఉన్నారు. పీఈటీలు ఉన్న పాఠశాలల్లో నామమాత్రంగా కబడ్డీ, ఖోఖో వంటి క్రీడలను మొక్కుబడిగా ఆడిస్తున్నారు. గ్రామీణ విద్యార్థుల్లో క్రీడల పట్ల ఉత్సాహం ఉన్నప్పటికీ ప్రోత్సాహం అందక ముందడుగు వేయలేక పోతున్నారు. మారుమూల గ్రామాల్లో ఏ ఒక్కరో ఇద్దరో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు వెళ్లిన వారికి ఆర్థిక ఇబ్బందులకు తోడు ఆదరించే వారు లేక తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పలువురు క్రీడాకారులు నిరాశకు లోనవుతున్నారు. ఇప్పటికేనా ప్రభుత్వం క్రీడలపై శ్రద్ధ చూపించి మరో ధ్యానచంద్, సైనా నెహ్వాల్, సింధు వంటి క్రీడాకారులు పుట్టుకొచ్చి దేశ ఖ్యాతి నలుమూలలు వ్యాప్తి చెందాలని కోరుకుదాం.

ప్రత్యేక నిధులు కేటాయించాలి



పాఠశాలలో క్రీడలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. అప్పుడే విద్యార్థుల క్రీడా సామగ్రి కొనుగోలుతో పాటు ప్రోత్సహకాలు అందించేందుకు ఉపయోగపడతాయి. విద్యార్థులకు ఆటలు ఆడించేందుకు నిత్యం ప్రత్యేక సమయం కేటాయించాలి. తద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి బయటపడతారు. తల్లిదండ్రులు మార్కులకే ప్రధాన్యమివ్వకుండా పిల్లల ఆటలపై శ్రద్ధ చూపాలి.

–గంగయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు

మండల స్థాయికే పరిమితమవుతున్నాం



మాలో ప్రతిభకు కొదవలేదు. తగినంత ప్రోత్సాహం లేక ఆటను మధ్యలోనే వదిలేస్తున్నాం. గ్రామాల్లో సరైన మైదానాలు, మౌలిక వసతులు కల్పిస్తేనే జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించగలుగుతాం. తగిన ప్రోత్సాహంలేక గ్రామీణ స్థాయలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు బయటకు రావడం లేదు. అధికారులు, ఆ దిశగా చర్యలు చేపట్టాలి. సరిపడే విధంగా నిధులు విడుదల చేయాలి.

– విశ్వనాథ్, పదో తరగతి, కరన్‌కోట్

జాతీయ క్రీడాకారుడికి ప్రోత్సాహమేదీ?

- 12 సార్లు జాతీయ స్థాయి సైక్లింగ్‌లో పాల్గొన్న వికారాబాద్ యువకుడు
- 1999లో కాంస్య పతకం



సైక్లింగ్‌లో పాల్గొన్న వరప్రసాద్

వికారాబాద్ అర్బన్: క్రీడా దినోత్సవాలను ఘనంగా జరుపుకునే ప్రభుత్వాలు సత్తా ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడంలో మాత్రం పూర్తిగా వెనుకబడిపోతున్నాయి. ఫలితంగా గ్రామీణ క్రీడా నైపుణ్యం మరుగున పడిపోతోంది. క్రీడాకారులకు ప్రోత్సాహం అందించడంలో కూడా వివక్ష చూపడంతో నిజమైన క్రీడాకారులు మరుగున పడిపోతున్నారు. గ్రామీణ స్థాయిలో పుట్టి పెరిగి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొని జాతీయ స్థాయికి ఎదిగినా సరైన ప్రోత్సహం లేక నైపున్యం ఉన్నా వెనుదిరిగి వస్తున్నారు. జాతీయ స్థాయి ట్రాక్ సైక్లింగ్ పోటీల్లో పాల్గొని రాష్ర్టానికి కాంస్య పతకం సాధించి పెట్టిన క్రీడాకారునికి సైతం ప్రభుత్వ ప్రోత్సహం కరువైంది. ఎలాంటి ఆర్థిక సహాయం అందక పోవడంతో అంతర్జాతీయ స్థాయికి ఎదగాల్సిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయికే పరిమితమవుతున్నారు. ఇలాంటి వివక్షకే గురైన సైక్లింగ్ క్రీడాకారుడు వికారాబాద్‌కు చెందిన వరప్రసాద్. రాష్ట్ర స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి, జాతీయ స్థాయి సైక్లింగ్‌లో 12 సార్లు పాల్గొన్నారు. ఒక సారి కాంస్య పతకం సాధించారు. వరప్రసాద్ తండ్రి మల్లయ్య రెవెన్యూ డిపార్టుమెంట్‌లో చిరుద్యోగి. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా తన కుమారుడు మంచి క్రీడాకారుడు కావాలనే తపనతో కుమారుణ్ని ప్రోత్సహించారు. వరప్రసాద్ జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీల్లో 1999 పంజాబ్‌లో పాల్గొన్నారు. తనతోపాటు సైక్లింగ్‌లో పోటీ పడుతున్న వారి సైకిళ్ల విలువ రూ. 2 నుంచి 3:50లక్షలు. కాని తాను కేవలం రూ. 1:50లక్షల విలువ చేసే సైకిల్‌తో పోటీ పడి కాంస్య పతకం సాధించారు. అంటే మరింత విలువైన సైకిల్ ఉండిఉంటే బంగారు పతకం సాధించేవాడినని అంటున్నారు వరప్రసాద్. జాతీయ స్థాయిలో పతకం సాధించినా ప్రభుత్వం సైకిల్ కొనివ్వలేక పోయిందంటున్నారు. సైకిల్ ఇవ్వాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నా అధికారులు స్పందించలేదన్నారు. మా నాన్న, రైల్వే అసోసియేషన్ కోచ్, స్నేహితుల సహకారంతో అనేక మార్లు జాతీయ స్థాయిలో పాల్గొనే అదృష్టం దక్కింది. ప్రభుత్వాలు, అధికారులు మేల్కొని గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి. ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు, క్రీడలకు అవసరమైన సామగ్రిని అందిస్తే ఎంతో మేలు జరుగుతుంది.

తైక్వాండోలో ఘన కీర్తి..



జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్న దీపశ్రీ



జాతీయ స్థాయిలో రాణిస్తున్న శ్వేత

పరిగి: మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌కు చెందిన విద్యార్థులు తైక్వాండో పోటీల్లో రాణిస్తున్నారు. ఒకే గ్రామానికి చెందిన 20 మంది విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి తైక్వాండో పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. గత డిసెంబర్‌లో జరిగిన మహారాష్ట్ర ఔరంగాబాద్‌లో జరిగిన 35వ, జూనియర్ తైక్వాండో జాతీయ పోటీల్లో సుల్తాన్‌పూర్‌కు చెందిన ఖలీమోద్దీన్, సునిత పాల్గొన్నారు. అక్టోబర్‌లో విశాఖపట్టణంలో జరిగిన జాతీయ స్థాయి జూనియర్ తైక్వాండో పోటీల్లో అదే గ్రామానికి చెందిన చందన, అనీల్ కుమార్, లక్ష్మి పాల్గొన్నారు. అక్కడే జరిగిన సబ్‌జూనియర్ తైక్వాండో పోటీల్లో కె.కీర్తి, అజయ్, సీనియర్ విభాగంలో యశోద, మల్లేశ్ పాల్గొన్నారు. అక్టోబర్‌లో పంజాబ్‌లోని జలందర్‌లో జరిగిన 34వ, సీనియర్ తైక్వాండో జాతీయ పోటీల్లో మహేందర్, పాండు పాల్గొన్నారు. సెప్టెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగిన సబ్‌జూనియర్ తైక్వాండో పోటీల్లో శ్వేత, కీర్తన, వర్షిత్‌కుమార్‌లు పాల్గొన్నారు. శ్వేత అత్యధిక సార్లు జాతీయ స్థాయి పోటల్లో పాల్గొన్నారు. గత సంవత్సరం హర్యానాలో జరిగిన పోటీల్లో.. అరుణ్‌కుమార్, భరత్‌కుమార్, ప్రణీత్‌కుమార్ పాల్గొన్నారు. జనవరి మాసంలో బెంగళూరులో జరిగిన 34వ, జూనియర్ తైక్వాండో పోటీల్లో శృతి, చందన, శ్వేత పాల్గొన్నారు. పరిగికి చెందిన దీపశ్రీ బుడోఖాన్ కరాటే విభాగంలో మహబూబ్‌నగర్ జిల్లా గద్వాల్ డిసెంబర్ మాసంలో జరిగిన రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలిచింది. రెండు సార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

‘భలే’ రాజు!



గురుకుల విద్యార్థి బాల్‌రాజ్

పరిగి: బహుముఖ ప్రజ్ఞాశాలి బాల్‌రాజ్.. అటు పర్వతారోహణ.. ఇటు హ్యాండ్‌బాల్‌లో రాణిస్తూ ఔరా అనిపిస్తున్నారు. మండలంలోని చిగురాల్‌పల్లికి చెందిన నిరుపేద రైతు కుటుంబంలో పుట్టిన బాల్‌రాజ్ అరుదైన ఘనత సాధించారు. ప్రస్తుతం ఇబ్రహింపట్నం సాంఘికసంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో ఇంటర్ చదువుతున్నారు. మైనస్ 30 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే హిమాలయా పర్వత శ్రేణుల్లోని డార్జిలింగ్ ప్రాంతంలో 17వేల అడుగుల ఎత్తయిన రినాక్ పర్వతాన్ని గత సంవత్సరం అధిరోహించారు. దక్షిణాఫ్రికాలోని 5,895 మీటర్ల ఎత్తయిన పర్వతాన్ని అధిరోహించి తెలంగాణ జెండాను రెపరెపలాడించిన నలుగరు సభ్యుల బృందంలో బాల్‌రాజ్ ఒకరు. ప్రోత్సహిస్తే ఇక ఎవరెస్టు ఎక్కడమే తరువాయి అంటున్నారు బాల్‌రాజ్... అంతేకాకుండా హ్యాండ్‌బాల్‌లో.. రెండు సార్లు నేషనల్ స్థాయిలో ఆడారు. ఒకసారి స్కూల్ గేమ్స్ స్థాయిలతో తెలంగాణ తరపున గోల్డ్‌మెడల్ కూడా సాధించారు.

ఖోఖోలో ప్రజ్ఞ




ఖోఖోలో రాణిస్తున్న ప్రజ్ఞ

పరిగి: మండల పరిధిలోని మిట్టకోడూర్‌కు చెందిన ప్రజ్ఞ ఇటు ఖోఖోలో, అటు అథ్లెటిక్స్ లోనూ రాణిస్తున్నారు.

ఇటీవల పరిగిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో, అనంతరం పంజాబ్‌లో జరిగిన జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లోనూ ప్రజ్ఞ పాల్గొన్నారు. ఇదే సమయంలో గత సంవత్సరం వరంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ 200 మీటర్స్ విభాగంలో పాల్గొని రెండవ స్థానంలో నిలిచారు.



ఇదీ చేనేత లెక్క



రాష్ట్రంలో మగ్గాలు : 16,879

వరంగల్ నుంచి గజవెల్లి షణ్ముఖరాజు : రాష్ట్రంలో చేనేత మగ్గాల లెక్క తేలింది. చేనేత కార్మికులకు చేయుత ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా ఇటీవల రెవెన్యూ శాఖ, చేనేత జౌళి శాఖ మండలాల వారీగా సర్వే నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా 16,879 మగ్గాలున్నట్లు గుర్తించింది.

ఏడు జిల్లాల్లో మగ్గాలే లేవు

రాష్ట్రంలో 24 జిల్లాల్లోనే చేనేత మగ్గాలు ఉన్నాయి. ఏడు జిల్లాల్లో మగ్గాలు లేవు. మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, కామారెడ్డి, నిర్మల్, వికారాబాద్, మేడ్చల్, ఆదిలాబాద్ జిల్లాల్లో మగ్గాలు లేవని గుర్తించారు.

అక్రమాలకు చెక్..

గతంలో చేనేత కార్మికులుగా పనిచే యని వారు సైతం ప్రభుత్వం అందించే పథకాల్లో భాగస్వాములై లబ్ధి పొందారు. ఇక అలాంటి వారికి చెక్ పెట్టి అసలైన చేనేత కార్మికుడికే లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశంతో మగ్గాలకు బార్ కోడింగ్, జియో ట్యాగ్ చేశారు. ఇక చేనేతతో ఇళ్లు గడవక వలస వెళ్లిన వారు ప్రభుత్వ సర్వే పరిధిలోకి రాలేదు. ఇన్నాళ్లూ ఇదే వృత్తిలో ఉండి కష్టనష్టాలు పడ్డామని తమకూ న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

మగ్గాలకు జియోట్యాగింగ్, బార్‌కోడ్



వర్కింగ్ మగ్గాలకు ప్రభుత్వం జియో ట్యాగింగ్ ఇస్తోంది. ఒక్కో మగ్గానికి బార్ కోడ్‌ను ఏర్పాటు చేసి నకిలీలకు చెక్ పెడుతున్నారు. ఇప్పటికే మగ్గాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. కార్వే సంస్థ ద్వారా మగ్గం నేస్తున్న కార్మికుడి ఫొటోతో సహా జియో ట్యాగ్ చేశారు. జిల్లా పేరు, మండలం, గ్రామం.. తదితర వివరాలను నమోదు చేశారు.

వీరి పరిస్థితేంటి?

చేనేత వస్త్రం తయారు కావాలంటే ఒక్క నేస్తేనే సరిపోదు. నూలు దారాన్ని తొలుత డైయింగ్ చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత కండెలకు నూలును చుట్టాల్సి ఉంటుంది. ఇలా రెండు రకాలుగా చేసిన తర్వాతే మగ్గం దగ్గరికి నూలు దారం చేరుతుంది. ఇక డిజైన్ వర్క్ చేసే కార్మికులనూ ప్రభుత్వం విస్మరించింది. చేనేత వృత్తిలోనే గత కొన్నేళ్లుగా కొనసాగుతున్న తమ పరిస్థితేంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నత్తనడకన చైల్డ్ ఇన్ఫో- ఆధార్ అనుసంధానం

మూడో గడువూ సరిపోదు!

కొలన్ దివాకర్‌రెడ్డి / ఈరగాని భిక్షం :

రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ నంబర్లను చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేసే ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. ఇప్పటివరకు రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా 100 శాతం ఆధార్ అనుసంధానం కాలేదు. ఇప్పటికే రెండుమార్లు గడువిచ్చి పొడిగించిన ప్రభుత్వం తాజాగా ఈ నెల 31వ తేదీలోపు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆధార్ నమోదు ప్రక్రియను సంపూర్ణంగా పూర్తి చేయాలంటూ డీఈఓలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ తేదీ వరకు కూడా ఆధార్ నమోదు పూర్తిచేయని పాఠశాలలకు, సంబంధిత ప్రధానోపాధ్యాయులకు నోటీసులు జారీ చేయాలని, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.

యూడైస్ లెక్కల ప్రకారం రాష్ట్రంలోని 41,337 పాఠశాలల్లో చదువుతున్న 58,66,786 మంది విద్యార్థుల్లో.. ఇప్పటివరకు 45,41,674 మంది విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే చైల్డ్ ఇన్ఫోతో అనుసంధానం చేశారు.



మొత్తంగా 77.4 శాతం విద్యార్థుల ఆధార్ నంబర్లను మాత్రమే ఇప్పటి వరకు చైల్డ్ ఇన్ఫోకు అనుసంధానం చేశారు. ఈనెల 31వ తేదీలోగా మిగిలిన 22.6 శాతం అనుసంధానం చేయాల్సి ఉంది.

విద్యార్థుల ఆధార్ అనుసంధానంలో చివరి స్థానాల్లో ఉన్న జిల్లాలు..

	జిల్లా	విద్యార్థులు	సీడింగ్	శాతం
01.	మేడ్చల్	5,21,702	3,61,748	69.3
02.	భూపాలపల్లి	90,082	62,752	69.7
03.	నాగర్‌కర్నూల్	1,29,629	92,499	71.4
04.	రంగారెడ్డి	5,44,263	3,97,567	73.0
05.	మహబూబాబాద్	1,08,524	79,739	73.5
06.	జోగులాంబ	1,03,074	76,505	74.2
07.	వరంగల్ అర్బన్	1,72,375	1,29,422	75.1
08.	భద్రాద్రి	1,57,159	1,19,302	75.9
09.	హైదరాబాద్	8,22,508	6,27,626	76.3
10.	వికారాబాద్	1,54,577	1,18,280	76.5

77.4%
తెలంగాణలోని అన్ని జిల్లాల్లో చైల్డ్ ఇన్ఫోతో విద్యార్థుల వివరాల అనుసంధానం అయిన శాతం..

86.4%
నిర్మల్ జిల్లా తొలిస్థానం

69.3%
మేడ్చల్ జిల్లా చివరి స్థానం

ఈ ఏడాది ప్రారంభంలో విద్యాశాఖ ఆధార్ సీడింగ్‌ను పూర్తి చేయాలని ఆగస్టు 10వ తేదీ వరకు గడువిచ్చింది. ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో 20వ తేదీ వరకు పొడిగించారు. అయినా 100 శాతం ఆధార్ అనుసంధానం కాకపోవడంతో చివరి అవకాశంగా ఈ నెల 31వ తేదీ వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుసంధానం చేయాలని ఆదేశాలిచ్చారు.

రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాలు కలిపి యూడైస్ (యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్) కోడ్ కలిగిన పాఠశాలలు 41,337 ఉన్నాయి.

ఈ సీడింగ్‌తో విద్యార్థుల కచ్చితమైన సంఖ్య తెలియనుంది.

అవినీతి అంతానికే..

విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో అక్రమాలను నిరోధించేందుకు, పూర్తి పారదర్శకత పాటించేందుకే ప్రభుత్వం విద్యార్థుల సమగ్ర సమాచారం నమోదుకు చర్యలు చేపట్టింది. నమోదులో జాప్యంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

వికారాబాద్ | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

9 నాటికి రైతు కమిటీలు వేయాలి

సాక్షి, రంగారెడ్డి జిల్లా ప్రతినిధి:

ప్రభుత్వ నిర్దేశానుసారం సెప్టెంబరు 9నాటికి జిల్లా రైతు కమిటీలను ఏర్పాటు పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి తెలిపారు. రైతు సమాఖ్యల ఏర్పాటు కోసం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన మంత్రి మహేందర్‌రెడ్డి సోమవారం రాత్రి ఆయన నివాసంలో ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ(రెవెన్యూ) స్థాయి రైతు సమాఖ్య కమిటీల ఏర్పాటుకు అందరూ సకాలంలో స్పందించాలని కోరారు. రాబోయే రోజుల్లో రైతాంగానికి ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ పథకాలు, రాయితీ సౌకర్యాలు పకడ్బందీగా అమలు చేయడంతో పాటు భూ సర్వే కోసం రైతు సమితీలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో 42మంది, జిల్లా స్థాయి, మండల స్థాయిలో 24 మంది చొప్పున, రెవెన్యూ గ్రామ స్థాయిలో 15 మందితో కలిపి రైతు సమాఖ్యలు ఏర్పాటు చేస్తామన్నారు. కమిటీల్లో తప్పనిసరిగా పట్టాదార్ పుస్తకాలు ఉండి స్థానికంగా సాగు చేస్తున్న రైతులతో కూడిన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. వీటిలో మూడో వంతు మహిళా రైతులు, అన్ని సామాజికవర్గం వారికి అవకాశం కల్పించాలన్నారు. మండల, గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించి సకాలంలో కమిటీలను సిద్ధం చేయాలని సూచించారు. రైతాంగం కోసం సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ ఫలాలు వారికి అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులను సమన్వయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు వివేకానంద, యాదయ్య, ప్రకాష్‌గౌడ్, అంజయ్యయాదవ్, కిషన్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, సంజీవరావు, సుధీర్‌రెడ్డి, ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పట్నం నరేందర్‌రెడ్డి, యాదవరెడ్డి, నారాయణరెడ్డి, టీఎస్‌డబ్ల్యూ ఈఐఎస్ చైర్మన్ నాగేందర్‌గౌడ్, నాయకులు గురునాథ్‌రెడ్డి, జైపాల్‌యాదవ్, హరీశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రతినిధులతో సమావేశమైన మంత్రి మహేందర్‌రెడ్డి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రజాప్రతినిధులతో సమావేశమైన మంత్రి

3.41 కోట్ల చేప పిల్లలు పంపిణీ చేస్తాం

ఇబ్రహీంపట్నం : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 3.41 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో మత్స్యకారులకు ఉచిత చేప పిల్లల సరఫరాపై అవగాహన సదస్సును సోమవారం ఇబ్రహీంపట్నంలో నిర్వహించారు. ఈ సదస్సులో మంత్రి మాట్లాడుతూ.. సుమారు 84 లక్షల రూపాయలతో కోటీ 45 లక్షల చేప పిల్లలను మత్స్యకారులకు ఉచితంగా అందజేయనున్నట్లు తెలిపారు. మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నట్లు తెలిపారు. కులవృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఆ వృత్తులను కేసీఆర్ ప్రోత్సాహిస్తున్నడని తెలిపారు. కరువుతో అల్లాడే ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు పాలమూరు–రంగారెడ్డి పథకం ద్వారా డిండి నుంచి మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ప్రాంతాలకు నీళ్లు తీసుకొస్తామరు. దీని గురించి సీఎంకువివరించామని...త్వరలో నీటి పారుదల శాఖ మంత్రి హరీష్‌రావు దీనిపై ఓ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. సమగ్ర భూ సర్వేకు రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ చేప పిల్లలను పంపిణీ చేసే కాంట్రాక్టర్ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో మూడు విడతల్లో చెరువులు, కుంటల మరమ్మత్తుకు రూ.150 కోట్లను ప్రభుత్వం వెచ్చించినట్లు తెలిపారు. శివన్నగూడ నుంచి బండలేమూర్, యాచారం మీదుగా 2 టీఎంసీల నీటిని ఈ నియోజవకర్గనికి తీసుకొచ్చే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. ఇబ్రహీంపట్నంలో హోల్‌సెల్ చేపల మార్కెట్‌కు కోటి రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. మత్స్యకార సహకార సొసైటీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్రి నిరంజన్‌రెడ్డి, ఆర్డీఓ మధుకర్‌రెడ్డి, మత్స్యశాఖ ఏడీ రాజారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, జెడ్పీటీసీ పి.అయిలయ్య, నగర పంచాయతీ చైర్మన్ భరత్‌కుమార్ పాల్గొన్నారు.

వీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



వీహెచ్‌పీఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతగిరి(వికారాబాద్): వికారాబాద్ పట్టణంలోని బ్లాక్‌గ్రౌండ్‌లో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమితి జెండాను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాట్లాడుతూ ప్రభుత్వం తమకు కల్పించాల్సిన సౌకర్యాలు, అందజేయాల్సిన సంక్షేమ పథకాలను వెంటనే అందించాలని డిమాండ చేశారు. వికలాంగులందరికీ ప్రభుత్వం వెంటనే అంత్యోదయ కార్డులు అందించాలన్నారు.సదరం క్యాంపును వికారాబాద్‌లోనే ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలోని బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రవినాయక్, ప్రధాన కార్యదర్శి విజయ్,సుదర్శన్,పాండు, రవి, పాల్గొన్నారు.

నేడు ఐఎస్‌బీలో సారస్వత్ ప్రత్యేక ఉపన్యాసం

రాయదుర్గం: ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్స్ స్పీకర్ సీరీస్‌లో భాగంగా గచ్చిబౌలిలోని ఐఎస్‌బీలో మంగళవారం నిర్వహిస్తారు. నీతిఆయోగ్ సభ్యులు, మాజీ రక్షణశాఖ కార్యదర్శి డాక్టర్ వీకే సారస్వత్ ‘ ఇన్‌క్లూజివ్ గ్రోత్–ఏ మిత్ ఆర్ రియాలిటీ’పై ఉపన్యాసం చేస్తారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

బంట్వారం (వికారాబాద్):

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులందరికీ పాత పింఛన్ విధానాన్నే అమలుచేయాలని టీఎస్‌సీపీఎస్ ఈఏ మండల అధ్యక్షుడు విశ్వంపంతులు డిమాండ్ చేశారు. పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి కోట్‌పల్లి తహసీల్దార్ బుచ్చయ్యకు మెమోరాండంను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అత్యునత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు పక్కన పెట్టడం విచారకరమన్నారు. పెన్షన్ ప్రభుత్వాల భిక్షకాదని, ఉద్యోగుల హక్కు అని ఆయన స్పష్టం చేశారు. న్యాయస్థానం తీర్పును పక్కన పెట్టి సీపీఎస్ విధానాన్ని అమలు చేయడం తగదన్నారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. సామూహికంగా సెలవు పెట్టి జిల్లా కేంద్రంలో ధర్నాకు దిగనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అనంతరం రెవెన్యూ శాఖ ఉద్యోగులు మద్దతు కోరారు. సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యాయులు గోపాల్, వెంకటయ్య, నరేందర్, నర్సింహులు, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, ఖైసర్, రామకృష్ణ, అర్చన, శోభారాణి, సంతోష్‌కుమార్, చైతన్య, రాములు, అనంత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మొగులయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న విశ్వంపంతులు

పనికి తగిన వేతనమివ్వాలి

- సాక్షరభారత్ సమ్మె నోటీసు
- మండల కో–ఆర్డినేటర్ల సంఘం
- జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య



ఎంపీడీఓకు సమ్మె నోటీసు ఇస్తున్న సాక్షర భారత్ కో ఆర్డినేటర్లు

పరిగి: శ్రమను గుర్తించి పనికి తగిన వేతనం ఇవ్వాలని సాక్షర భారత్ మండల కో–ఆర్డినేటర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో పరిగి ఎంపీడీఓ విజయప్పకు సమ్మె నోటీసులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచే సాక్షర భారత్ ఉద్యోగులు సమ్మె బాట పడుతున్నట్లు తెలిపారు. గతంలో పలుమార్లు సమ్మె నోటీసులు ఇచ్చినా ప్రభుత్వం స్పందించనందునే తప్పని పరిస్థితిలో సమ్మెకు దిగుతున్నామన్నారు. అక్షరాస్యతా కార్యక్రమాలు నిలిపేయాలనే ఆలోచనను పక్కన పెట్టి పరిష్టవంతంగా కొనసాగించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. వయోజన విద్యా కేంద్రాలను గ్రంథాలయాలుగా గుర్తించాలన్నారు. గ్రామ, మండల కో ఆర్డి నేటర్లకు పనికి తగిన వేతనం అందజేయాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హెచ్‌ఆర్ పాలసీతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు అంజిలయ్య, చంద్రయ్య, అనూష, సావిత్రి, మంజుల, మంగమ్మ, నర్సింహులు, లలిత, అనంతమ్మ, మన్య, కృష్ణ, బాల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ పాలనే



మాట్లాడుతున్న ప్రసాద్‌కుమార్

- కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగిపోతున్నారు
- ఊరికో ఉద్యోగం కూడా ఇయ్యలే
- మాజీ మంత్రి ప్రసాద్ కుమార్

అనంతగిరి(వికారాబాద్): 2019లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుందని మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. ఈమేరకు మండలంలోని ధన్నారం, బురంతపల్లి, పాతూర్, పులుసు మామిడి, పీరంపల్లి, సిద్దులూర్, కొటాలగుడెంలలో గ్రామ కమిటీలను ఎన్నుకుని, సమావేశాలు ఏర్పాటు చేసి వాటిని సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ పాలనపై తెలంగాణ ప్రజలంతా విసిగిపోయారన్నారు. గ్రామాల్లో ఎక్కడ చూసినా ఇంకా తాము చేసిన అభివృద్ధే కనిపిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు నిధులు కేటాయించకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తానని ప్రజలను మభ్యపెట్టిన సీఎం కేసీఆర్ కనీసం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఆయన ఎద్దేవా చేశారు. రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల్లోకి వెళ్లి టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకే తమ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీల ఆదేశానుసారం ప్రతీ గ్రామంలో పర్యటించి ప్రజలను జాగురతా చేస్తున్నామన్నారు. అన్ని బూత్ స్థాయి కమిటీలు వేస్తూ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి రత్నారెడ్డి, రాష్ట్ర నాయకులు రాజలింగం, పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రవల్లి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు సిద్దులూరు గౌసోద్దీన్, పీరంపల్లి గురువారెడ్డి, ధన్నారం అరుణమ్మ, పాతూర్ పార్వతమ్మ, పులుసుమామిడి గౌసీయాబీ, సీనియర్ నాయకులు క్రిష్టారెడ్డి, వెంకట్రాంరెడ్డి, దస్తగిరి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటయ్య పాల్గొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ ఎప్పుడిస్తారు?

వ్యవసాయ కార్యాలయం ఎదుట రైతుల ఆందోళన



వ్యవసాయ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతులు

కొడంగల్ రూరల్: ప్రభుత్వం నుంచి మంజూరైన ఇన్‌పుట్ సబ్సిడీని ఇవ్వడం లేదంటూ పలువురు రైతులు సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు సమయపాలన పాటించడం లేదని, ఆఫీసులో ఎవరూ అందుబాటులో ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. తమకు పంట నష్ట పరిహారం అందించడంలో తీవ్రజాప్యం చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని రుద్రారం, ఉడిమేశ్వరం, చిట్లపల్లి, కొడంగల్, చిట్లపల్లితండా, హుస్సేన్‌పూర్, పెద్దనందిగామ, అంగడిరాయిచూర్, టేకుల్‌కోడ్, కస్తూర్‌పల్లి, అన్నారం తదితర గ్రామాల నుంచి వచ్చిన రైతులు జనార్దన్, వెంకటప్ప, నర్సప్ప, వీరమణి, దస్తమ్మ తదితరులు అధికారుల పని తీరుపై అసహనం వ్యక్తంచేశారు. ఆధార్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్‌లు పట్టుకుని పరిహారం కోసం వ్యవసాయ కార్యాలయం, బ్యాంకుల చుట్టూ తిరిగి వేసారిపోతున్నామని తెలిపారు.

వారం రోజుల్లో చెల్లిస్తాం..

ఈ విషయమై ఏఓ బాలాజీప్రసాద్‌ను అడగగా.. మండలంలో 90 శాతం మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించామన్నారు. క్లోజ్ అయిన అకౌంటు నెంబర్లు ఇచ్చిన రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రెండు రోజులుగా రైతు సమగ్ర సర్వేలో పాల్గొనడం, జిల్లా కేంద్రానికి వెళ్లి రావడం వలన కార్యాలయానికి రాలేకపోయామని చెప్పారు. వారం రోజుల్లో అర్హుల ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ డబ్బులు జమవుతాయని చెప్పారు.

వీరు మారరా?

- సమయ పాలన పాటించని అధికారులు
- మధ్యాహ్నం 12 గంటల తర్వాత విధులకు వస్తున్న వైనం
- బయోమెట్రిక్ అమలు చేస్తున్నా అదే నిర్లక్ష్యం
- గ్రామాల పర్యటన అంటూ సాకు



అధికారుల రాకకోసం రైతుల ఎదురుచూపు

బషీరాబాద్(తాండూరు):

ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ విధానం అమలు చేస్తున్నా.. పలు శాఖల అధికారుల తీరు మాత్రం మారడంలేదు. బషీరాబాద్‌లో పనిచేస్తున్న రెవెన్యూ, మండల పరిషత్ యంత్రాంగం విధుల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. సమయపాలన పట్టించుకోకుండా ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం అధికారులు సకాలంలో రాకపోవడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతులు వారి రాక కోసం గంటల తరబడి ఎదురు చూశారు. కార్యాలయం ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఉదయం 9.30 గంటలకు సీనియర్ అసిస్టెంట్ రాజు ఒక్కరు మాత్రం కార్యాలయానికి వచ్చి విధుల్లో చేరారు. అయితే 11.30గంటలు దాటినా తహసీల్దార్, ఉప తహసీల్దార్, ఆర్‌ఐ, వీఆర్‌ఓలు ఎవరూ ఆఫీసుకు రాలేదు. 12 గంటలకు తాపీగా ఒక్కొక్కరు చేరుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా కార్యాలయానికి వచ్చి బయోమెట్రిక్ హాజరు వేసిన తర్వాత గ్రామాల పర్యటకు వెళ్లాల్సి ఉంటుంది. కానీ ఆలస్యంగా కార్యాలయాలకు హాజరయ్యే అధికారులు గ్రామాల పర్యటన సాకుతో తప్పించుకుంటున్నారని మండల వాసులు ఆరోపిస్తున్నారు. మరోవైపు ఆలస్యంగా విధులకు హాజరై సమయానికి ముందే తమ కుర్చీ విడిచి ఇంటికి పయనమవుతున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసే కొంత మంది అధికారులు సైతం సమయ పాలన పాటించడం లేదు. పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లు కేవలం మండల సర్వసభ్య సమావేశాలకు మాత్రమే కార్యాలయానికి వస్తారని పలువురు ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. బయోమెట్రిక్ విధానం వచ్చిన అధికారుల సమయ పాలనలో మాత్రం మార్పు రాకపోవడం లేదని సామాన్యులు పేర్కొంటున్నారు.

12.30 గంటలకు ప్రజాదర్బార్ షురూ..

ఉదయం 10.30 గంటలకు ప్రారంభం కావల్సిన ప్రజా దర్బార్ వివిధ శాఖల అధికారులు సకాలంలో రాకపోవడంతో మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రారంభమైంది. మండల స్థాయికి చెందిన సుమారు 15 శాఖల అధికారులు ఇందులో పాల్గొనాల్సి ఉండగా.. కేవలం ఎంపీడీఓ, తహసీల్దార్, ఎంఈఓ, ఏపీఎం, ఎపీఓలు మాత్రమే వచ్చారు. మిగత 11 శాఖల అధికారులు గైర్హాజయ్యారు.



11.45కు మూసి ఉన్న తహసీల్దార్ గది తలుపులు



12 గంటలకు ఖాళీగా దర్శనమిస్తున్న ఓ అధికారి కుర్చీ



ఆఫీసులో అమర్చిన బయోమెట్రిక్ యంత్రం

సుప్రీం తీర్పును అమలుచేయాలి

పనికి తగిన వేతనం ఇవ్వాలి

టీఎస్‌యూటీఎఫ్ నేతల డిమాండ్



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న కేజీబీవీ ఉద్యోగులు

వికారాబాద్ అర్బన్: కేజీబీవీ ఉపాధ్యాయులు, సిబ్బందికి సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్. వెంకట్‌రత్నం, ఎన్. మహిపాల్‌రెడ్డి డిమాండ్ డిమాండ్ చేశారు. కేజీబీవీల్లో నెలకొన్న సమస్యలు తీర్చాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేజీబీవీల్లో పనిచేస్తున్న వారికి 2015 పీఆర్సీ ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పైఅధికారులు వేధింపులు ఆపాలని, ఇతర శాఖల్లో పనిచేసే మహిళా ఉద్యోగులతో సమానంగా వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు ఇవ్వడంతో పాటు, వేసవి సెలవుల్లో వేతనాలు చెల్లించాలని కోరారు. కేజీబీవీ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయాన్ని గతంలో అనేక మార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పెద్దగా పట్టించుకోలేదని ఆరోపించారు. కేజీబీవీల్లో పనిచేస్తున్న వారికి వేతనాలు పెంచుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఇచ్చినా అమలు కావడం లేదన్నారు. కేజీబీవీల సమస్యలు తీర్చకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉద్యోగులు నవీన, నజ్మా, స్వప్న, సుల్తానా, అనురాధ, రజియాసుల్తాన, అనిత, ధనలక్ష్మి, శైలజ, ప్రశాంతి, స్వప్నరాణి, రజిత, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

గనులు తెరిపించండి



మంత్రి మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గని కార్మికులు

బషీరాబాద్(తాండూరు): బషీరాబాద్ మండలంలోని నాపరాతి గనులను తెరిపించి తమకు ఉపాధి కల్పించాలని పలువురు కార్మికులు సోమవారం మంత్రి మహేందర్ రెడ్డిని కోరారు. హైదరాబాద్‌లోని మంత్రి నివాసానికి వెళ్లి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. అధికారులు దాడులు చేసి గనులు మూసేయడంతో వేల మంది కార్మికులం ఉపాధి లేకుండా పోయిందని, వెంటనే గనులు తెరిపించేల చర్యలు తీసుకోవాలని కాద్గీర, ఎక్మాయి, కొర్విచెడ్, జీవన్గీ గ్రామాల గని కార్మికులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. 15 రోజులుగా గనులు మూత పడడంతో తమకు ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. కార్మికుల విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందించారు. వెంటనే కలెక్టర్ దివ్యకు ఫోన్ చేసి గని కార్మికులకు న్యాయం చేయాలని ఆదేశించినట్లు కార్మికులు తెలిపారు. తమకు న్యాయం చేసి పొట్ట కూటి కోసం పని కల్పించాలని కార్మికులు కోరారు. మంత్రిని కలిసిన వారిలో టీఆర్ఎస్ నాయకులు అజయ్‌ప్రసాద్, ఎంపీటీసీ నాగేంద్రయ్య, వడ్డే హన్మంతు తదితరులు ఉన్నారు.

కార్మికులకు లీజుకివ్వాలి



తాండూరులో గని కార్మికులతో మాట్లాడుతున్న కలెక్టర్ దివ్య

తాండూరు: దశాబ్దాల కాలంగా గనులను నమ్ముకొని జీవిస్తున్న బడుగులకు నాపరాతి గనులను లీజులు అందించాలని తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్‌మహరాజ్ అన్నారు. ఈ మేరకు నాపరాతి కార్మికులతో కలిసి సోమవారం కలెక్టర్ దివ్యకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బషీరాబాద్ మండల పరిధిలో ఎక్మాయి, కొర్విచెడ్, క్యాద్గిరా, నవల్గ గ్రామాలకు చెందిన వడ్డెరులు, ఎస్సీ, ఎస్టీలు నాపరాతి గనులను నమ్ముకొని నిజాం కాలం నుంచి జీవనం సాగిస్తున్నారన్నారు. మండలంలో పేదలకు నాపరాయి జీవనాధారమని తెలిపారు. నాపరాతి తవ్వకాలను జరిపేందుకు అనుమతుల కోసం గనులశాఖకు 4 గని కార్మిక సంఘాలు, 15 వ్యక్తిగత దరఖాస్తులు చేసుకొని ఏళ్లు గడుస్తున్నా.. లీజ్‌లు మంజూరు చేయడం లేదన్నారు. కార్మికులకు గనులను లీజ్‌కు ఇస్తే అక్రమ మైనింగ్ పాల్పడరని చెప్పారు. ప్రభుత్వ పాలసీ ప్రకారం లీజులు గాని ఇండస్ట్రియల్ లైసెన్స్‌లే కానీ సింగిల్ విండో క్లియరెన్స్ ఉంటాయని ప్రభుత్వం ప్రకటన చేస్తున్నా.. అమలు చేయక పోవడం దురదృష్టకరమన్నారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. నరేష్, రోహిత్ ఉన్నారు.



మన వికారాబాద్
సాక్షి వికారాబాద్
మంగళవారం I ఆగస్టు I 29 I 2017

వెండితెర



నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30



నాసిరకం మ్యాన్‌హోల్స్

వికారాబాద్ అర్బన్: పట్టణంలోని మల్లికార్జున దేవాలయం ఎదుట ఉన్న నడి రోడ్డులో లోతైన గుంత ఏర్పడింది. శాటిలైట్ పనుల్లో భాగంగా ఈ రోడ్డులో ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్ నాసిరకంగా నిర్మించారు. దీంతో ఈ పరిస్థితి ఏర్పడింది. రైల్వేస్టేషన్ వేళ్లేందుకు ఇదే ప్రధాన దారి కావడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

Zone Guide

నేడు రైతులకు అవగాహన సదస్సు

అనంతగిరి: ప్రభుత్వం చేపడుతున్న సంకల్పంతో కార్యసిద్ధి కార్యక్రమంపై రైతులకు మంగళవారం అవగాహన ఇచ్చేందుకు సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం వికారాబాద్‌లోని అంబేడ్కర్ భవనంలో ఉదయం 10–30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజీవరావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పిల్లలకు ఎంఆర్ టీకా తప్పనిసరి

అనంతగిరి: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది తరుపున విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం పీరంపల్లిలోని పాఠశాలలో విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రఘురాం, వైద్య సిబ్బంది శంకరమ్మ, సంతోష, సరితా తదితరులు పాల్గొన్నారు.



పీరంపల్లిలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని నారాయణపూర్, పెండ్లిమడుగు గ్రామాల్లో విద్యార్థులు, అంగన్‌వాడీలు, రేషన్‌డీలర్‌తో పాటు పలువురికి సోమవారం మొక్కలు పంపిణీ చేశారు. హరితహారంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.

పంచాయతీ ఏర్పాటుకు వినతి

బంట్వారం: బస్వాపూర్ గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించాలని కోరుతూ ఆ గ్రామస్తులు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. దాదాపు 3 వేలకుపైగా జనాభా ఉందన్నారు. తొర్మామిడికి అనుబంధంగా ఉండడంతో అభివృద్ధిలో కుంటుపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోహన్‌రెడ్డి, శాఖం నర్సింహులు, బీ.కృష్ణ, టీ.నర్సింహులు, పురోషత్తం, బీ.నర్సింహులు, హన్మంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీలో పారదర్శకత పాటించాలి

మోమిన్‌పేట: బతుకమ్మ చీరల పంపిణీలో పారదర్శకత పాటించాలని ఎంపీడీఓ శైలజరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ షాహిదాబేగంతో కలిసి సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్ల పైబడిన ప్రతీ మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలన్నారు. అహార భద్రతా కార్డులో పేరు నమోదై ఉంటేచాలని, సెప్టెంబరు 20 నుంచి గ్రామాల్లో పంపిణీ చేయాలని సూచించారు. ప్రతీ గ్రామానికో నోడల్ అధికారిని నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ లక్ష్మి, ఆయా వీఆర్‌ఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

10 గంటలకే ప్రారంభించాలి

– శాంతి సమావేశంలో ధారూరు సీఐ ఉపేందర్

ధారూరు: వినాయక విగ్రహాల సామూహిక ఊరేగింపును ఉదయం 10 గంటలకే ప్రారంభించి సాయంత్రం వరకు నిమజ్జనం చేయాలనీ సీఐ ఉపేందర్ తెలిపారు. ధారూరు పోలీస్‌స్టేషన్‌లో వినాయక కమిటీల శాంతి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. కొంతమంది అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తారని, వారిని గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీలకు సూచించారు. ధారూరులో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా టీఆర్‌ఎస్‌వీ ఇన్‌చార్జి కుమ్మరి శ్రీనివాస్, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, ధారూరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ రాజునాయక్, కోఆప్షన్ సభ్యుడు హఫీజ్, వివిధ పార్టీల నాయకులు చంద్రమౌళి, అవుసుపల్లి అంజయ్య, ఎం.రమేశ్, ఇబ్రహీం, శెట్టి శివానందం, చిన్నయ్యగౌడ్, మల్లేశంగౌడ్, యాకూబ్, ముజాఫర్, పోటరీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఉపేందర్

సమాజ సేవలో పాల్గొనాలి: ఎమ్మెల్యే

మోమిన్‌పేట: ఉద్యోగ విరమణ తర్వాత సమాజ సేవలో పాల్గొనాలని ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. మండల కేంద్రంలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన వీఆర్‌ఓగా పదవి విరమణ చెందిన పీ.మాధవరెడ్డి సన్మానసభలో ఆయన మాట్లాడారు. మేధావులకు సలహాలు అందిస్తూ నవ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు ఉద్యోగ బాధ్యతలు చేపట్టినందున ప్రస్తుతం మార్గదర్శకులుగా ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి ఎంపీపీ సుమిత్ర, మోమిన్‌పేట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, సర్పంచ్ వడ్ల చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యుడు ప్రభు, టీటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బల్వంత్‌రెడ్డి, రాచప్ప, కృష్ణారెడ్డి, అశోక్‌కుమార్, శంకర్, సమద్, రఘు, మల్లేశ్, మహేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాధవరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

దర్బారుకు రెండు దరఖాస్తులు

మోమిన్‌పేట: మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బారుకు రెండు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ శైలజరెడ్డి తెలిపారు. ఇందులో ఆసరా పింఛన్ల కోసం రెండు దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యదర్శులచే విచారణ జరిపించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ లక్ష్మి, ఎంఈఓ శంకర్, ఏపీఎం ఆనంద్, ఏపీఓ అంజిరెడ్డి, ఏఈఈ పీఆర్ ప్రణీత్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

బంట్వారంలోనూ..

బంట్వారం: మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బారులో రెండు దరఖాస్తులు వచ్చాయి. ఆయా గ్రామాల నుంచి వచ్చిన అర్జీదార్ల దరఖాస్తులను ఎంపీడీఓ కృష్ణకుమారి స్వీకరించారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్‌డీ లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జగదాంబ, ఐకేపీ ఏపీఎం రాజు, ఈజీఎస్ఎస్ ఏపీఓ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ





సత్యనారాయణరెడ్డి
అంశం: నిమజ్జన ఏర్పాట్లు
మున్సిపల్ కమిషనర్, వికారాబాద్

ప్రశ్న: వినాయక మండపాల వద్ద, శోభాయాత్రకు వెళ్లే రోడ్లు ఏమాత్రం బాగా లేవు, వాటిని బాగుచేస్తారా?

జవాబు: రోడ్లు బాగా లేకుంటే మా దృష్టికి తీసుకొస్తే నల్లమట్టి వేయిస్తున్నాం. రోడ్లలో కంకరతో గుంతలు పూడ్చేస్తున్నాం.

ప్రశ్న: ప్రతీసారి శోభాయాత్ర సమయంలో గుంతలు పూడ్చేస్తారు. సమస్యల అలానే ఉండిపోతుంది. ఎందుకు?

జవాబు: శాటిలైట్ పనుల్లో భాగంగా మ్యాన్‌హోల్స్ నిర్మాణానికి రోడ్లను తవ్వడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. త్వరలో రోడ్లను బాగుచేసేందుకు ప్రణాళికలు చేస్తున్నాం.

ప్రశ్న: నిమజ్జనం సందర్భంగా చెరువు వద్ద, రోడ్లపై గుంతలు పూడ్చడానికి ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?

జవాబు: సుమారు రూ.4లక్షలు ఖర్చు పెట్టి శోభాయాత్ర వెళ్లే రోడ్లను బాగుచేస్తున్నాం. ఎక్కడ గుంతలు ఉన్నాయో అక్కడ పూడ్చేయాలని సిబ్బందిని ఆదేశించాం.

ప్రశ్న: ఏ చెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేస్తున్నారు?

జవాబు: గతంలో కొంపల్లి చెరువులో నిమజ్జనం చేసేవారు. ఇప్పుడు నీరులేదు. ఈసారి ఎబ్బనూరు చెరువులో నిమజ్జనం చేయాలని అనుకుంటున్నాం.

ప్రశ్న: ప్రధాన రోడ్లల్లో వీధిదీపాలు ఏర్పాటు చేస్తున్నారా?

జవాబు: అన్ని రోడ్లలో ఇప్పటికే ఎల్ఈడీ లైట్లు ఏర్పాటుచేశాం. ఎక్కడైనా లేకుంటే కొత్తగా ఏర్పాటు చేస్తాం.

ప్రశ్న: వినాయక మండపాల వారికి ఎం చెబుతారు?

జవాబు: నిమజ్జనం ఏ రోజు చేస్తారనే విషయాన్ని ముందుగా సమాచారం ఇవ్వాలి. అక్కడ క్రేన్, ఇతర వసతులు కల్పిస్తాం. ఎవరికి వారుపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.

– వికారాబాద్ అర్బన్:

స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?



డా. శెట్టెం ఆంజనేయులు
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ కింది వాటిలో ఏ ఆవిష్కరణలో భాగస్వామి?
   1) కాస్మిక్ కిరణాలు   2) డైనమైట్
   3) డైనమో   4) పెన్సిలిన్
2. భూ స్థిరమైన ఉపగ్రహ పరిభ్రమణ కాలం ఎంత?
   1) 365 రోజులు   2) 30 రోజులు
   3) ఒక రోజు   4) 12 గంటలు
3. 'గ్రీన్ హౌస్ ప్రభావం' ఏర్పడటానికి కారణం?
   1) కింది వాతావరణం చల్లబడటం
   2) ఉపరితల వాతావరణం వేడెక్కడం
   3) ఉపరితల వాతావరణం చల్లబడటం
   4) కింది వాతావరణం వేడెక్కడం
4. జడత్వం ఏ భౌతికరాశి ధర్మం?
   1) బలం   2) గాఢత
   3) ద్రవ్యరాశి   4) ఘనపరిమాణం
5. కణాల వ్యవస్థపై బాహ్య బలాలు పనిచేయకపోతే, ఆ వ్యవస్థ ద్రవ్యరాశి కేంద్రం..?
   1) పెరుగుతుంది   2) తగ్గుతుంది
   3) శూన్యంగా ఉంటుంది
   4) స్థిరంగా ఉంటుంది
6. కంప్యూటర్లలోని సమాకలన(integrated circuit) వలయాల్లో ఉపయోగించే మూలకం ఏది?
   1) ఇనుము   2) మెగ్నీషియం
   3) అల్యూమినియం   4) సిలికాన్
7. 'దృశా తంతువులు' (Optical fiberes) కింది వాటిలో ఏ సూత్రంతో పనిచేస్తాయి?
   1) వక్రీభవనం
   2) సంపూర్ణాంతర పరావర్తనం
   3) వికిరణం   4) వివర్తనం
8. 'కాస్మాలజీ' దేనికి సంబంధించిన అధ్యయనం?
   1) చర్మ సౌందర్య సాధన ద్రవ్యాలు
   2) విశ్వం   3) నేరం
   4) రాత ప్రతులు
9. ఘర్షణ..?
   1) గతి త్వరణాన్ని పెంచుతుంది
   2) కదిలే సమూహాన్ని పూర్తిగా ఆపుతుంది
   3) గతి వేగాన్ని తగ్గిస్తుంది
   4) గతిపై ఎలాంటి ప్రభావం చూపదు
10. ఒక ఖగోళ శాస్త్రవేత్త చంద్రుడిపై నుంచి ఆకాశాన్ని చూస్తే అది ఏ రంగులో కనిపిస్తుంది?
    1) ఎరుపు   2) నలుపు
    3) నీలం   4) తెలుపు
11. 'దయోడ్'(Diode) ఉపయోగం ఏమిటి?
    1) ధన ఆవేశాన్ని రుణావేశంగా మారుస్తుంది
    2) విద్యుద్విశ్లేణకు (Electrolysis)
    3) ఏకాంతర విద్యుత్‌ను (AC)ను ఏకముఖ విద్యుత్‌గా (DC) మారుస్తుంది
    4) విద్యుత్ ఉత్పత్తి చేయడానికి
12. 'న్యూక్లియర్ బాంబ్'లో ట్రిగ్గర్‌గా ఉపయోగించేది ఏది?



జనరల్ స్టడీస్
ఫిజిక్స్
ప్రత్యేకం

    1) క్రిట్రాన్   2) MOSFET
    3) ఘనస్థితి రిలే   4) సాలినాయిడ్
13. వజ్రం దేని రూపాంతరం?
    1) సిలికాన్   2) కార్బన్
    3) హైడ్రోజన్   4) సోడియం
14. శిలలు, ఖనిజాల్లో ఎక్కువ భాగం ఉండే మూలకం ఏది?
    1) ఇనుము   2) కార్బన్
    3) సిలికాన్   4) సోడియం
15. కండరాల నొప్పులు, పక్షవాతం వ్యాధుల చికిత్సలో ఉపయోగించే వికిరణం?
    1) అతినీలలోహిత కిరణాలు
    2) మైక్రో తరంగాలు
    3) పరారుణ వికిరణం
    4) రేడియో పౌనఃపున్య వికిరణాలు
16. డయాలిసిస్, రక్త మార్పిడికి ఉపయోగించే నాళికలను ఏ పదార్థంతో చేస్తారు?
    1) పాలి ఇథిలిన్   2) పాలి సిలికాన్
    3) పాలి వినైల్ క్లోరైడ్
    4) పాలి బ్యుటెన్
17. 'గన్ కాటన్'గా పిలిచే శక్తిమంతమైన విస్ఫోటనకారి ఏది?
    1) పొటాషియం క్లోరైడ్
    2) సెల్యూలోజ్ నైట్రేట్
    3) పొటాషియం నైట్రేట్
    4) సెల్యూలోజ్ అసిటేట్
18. బావి నుంచి నీటి బకెట్‌ను తీస్తున్నప్పుడు, బకెట్ గురించి ఏం అనుకుంటాం?
    1) నీటి పై భాగంలో బకెట్ తేలికగా ఉన్నట్లు
    2) నీటి పై భాగంలో బకెట్ బరువుగా ఉన్నట్లు
    3) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు సాంద్రత తగ్గినట్లు
    4) నీటి నుంచి బయటకు వస్తున్నప్పుడు ద్రవ్యరాశి పెరిగినట్లు
19. 'గాలిలో ఎగురుతున్న పక్షి' న్యూటన్ ఎన్నో సూత్రానికి ఉదాహరణ?
    1) 1   2) 2   3) 3   4) 2, 3
20. ఆటోమొబైల్స్‌లో హైడ్రాలిక్ బ్రేక్‌లు వేసే విధానం దేని ప్రత్యక్ష అనువర్తనం?
    1) బెర్నౌలీ సిద్ధాతం
    2) టోరిసెల్లియన్ సిద్ధాంతం
    3) పాస్కల్ సూత్రం
    4) ఆర్కిమెడిస్ సూత్రం
21. సోనోగ్రఫీలో ఉపయోగించే తరంగాలు?
    1) మైక్రో తరంగాలు
    2) పరారుణ తరంగాలు
    3) శబ్ద తరంగాలు
    4) అతిధ్వని తరంగాలు
22. డాక్టర్ స్టెతస్కోప్‌లో శబ్దం పెద్దగా వినిపించడానికి కారణం?
    1) అనునాద శబ్దం
    2) సంపోషక వ్యతికరణం
    3) తరంగాల అధ్యారోపణ సిద్ధాంతం
    4) శబ్ద పరావర్తనం
23. ఎరుపు గాజు పలక నుంచి ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎరుపుగా కనిపిస్తే, వాస్తవానికి దాని రంగు?
    1) ఎరుపు   2) తెలుపు
    3) ఆకుపచ్చ   4) ఎరుపు లేదా తెలుపు
24. రేడియో ద్వారా మనం వింటున్న తరంగాలు ఏవి?
    1) అనుదైర్ఘ్య తరంగాలు
    2) తిర్యక్ తరంగాలు   3) స్థిర తరంగాలు
    4) అనుదైర్ఘ్య, పురోగామి తరంగాలు

సమాధానాలు

1) 2	2) 3	3) 4	4) 3	5) 4
6) 4	7) 2	8) 2	9) 3	10) 2
11) 3	12) 1	13) 2	14) 3	15) 3
16) 2	17) 2	18) 2	19) 3	20) 3
21) 4	22) 4	23) 4	24) 4	

Use Euclid's division algorithm to find..



కట్టా కవిత,
స్కూల్ అసిస్టెంట్,
కోదండాపూర్, మహబూబ్‌నగర్.

REAL NUMBERS

Euclid's Division Lemma

Let 'a' and 'b' any two positive integers. Then there exist two unique whole numbers q, r such that

$a = bq + r, o \le r \le b$

Here 'a' is called the dividend, b is called the divisor, q is called the quotient, r is called the remainder.

Alternatively

Dividend = Divisor × Quotient + Remainder

1. Use Euclid's division algorithm to find the HCF of 135, 225.

Sol: Given numbers are 135, 225.

Start with the larger integer, that is 225.

Apply the division lemma to 225, 135, $225 = 135 \times 1 + 90$

Since the remainder $90 \neq 0$, we apply the division lemma to 135 and 90, to get $135 = 90 \times 1 + 45$

We consider the new divisor 90, the new remainder 45, apply the division lemma to get $90 = 45 \times 2 + 0$

The remainder has now become zero, so our procedure stops.

Since the divisor at this stage is 45.

∴ The HCF of 225, 135 is 45.

2. Use Euclid's division lemma to show that the square of any positive integer is of the form 3m or 3m+1 for some integer m.

Sol: Let 'a' be any positive integer.

We apply the division lemma with a, b= 3

Since $o \le r < 3$, the possible remainders are 0, 1, 2. i.e. 'a' can be 3p or 3p+1 or 3p+2, where 'p' is the quotient. Now $(3p)^2 = 9p^2 = 3(3p^2)$

Which can be written in the form 3m

Again $(3p+1)^2 = 9p^2 + 6p+1 = 3(3p^2+2p)+1$

Which can be written in the form 3m+1.

పదో
తరగతి
మ్యాథమెటిక్స్ (ఇం.మీ.)
ప్రత్యేకం

Lastly $(3p+2)^2 = 9p^2 + 12p + 4$

$= (9p^2 + 12p + 3) + 1$

$= 3(3p^2 + 4p + 1) + 1$

Which can be written in the form 3m+1.

∴ The square of any positive integer is either of the form 3m or 3m+1 for some integer m.

Model Problems

- Use Euclid's division algorithm to find the HCF of 1651, 2032.
- Show that any positive odd integer is of the form 4q+1 or 4q+3, where q is some integer.
- Use Euclid's division lemma to show that the cube of any positive integer is of the form 9m, 9m+1 or 9m+8.
- Using Euclid's division algorithm find whether the pair of numbers 847, 2160 are coprime or not.

The Fundamental Theorem of Arithmetic

Every composite number can be expressed (Factored) as a product of primes, this factorization is unique, apart from the order in which the prime factors occur.

In general, given a composite number x, we factorize it as

$x = p_1 p_2 ... p_n$, where $p_1, p_2, ... p_n$ are primes and written in ascending order. i.e. $p_1 \le p_2 \le ... \le p_n$

Ex: $156 = 2 \times 2 \times 3 \times 13$

$= 2^2 \times 3^1 \times 13^1$

$3825 = 3 \times 3 \times 5 \times 5 \times 17$

$= 3^2 \times 5^2 \times 17$.

1. Express each of the following number as a product of its prime factors.

   i) 5005 ii) 7429 *(Communication)*

Sol: i) $5005 = 5 \times 7 \times 11 \times 13$

ii) $7429 = 17 \times 19 \times 23$

2. Check whether 6^n can end with the digit '0' for any natural numbers n. *(Reasoning proof)*

Sol: n is any natural number.

If n = 1, then $6^n = 6^1 = 6$


If n = 2, then $6^n = 6^2 = 36$

If n = 3, then $6^n = 6^3 = 216$ ....

From the above, we can say that 6^n can be end with 6 only.

∴ For any natural number n, 6n cannot end with the digit '0'.

3. Find the value of x, y, z in the given factor tree



(Visualization & Representation)

Sol: From the factor tree.

$z = 5 \times 7 = 35$

$y = 2 \times z = 2 \times 35 = 70$

$x = 2 \times y = 2 \times 70 = 140$.

వికారాబాద్ | మంగళవారం | ఆగస్టు | 29 | 2017 సాక్షి

How many persons live between..



Y. Arunveera Kumar
Subject Expert
IACE, Nellore





MODEL QUESTIONS

Directions (Q.No.1-5): Study the following information carefully and answer the questions given below:

Seven persons namely P, Q, R, S, T, U and V are planning to go for vacation in different months i.e. July, May, August, September, June, February and December, but not necessarily in the same order also each of them want to see different-different temples of India i.e. Akshardham, Somnath temple, Shiridi temple, Trimbakeshwar temple, Konark Sun temple, Kapaleeshwarar temple and Simhachalam temple, but not necessarily in the same order. All persons are arranged in an order from top to bottom.

There are two persons sit between the person who wants to see Konark Sun temple and the one who is immediate above the one, who is planning to go on December. The person, who is planning to go on December, is not immediate above the person, who is planning to go on May. Four persons sit between R and S. Neither V nor T is planning to go on December and May. The person who wants to see Somnath temple is planning to go on June. The person, who wants to see Kapaleeshwarar temple is is above the person, who wants to see Trimbakeshwar temple (but not immediate above). Q sits below R and one person sits between Q and U. Only One person sits between the person, who wants to see Akshardham and the person, who wants to see Konark Sun temple, who is planning to go on July. There are three person sit between the one who is planning to go on June and V. The person, who wants to see Shiridi temple is planning to go on May and sits immediate above the person, who wants to see Konark Sun temple. U wants to see Kapaleeshwarar temple and he is not planning to go on August and September. V is planning to go on September and he does not want to see Akshardham. Two persons sit between U and T. T does not want to see that location, which is immediate below the person, who is planning to go on July.

1. How many persons are between the person, who is planning to go on July and the person, who wants to see Trimbakeshwar temple?
   a) Five b) Four c) Two
   d) None e) Three
2. Who among the following persons is immediate above the person, who wants to see Akshardham?
   a) T b) R c) S
   d) Q e) None of these
3. Which of the following location P wants to see?
   a) Akshardham
   b) Kapaleeshwarar temple
   c) Konark Sun temple
   d) Trimbakeshwar temple
   e) None of these
4. Four of the following five are alike in a certain way and hence they form a group. Which one of the following does not belong to that group?
   a) Trimbakeshwar temple
   b) June c) U d) T
   e) Shiridi temple
5. The person, who wants to see Simhachalam temple, is planning to go on which of the following month?
   a) August b) February
   c) July d) September
   e) None of these

Directions (Q.No. 6 - 7): In each group of questions below are three/four/ five set of statements followed by two conclusions. You have to choose the correct set of statements that does logically satisfies given conclusions separately. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

6. ***Statements:***
   1: No L is B. No B is a C. Some C are P.
   2: All L are B. All B are C. No C is P.
   3: All L are B. No B is a C. Some C are P.
   4: All L are B. No B is a C. No C is P.
   5: All L are B. All B are C. Some C are P.
   Conclusions:
   I: No L is a C II: Some P is C.
   a) Only Statements 1 and statement 2
   b) Only Statement 2
   c) Only Statement 3
   d) Only Statement 4
   e) Only Statement 5
7. ***Statements:***
   1: All Debug are copy. All copies are Bugs. No copy is Virus. No Virus is computer.
   2: Some Debugs are copy. All copies are Bugs. Some copies are Virus. All Viruses are computer.
   3: All Debugs are copy. All copies are Bugs. No copy is computer. All Viruses are Bugs
   4: All Debugs are copy. All copies are Bugs. No Virus is copy. Some Viruses are Computers
   5: Some Debugs are copy. All copies are Bugs. No copy is Computer. Some Viruses are Computers.
   Conclusions:
   I: Some Viruses are Debug is a possibility.
   II: Some Bugs are not Computers
   a) Only Statements 1 and statement 2
   b) Only Statements 2 and statement 3
   c) Only Statements 3 and statement 5
   d) Only Statements 4 and statement 5
   e) Only Statement 5

Directions (Q.No. 8-10): In the questions below are given some conclusions followed by five set of statements. You have to choose the correct set of statements that logically satisfies given conclusions definitely. Assume the given statements to be true even if they seem to be at variance from commonly known facts.

8. ***Conclusions:***
   I: Some T is R. II: Some U is P.
   Statements:
   a) Some Q is P. All Q is R. No S is Q. All S is T. Some S is U.
   b) Some R is P. All R is Q. No S is R. Some S is T. All T is U.
   c) All S is Q. Some P is S. No S is R. Some R is T. All T is U.
   d) All U is Q. All P is U. No U is R. Some R is S. All S is T.
   e) None of these.
9. ***Conclusions:***
   All F are G. Some C is Q
   Statements:
   a) All F is R. Some G is Q. All R is G. All Q is C. No Q is S.
   b) All F is R. Some G is C. No R is G. Some Q is G. All Q is S.
   c) All F is E. Some G is Q. All E is G. All S is Q. No C is G.
   d) Some S is F. All G is E. No F is C. All E is F. Some Q is C.
   e) None of these.
10. ***Conclusions:***
    I: Some B is E. II: No E is F.
    Statements:
    a) All B is D. Some A is C. All C is D. No D is E. All B is F.
    b) Some A is F. All F is C. No C is D. Some B is C. All E is B.
    c) All F is C. Some A is E. All E is B. No D is B. Some D is F.
    d) Some A is D. All D is F. No F is E. Some E is C. All C is B.
    e) None of these.

Directions (Q.No.11-15): Study the following information carefully and answer the below questions.

Eight persons A, B, C, D, E, F, G and H live in an 8 storeyed building. They have different professions engineer, lawyer, teacher, doctor, chef, banker, businessman and manager not necessarily in the same order. The floors are numbered 1-8 from bottom to top.

The banker lives just above B who lives at a gap of 4 floors from the manager. Not more than 2 persons live above the manager.

G lives 2 floors below the manager's floor. G and the doctor live at a gap of 3 floors. F lives at a gap of 2 floors from the doctor. E is the engineer and lives just below C. A lives 3 floors above D. The businessman lives just above the lawyer who lives at a gap of one floor from the teacher. B is not the teacher and D is not the lawyer.

11. On which of the following floors does the engineer live?
    a) Floor 7 b) Floor 6 c) Floor 3
    d) Floor 2 e) Floor 1
12. Who among the following is the chef?
    a) D b) B c) A
    d) C e) H
13. How many persons live between H and the Lawyer?
    a) One b) Two c) Three
    d) Four e) More than four
14. Who among the following lives just above the doctor?
    a) Teacher b) Manager
    c) Chef d) Engineer
    e) Nobody, he lives on the top floor
15. What is the profession of the person who lives on floor 6?
    a) Engineer b) Manager
    c) Businessman
    d) Lawyer e) Chef

Key with Solutions

(1-5)


Person	Month	Temple
R	May	Shiridi temple
T	July	Konark Sun Temple
Q	June	Somnath temple
P	August	Akshardham
U	February	Kapaleeshwarar Temple
S	December	Simhachalam Temple
V	September	Trimbakeshwar temple

1) b 2) d 3) a 4) d 5) e

(6-10)


6) c;

From statement 3,




7) c;


From statement 3,




From statement 5,




8) d;



9) a;



10) d;



(11-15)

8	H	Manager
7	A	Teacher
6	G	Businessman
5	F	Lawyer
4	D	Banker
3	B	Chef
2	C	Doctor
1	E	Engineer

11) e 12) b 13) b 14) c 15) c


కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి






దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



నాన్నా చెప్పవా?

కైపర్ మండలాన్ని ఎప్పుడు కనుగొన్నారు?



సౌరమండలంలో సూర్యుడి నుంచి 1200 కోట్ల కిలోమీటర్ల నుంచి 1500 కోట్ల కిలోమీటర్ల దాకా (300 కోట్ల కి.మీ.ల దూరం) విస్తరించి ఉన్న ప్రాంతాన్ని కైపర్ వుండలం (కైపర్ బెల్ట్) అని అంటారు. సౌరమండలపు అంతిమ సరిహద్దు ప్రాంతంగా భావించబడుతున్న ఈ మండలంలో లెక్కలేనన్ని ఖగోళ పదార్థాలు ఉండటమే గాక, అవి కూడా గ్రహాల లాగే సూర్యుని చుట్టూ పరిభ్రమిస్తున్నాయి. 1930లో ఫ్లూటోని కనుగొన్నాక, దానికి అవతల కూడా అనేక ఖగోళ శకలాలతోను, నక్షత్ర ధూళితోనూ నిండిన ప్రదేశం ఒకటి ఉండి ఉండవచ్చునని శాస్త్రజ్ఞులు భావించసాగారు. అయితే దీనికి సరైన ఆధారమేమీ లభించకపోవడంతో కొన్ని దశాబ్దాలదాకా ఇది కేవలం ఊహలకే పరిమితమైపోయింది. 1992లో తొలిసారిగా క్వైపర్ బెల్ట్‌లో 150మైళ్ల వ్యాసంతో ఉండే ఖగోళ రాశి కనిపించింది. ఆ తరువాత అతి తక్కువ కాలంలోనే దాదాపు అదే సైజులో ఉండే మరెన్నో ఖగోళ రాశులను కనుగొన్నారు. దాంతో కైపర్‌బెల్ట్ అనేది వాస్తవమే అని తేలింది. 2002లో ఈ మండలంలో కనిపించిన 'క్వ వార్' ఖగోళ రాశి దాదాపు ఫ్లూటోలో సగం వ్యాసంతో (1300కి.మీ.లు) ఉంటూ, దాని నుంచి 100 కోట్లకి.మీ.ల దూరంలో ఉండటం విశేషం. ఆస్టరాయిడ్ మండలంలోలాగానే కైపర్ మండలంలోనూ కోట్లాది ఖగోళ శకలాలు ఉన్నప్పటికీ, అవి చిన్నగాను, భూమి నుంచి చాలా దూరంగాను ఉన్నందువల్ల, ఇప్పటిదాకా కేవలం 500కుపైగా శకలాల గురించి మాత్రమే శాస్త్రజ్ఞులు సమాచారాన్ని సేకరించగలిగారు. అన్నట్లు ఫ్లూటో కూడా ఈ మండలంలోని ఖగోళ పదార్థమే.

భూమి నుంచి చంద్రునికి దారి ఉంటే..
కారులో 100కి.మీ వేగంతో వెళితే
6 నెలల్లోగా చేరుకోవచ్చు.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


moth
palm
nail
raft
bridge
tongue
booties
feather



y	u	r	k	v	h	t	x	n
u	b	f	l	a	g	i	t	e
e	r	y	m	s	t	m	i	b
u	e	n	o	e	m	r	p	b
g	h	n	t	i	i	a	a	r
n	t	b	h	t	n	f	l	i
o	a	k	l	o	a	t	m	d
t	e	e	e	o	i	x	z	g
d	f	i	v	b	l	x	j	e

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 5 నీడల్లో రంగులలో ఉన్న డైనోసార్ నీడ ఏదో గుర్తించండి




కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



కింద ఇచ్చిన ఎలుగుబంటి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపిక



విద్యార్థులను పరిచయం చేసుకుంటున్న ఎంఈఓ రాంరెడ్డి



ఖోఖో పోటీల్లో విద్యార్థులు

బొంరాస్‌పేట(కొడంగల్): బొంరాస్‌పేట మండల పరిధిలోని అండర్-14, అండర్ -17 బాలబాలికలకు సోమవారం ఖోఖో పోటీలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోటీల్లో దుద్యాల, చౌదర్‌పల్లి, బొంరాస్‌పేట, రేగడిమైలారం, ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో సత్తాచాటిన వారిని జోనల్ స్థాయికి ఎంపిక చేశారు. వీరు త్వరలో దౌల్తాబాద్ మండలం కుదురుమళ్లలో జరిగే జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈఓ రాంరెడ్డి, పీడీ వడెన్న, పీఈటీ శ్రీకాంత్ తెలిపారు.



జూరాల నీరివ్వాలి

- శ్రీశైలం బ్యాక్ వాటర్ తెస్తామనడం విడ్డూరం
- కొడంగల్‌కు తీరని అన్యాయం చేస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం
- జేఏసీ నాయకుల మండిపాటు
- పట్టణంలో రాస్తారోకో

కొడంగల్:

టీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్ ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తోందని అఖిల పక్షం నాయకుడు మండిపడ్డారు. ఈ మేరకు జేఏసీ ఆధ్వర్యాన సోమవారం ఉదయం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. రాస్తారోకోతో రోడ్లపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఎస్ఐ దాస్తూనాయక్ ధర్నా సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. రాస్తారోకో వద్దని, శాంతియుతంగా ధర్నా చేసుకోవాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతూ.. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం సాధ్యం కాదన్నారు. కొడంగల్‌కు 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న జూరాల ప్రాజెక్టు నుంచి సాగు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను కొడంగల్‌కు తెస్తామని ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. జూరాల ప్రాజెక్టు నుంచి ఈ ప్రాంతానికి సాగునీరు తెస్తే కొడంగల్ నియోజకవర్గానికి సాగు నీరు అందుతుందన్నారు. అన్ని రంగాల్లోనూ వెనకబడిన కొడంగల్‌ను మరోసారి మోసం చేయడానికి ప్రయత్నిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ కొడంగల్‌కు రావడం సాధ్యం కాదన్నారు. పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతలను రెండు భాగాలుగా చేయాలని డిమాండ్ చేశారు. మొదటి ఫేజ్‌లో జూరాల నుంచి కొడంగల్‌కు సాగునీరు ఇవ్వాలన్నారు. రెండో ఫేజ్‌లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను శ్రీశైలం ప్రాజెక్టు నుంచి ఇవ్వడానికి ప్రయత్నించాలని సూచించారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు ఇందనూర్ బషీర్, కృష్ణంరాజు, భువనప్ప, చంద్రప్ప, సిరుసని శ్యామ్, లక్ష్మణ్, మహమూద్, చంద్రయ్య, తెలంగాణా విద్యావంతుల వేదిక జిల్లా కన్వీనర్ రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



కొడంగల్‌లో మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

చిట్‌ఫండ్స్ రిజిస్ట్రేషన్లు స్థానికంగా చేయాలి



మంత్రి మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న వ్యాపారులు

సాక్షి, వికారాబాద్: చిట్‌ఫండ్స్ కంపెనీల రిజిస్ట్రేషన్లను స్థానికంగా చేయాలని జిల్లాలోని వ్యాపారులు, చిట్‌ఫండ్స్ నిర్వాహకులు సోమవారం రవాణాశాఖ మంత్రి పి.మహేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మహమూద్‌అలీని కలిసి విన్నవించారు. జిల్లాలోని తాండూరు, వికారాబాద్ ప్రాంతాలకు చెందిన పలువురు నగరంలోని నివాసంలో మంత్రి నివాసానికి వెళ్లి సమస్యను వివరించారు. దీనిపై స్పందించిన ఆయన వారిని డిప్యూటీ సీఎం మహమూద్‌అలీ వద్దకు తీసుకెళ్లి విషయాన్ని తెలియజేశారు. చిట్‌ఫండ్స్ రిజిస్ట్రేషన్లను నగరంలోని మూసాపేట తదితర ప్రాంతాల్లో చేస్తున్నారని చెప్పారు. అలా కాకుండా స్థానికంగానే రిజిస్ట్రేషన్లు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానికంగా రిజిస్ట్రేషన్లను చేస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదని, లేదంటే నగరానికి తిరగాల్సి వస్తోందని చెప్పారు. ఈ విషయమై సబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు.

31న తాండూరులో 'కవితాంజలి'

తాండూరు టౌన్: తెలంగాణ జాగృతి ఆధ్వర్యాన ఈనెల 31వ తేదీన తాండూరులో జాగృతి కవితాంజలి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా కో- ఆర్డినేటర్ రామకృష్ణరాజు తెలిపారు. పట్టణంలోని ఆర్య వైశ్య ఓపెన్ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. జిల్లా వ్యాప్తం గా కవులందరూ హాజరుకావాలని కోరారు. 'తెలంగాణం' (ఊరు, బాల్యం, జీవనవిధానం, వృత్తులు, భాష, సంస్కృతి, కళలు, ప్రకృతి)అంశంపై కవిసమ్మేళనం ఉంటుందని స్పష్టంచేశారు. ఉత్సాహవంతులు కవిత శుద్ధ ప్రతిని సమర్పించాలని సూచించారు. ఒక పేజీలో కవిత రాసి దానికి పాస్‌పోర్టు సైజు ఫొటోను అతికించాలని తెలిపారు. ప్రక్రియ వచన కవిత, గేయం, పద్యం ఏదైనా చదవవచ్చని, పద్యాలయితే ఐదు కంటే మించకూడదని చెప్పారు. కవులు తమ కవితలను మూడు నిమిషాల వ్యవధిలో చదివి వినిపించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కవి అమ్మంగి వేణుగోపాల్, తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనాచారి హాజరవుతారని స్పష్టంచేశారు. కవులు తమ వివరాలను సెల్: 9440842663 నంబర్‌కు సంక్షిప్త సమాచారాన్ని చేరవేయాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక చైతన్య కళాశాలలో కవి సమ్మేళనానికి సంబంధించిన ఫ్లెక్సీని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కవులు కోటం చంద్రశేఖర్, వడిచర్ల సత్యం, రుద్రారం శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్, వెంకట్ వంశరాజ్, విష్ణుమూర్తి, వెంకటేశం, వెంకటయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనం ఫ్లెక్సీని ప్రదర్శిస్తున్న కవులు

కరాటే పోటీల్లో సత్తాచాటిన యువకులు



మెడల్స్ అందుకుంటున్న క్రీడాకారులు

అనంతగిరి(వికారాబాద్): వికారాబాద్‌లో జరిగిన కరాటే, కుంగ్‌ఫూ చాంపియన్ షిప్- 2017 పోటీల్లో వికారాబాద్‌కు చెందిన పలువురు యువకులు సత్తాచాటారు. ఇందులో భాగంగా వికారాబాద్ పట్టణంలోని కొత్తపల్లికి చెందిన శేఖర్ బ్లాక్‌బెల్ట్ స్పారింగ్ విభాగంలో ద్వితీయ బహుమతి పొందగా, ఎండీ.మహమూద్ బ్లాక్‌బెల్ట్ కటాస్ విభాగంలో ప్రథమ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు వీరిని అభినందించారు.



హలో సాక్షి..

కొడంగల్: 83411 80656
కొడంగల్ రూరల్: 949401 6488
బొంరాస్‌పేట: 9491493147
దౌల్తాబాద్: 97056 20780

మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

శిథిలావస్థలో అంగన్‌వాడీ కేంద్రం



దౌల్తాబాద్: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్మించిన అంగన్‌వాడీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. నిర్మించినప్పటి నుంచి దానిని వినియోగించకుండానే శిథిలావస్థకు చేరుకుందని స్థానికులు చెబుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9553955753

ఆ'ధారం' తెగిన చేనేత

- గిట్టుబాటుకాని కూలీ
- వృత్తిని వదిలేస్తున్న కార్మికులు
- ఉపాధి కోసం వలసబాట
- చేనేతను ఆదుకోని ప్రభుత్వ పథకాలు

దౌల్తాబాద్:మగ్గాలపై అద్భుతమైన వస్త్రాలను నేసి ఖ్యాతి గడించినా నేతన్నలు నేడు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాడు మగ్గం శబ్ధంతో కళకళలాడిన పల్లెల్లో నేడు నిశబ్ధం అలుముకుంది. ఆనాదిగా వస్తున్న కులవృత్తి పొట్ట నింపకపోవడంతో చేనేత కార్మికులు క్రమంగా వృత్తిని వీడుతున్నారు. మగ్గాలను పక్కకుపెట్టి బతుకుదెరువు కోసం పట్టణాలకు వలస వెళ్తున్నారు. మరికొందరు ప్రత్యామ్నాయ వృత్తుల్లో ఇమడలేక.. వృత్తిలో రాణించలేక జీవనపోరాటం చేస్తున్నారు. ఈ పరిస్థితి తమ పిల్లలకు రావొద్దని మగ్గం పనులకు దూరంగా ఉంచుతూ ఇతర పనులకు పంపిస్తున్నారు. ఈనేపథ్యంలో భవిష్యత్తులో వీరి మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది.

గణనీయంగా తగ్గిన మగ్గాలు..

మండల పరిధిలోని వివిధ గ్రామల్లో 500 చేనేత కుటుంబలు ఉన్నాయి. ఇటీల కాలంలో పెరిగిన ముడి



మగ్గం నేస్తున్న మహిళ

సరుకు ధరలతో చేనేత కార్మికులకు కూలీ రేట్లు గిట్టుబాటు కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంటిల్లిపాది నెలంత పనిచేస్తే రూ.3వేలకు మించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీంతో కార్మికులు క్రమంగా ఈ వృత్తికి దూరమవుతున్నారు. ఐదేళ్ల క్రితం 150 మగ్గాలుండగా ఇప్పుడవి 10కి పడిపోయాయి. మండలంలోని బాలంపేట, దౌల్తాబాద్, ఇండాపూర్ గ్రామాల్లో చాలా మంది చేనేత కార్మికులు వలసబాట పట్టి వివిధ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

నైపుణ్యంలేని వృత్తిలోకి..

చేనేత రంగంలో కూలీ గిట్టుబాటు కావడం లేదని మండలంలో చాలామంది కార్మికులు నైపుణ్యంలేని వృత్తుల్లోకి మారుతున్నారు. కొందరు హైదరాబాద్, పుణె, ముంబై తదితర నగరాలకు వలస వెళ్లారు. మరికొందరు కార్మికులు, డ్రైవర్లుగా, సెక్యూరిటీగార్డ్స్‌గా, వాచ్‌మెన్లుగా జీవనం సాగిస్తున్నారు. మహిళలు విస్తరాకులు తయారుచేయడంతో పాటు కూలీపనులకు వెళ్తున్నారు. చాలీచాలని వేతనాలతో దుర్భర స్థితి అనుభవిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకుంటే తమ పరిస్థితి మెరుగుపడుతుందని కార్మికులు పేర్కొంటున్నారు.

చేనేతను ఆదుకోవాలి

చేనేత కార్మికులను ఆదుకోవాలి. నిధులు కేటాయించి రుణాలు అందజేయాలి. ప్రస్తుతం చేనేత పనుల వల్ల కూలీ గిట్టుబాటు కావడం లేదు. పొద్దంతా పనిచేస్తే గాని రూ. 200 రావడంలేదు. దీంతో చాలా మంది వృత్తిని వదిలేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలి. **–అంజయ్య, చేనేత కార్మికుడు, దౌల్తాబాద్**

న్యూస్ బాక్స్

చెరువును పరిశీలించిన అధికారులు

కొడంగల్: వినాయక ప్రతిమల నిమజ్జనం ఏర్పాట్లను అధికారులు సోమవారం పరిశీలించారు. సీఐ శంకర్, తహశీల్దార్ వెంకటేశ్, ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి, ఆర్‌ఐ సంతోష్ తదితరులు మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామ శివారులోని పెద్ద చెరువును సందర్శించారు. వినాయక విగ్రహాలను నిమజ్జనం ఏర్పాట్లపై ఆరా తీశారు. పట్టణంలో సుమారు 30 మంటపాల్లో వినాయకులను ప్రతిష్ఠించారు. నిమజ్జనం రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ శంకర్ వివరించారు.

టీజేఏసీ గ్రామ కమిటీ ఏర్పాటు

కొడంగల్:మండల పరిధిలోని ఇందనూర్‌లో టీజేఏసీ గ్రామ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కన్వీనర్ భీమరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు అంగడిరాయిచూర్ కిష్టప్ప ఆధ్వర్యంలో కమిటీ నియామకం జరిగింది. గౌరవ చైర్మన్‌గా విష్ణువర్ధన్, చైర్మన్‌గా మోహన్, కన్వీనర్ అశోక్, కోఆర్డినేటర్ నరేందర్, అధికార ప్రతినిధి అంజిగౌడ్‌తో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో టీజేఏసీని బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు, విద్యార్థులకు న్యాయం జరగడం వాపోయారు. కార్యక్రమంలో తాలూకా కన్వీనర్ గౌరారం గోపాల్, కోర్డినేటర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు మొక్కలు నాటాలి

బొంరాస్‌పేట:భవిషత్ తరాల మనుగడ కోసం అందరూ మొక్కలునాటి వాటిని సంరక్షించాలని ఎంఈఓ రాంరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో తెలంగాణకు హరితహారం కార్యక్రమంపై తెలంగాణ సాంస్కృతిక కళాజాత బృందం సభ్యులు ప్రదర్శన ఇచ్చారు. విద్యార్థులకు హరితహారం, మొక్కలు, చెట్ల ప్రాముఖ్యతను ఆటపాటల ద్వారా వివరించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి విద్యార్థులకు మొక్కలు–పర్యావరణం అంశాలపై వివరించారు. కళాజాత బృందం ఆటపాటలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ఉపాధ్యాయ బృందం, కళాకారులు వెంకట్రాములు, అర్చన, సంజీవ, శంకర్, శ్రీను ఉన్నారు.

అర్హులందరికీ బతుకమ్మ చీరలు



మాట్లాడుతున్న విక్రం

కొడంగల్:మండల పరిధిలోని అర్హులందరికీ బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తామని ప్రత్యేకాధికారి విక్రం తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. బతుకమ్మ చీరల పంపిణీపై ఆయన వివరించారు. అర్హులందరికీ చీరలను అందజేస్తామని పేర్కొన్నారు. రేషన్ డీలర్లు పారదర్శకంగా పని చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తుందని వివరించారు. మండలంలోని 31 రేషన్ దుకాణాల పరిధిలో 16,512 బతుకమ్మ చీరలు మంజూరైనట్లు చెప్పారు. గ్రామాల్లో రేషన్ డీలర్, మహిళా సమాఖ్య సభ్యురాలు, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో త్రీమెన్ కమిటీ ఏర్పాటుచేసి వారి ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీరను అందజేస్తామని చెప్పారు. వచ్చేనెల 20 నుంచి 27వరకు అన్ని గ్రామాల్లో పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్, ఎంపీడీఓ వీరబ్రహ్మాచారి, ఈఓపీఆర్‌డీ మధుసూదన్ రెడ్డి, ఎంఆర్‌ఐ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనం ఎదుట మురుగు తొలగింపు

సాక్షి ఎఫెక్ట్..

బొంరాస్‌పేట: మండల పరిధిలోని గౌరారంలో నూతనంగా నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ భవనం ఎదుట కంపుమయంగా మారిన మురికిని తొలగించారు. ఇటీవల 'సాక్షి'లో వచ్చిన ప్రచురితమైన 'కమ్యూనిటీ భవనం ముందు కంపు' అనే కథనానికి సర్పంచ్ వెంకటయ్యగౌడ్ స్పందించారు. ఉపాధి హామీ నిధులతో మురికినీటి గుంతలను మట్టితో పూడ్చివేశారు. ఎస్సీ కాలనీలో పలుచోట్ల గుంతల్లో మట్టి వేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.





గతంలో.. ఎస్సీ కమ్యూనిటీ హాలు ఎదుట మురుగు, ప్రస్తుతం.. ఇలా..

లోకల్ వాయిస్

సమయపాలనేదీ?



దౌల్తాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడంలేదు. నిత్యం కార్యాలయానికి ఆలస్యంగా వస్తూ తొందరగా వెళ్లిపోతున్నారు. కార్యాలయానికి ఏదైనా పని మీద వచ్చే వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు. సమయపాలన విషయమై అడిగితే ఎంపీడీఓ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

-మల్కప్ప, దౌల్తాబాద్

ఆపరేటర్లను నియమించాలి



మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చాలా రోజులుగా కంప్యూటర్ ఆపరేటర్లు లేకపోవడంతో విద్యార్థులు కంప్యూటర్ విద్యకు దూరమవుతున్నారు. పాఠశాలలకు కంప్యూటర్లు వచ్చినా అవి విద్యార్థులకు ఉపయోగంపడడం లేదు. వెంటనే కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలి.

-విజయ్, సర్పంచ్, చల్లాపూర్

పూజలందుకుంటున్న గణనాథుడు



హస్నాబాద్ వీరశైవ సంఘం ఆధ్వర్యంలో..

కొడంగల్ రూరల్: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కొలువుదీరిన గణనాథుడు పూజలందుకుంటున్నాడు. మండపాల వద్ద నిత్యం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శుభాలు చేకూర్చాలని గణనాథుడిని వేడుకుంటున్నారు. మండల పరిధిలోని హస్నాబాద్ వీరశైవ సంఘం ఆధ్వర్యంలో శివాలయం ఆవరణలో, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో నాయికోటి వీధిలో ఏర్పాటు చేసిన గణనాథులకు సోమవారం ప్రత్యేక పూలు చేశారు.



వివేకానంద యువజన సంఘం ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం



చెత్త రిక్షాలు వచ్చాయి

కొడంగల్: మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో చెత్త సేకరణ కోసం 36 చెత్త రిక్షాలు వచ్చాయి. వీటిని మూడు రోజుల్లో పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ వీరబ్రహ్మచారి తెలిపారు. దీంతోపాటు దౌల్తాబాద్ మండలానికి సైతం చెత్త రిక్షాలను పంపిణీ చేశారు.

ప్రతివిద్యార్థికి టీకాలు తప్పనిసరి



విద్యార్థులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది



ఆశ్రమ పాఠశాలలో..



టీకాలు వేస్తున్న వైద్యాధికారి

కొడంగల్ రూరల్: చిన్నారులకు మీజిల్స్, రూబెల్లా టీకా తప్పనిసరిగా వేయించాలని అంగడిరాయిచూర్ ఆస్పత్రి వైద్యురాలు సరస్వతి సూచించారు. సోమవారం మండల పరిధిలోని రావులపల్లిలో సిబ్బందితో కలిసి పలు పాఠశాలల్లో విద్యార్థులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం పాఠశాలల్లో విద్యార్థులకు మీజెల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు టీకాలను వేస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు టీకాలను వేస్తామన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బొంరాస్పేట: ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మీజిల్స్, రూబెల్లా టీకా మందు వేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ రవీంద్రయాదవ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తుంకిమెట్ల ట్రైనీటాట్స్ పాఠశాలలో, బొట్లోనితండా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ టీకా మందు ఇచ్చారు. ఈ సందర్భగా ఆయన టీకా ప్రాముఖ్యతను వివరించారు. ట్రైనీటాట్స్ పాఠశాలలో 210మంది విద్యార్థులకు ఎంఆర్ టీకా మందు వేసినట్లు తెలిపారు. అనంతరం వ్యాధుల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులు ఫ్లకార్డుల ద్వారా ప్రదర్శన చేశారు. ఆశ్రమ పాఠశాల ఎస్ఓ సబితారాణి, ట్రైనీటాట్స్ కరస్పాండెంట్ ప్రవీణ్కుమార్, హెచ్ఎం సువర్ణ, హెల్త్ సూపర్వైజర్ నీరజ, ఏఎన్ఎంలు లీలావతి, హైమావతి, వెంకటలక్ష్మి, అంజిలమ్మ, ఉపాధ్యాయులు శరణప్ప, రాధా, రాజు, నౌసీన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

టీకాతో చిన్నారులకు ఆరోగ్యం

దౌల్తాబాద్: ఒక్క వేయించుకుంటే చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వైద్యాధికారి కృష్ణయ్య తెలిపారు. మీజిల్స్, రూబెల్లా వ్యాధుల నివారణకు టీకాలు వేసే క్రమంలో సోమవారం మండలంలోని దేవర్ఫసల్వాద్లో విద్యార్థులకు టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ.. మీజిల్స్, రుబెల్లా టీకాలను 9నెలల నుంచి 15 ఏళ్ల వయస్సున్న ప్రతిఒక్కరికీ వేయించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మహాదేవమ్మ, సూపర్వైజర్ రఫీ, ఏఎన్ఎంలు సాయమ్మ, భారతమ్మ ఉన్నారు.

Zone Guide

రేషన్ డీలర్లు సహకరించాలి

బొంరాస్పేట: ప్రభుత్వం బతుకమ్మ పండగ సందర్భంగా మహిళలకు పంపణీ చేయనున్న చీరల పంపిణీ కార్యక్రమానికి మండలంలోని రేషన్షాపుల డీలర్లు సహకరించాలని ఇన్చార్జి తహసీల్దార్ రాజేందర్రెడ్డి తెలిపారు. ఈమేరకు సోమవారం ఆయన మండల కేంద్రంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. చీరల పంపిణీలో రేషన్డీలర్ల పాత్రను వివరించారు. అర్హులకు చీరలు అందేలా కృషి చేయాలని చెప్పారు.

దీక్షను విజయవంతం చేయాలి



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

కొడంగల్ రూరల్: సీపీఎస్ పింఛన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలంటూ నిర్వహించ తలపెట్టిన సాధన దీక్షను ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ విజయవంతం చేయాలని టీఎస్సీపీఎస్ఈఏ మండల అధ్యక్షుడు క్రాంతికుమార్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పోస్టర్ విడుదల చేసి మాట్లాడారు. ఉద్యోగఉపాధ్యాయులందరూ వచ్చేనెల 1న సామూహికంగా సెలవు పెట్టి పాత పెన్షన్ కొనసాగించేందుకు నిర్వహించే పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎస్ ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, సహాయ కార్యదర్శులు రాఘవేందర్, నామ్యానాయక్, గట్టయ్య పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



వినతి పత్రం ఇస్తున్న ఉద్యోగులు

బొంరాస్పేట: సర్వశిక్షా అభియాన్(ఎస్ఎస్ఏ) ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని ఆ సంఘం మండల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు స్థానిక ఎమ్మార్సీ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ.. పదేళ్లుగా కాంటాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా కొనసాగుతున్నామని చెప్పారు. జీఓ నంబర్ 14ను అమలు చేసి ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగులతో సమానంగా గుర్తించాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ రాంరెడ్డికి అందజేశారు. సీఆర్పీలు బావుసింగ్, శశివర్ధన్, నర్సింలు, రాందాస్, సోమ్లా, ఎమ్మార్సీ సిబ్బంది గౌసొద్దీన్, అనంతరాములు, పీఈటీ శ్రీకాంత్, డ్రాయింగ్, క్రాఫ్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సాక్షరభారత్ కో ఆర్డినేటర్ల నిరవధిక సమ్మె



వినతిపత్రం అందజేస్తున్న కోఆర్డినేటర్లు

దౌల్తాబాద్: మండల పరిధిలోని సాక్షరభారత్ గ్రామ కోఆర్డినేటర్లు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. వయోజన విద్య అందించేందుకు కోఆర్డినేటర్లుగా విధులు నిర్వహిస్తున్నామని, అయితే తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీఓ సుధాకర్రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

వీసీఓలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

బొంరాస్పేట: సాక్షరభారత్లో పని చేస్తున్న ఎంసీఓ, వీసీఓలకు ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ సోమవారం సాక్షరభారత్ ఉద్యోగులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. వీసీఓలకు వేతనాలు పెంచి ప్రతినెలా చెల్లించాలన్నారు. వయోజన విద్యా కేంద్రాలను గ్రంథాలయాలుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఎంపీడీఓ హరినందనరావు, ఇన్చార్జి తహసీల్దార్ రాజేందర్రెడ్డికి వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో వీసీఓల సంఘం మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, వీసీఓలు చంద్రయ్య, వెంకటయ్య ఉన్నారు.

కొడంగల్ రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని సాక్షర భారత్ సిబ్బంది సోమవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర సాక్షర భారత్ ఉద్యోగుల కమిటీ పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. సాక్షర భారత్ గ్రామ, మండల సమన్వయకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని కోరారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న వయోజన విద్యా కేంద్రాల్లో వెయ్యి రకాల పుస్తకాలు, ఆట వస్తువులను అందుబాటులో ఉంచి గ్రంథాలయాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. హెచ్ఆర్ పాలసీ, కార్మిక చట్టాలను అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం పెండింగ్ వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సాక్షర భారత్ ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణంరాజు, వీసీఓలు వెంకటేష్, పకీరప్ప, శేఖర్, ఫరీదాబేగం, జయశాంత తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



కంప్యూటర్ విద్య మిథ్యేనా?

పాఠశాలల్లో కానరాని సాంకేతిక విద్య

- నష్టపోతున్న విద్యార్థులు
- నిర్వహణ లోపం.. నిధులలేమి కారణం
- పట్టించుకోని ఉన్నతాధికారులు

కుల్కచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కంప్యూటర్ విద్య అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. నిర్వహణ లోపం, నిధుల లేమితో పాఠశాలలో కంప్యూటర్లు నిరుపయోగంగా మారుతున్నాయి. పాఠశాల స్థాయినుంచే సాంకేతికతను అందిపుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలకు అందించిన కంప్యూటర్లు అలంకార ప్రాయంగా మారాయి.

సంవత్సరాల తరబడి వాడకం లేకపోవడంతో తుప్పుపట్టి పోతున్నాయి. మండలంలో ప్రస్తుతం పది ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో కుల్కచర్ల బాలుర, కుల్కచర్ల బాలికల, చౌడాపూర్, మందిపల్, ఇప్పాయిపల్లి, బండ వెల్కిచర్ల, పుట్టపహాడ్, ముజాహిద్‌పూర్, సాల్వీడ్, కుస్మసముద్రం ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. ఇందులో సాల్వీడ్, కుస్మసముద్రం పాఠశాలలకు మినహా అన్ని ఉన్నత పాఠశాలలకు 11 కంప్యూటర్ల చొప్పున పంపిణీ చేశారు. వీటితో పాటు లింగంపల్లి, సాల్వీడ్, కుస్మసముద్రం పాఠశాలలకు 5 కంప్యూటర్లు పంపిణీ చేశారు. 2008లో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చదువుతో పాటు మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక విద్యను అందించాలని కంప్యూటర్లు పంపిణీ చేశారు. అప్పట్లో రెండు సంవత్సరాల కాంట్రాక్ట్‌తో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు. వారి అగ్రిమెంట్ ముగియడంతో అప్పటి నుంచి కంప్యూటర్లు మూలనపడ్డాయి. వాడకం లేకపోవడంతో చాలా పాఠశాలలో పనిచేయండం లేదని తెలిసింది. ఎలాంటి రక్షణ లేకపోవడంతో కుల్కచర్ల బాలికల పాఠశాల, పుట్టపహాడ్ ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్లు అపహరణకు గురయ్యాయి.



కుల్కచర్లలోని పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న కంప్యూటర్లు

ప్రచార ఆర్భాటమే..

ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవాలని, నాణ్యమైన విద్యను అందిస్తామని సర్కార్ ప్రచారం చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో అందకు భిన్నంగా ఉంది. ప్రచారం చేయడమే తప్ప పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి కంప్యూటర్లు పంపిణీ చేసి వాటి నిర్వహణ కోసం ట్యూటర్లను ఏర్పాటు చేయకపోవడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికై నా ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ విద్య కొనసాగే విధంగా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

కంప్యూటర్లున్నా.. నేర్పేవారేరి?



పాఠశాలలో కంప్యూటర్లు ఉన్నా నేర్పేవారు లేక మూలనపడి ఉన్నాయి. కంప్యూటర్ పై కనీస అవగాహన లేదు. ప్రాజెక్ట్ పనుల కోసం ఇంటర్నెట్ వాడాలని ఉన్నా వినియోగించుకోలేక పోతున్నాం. చిన్న చిన్న అవసరాలకు బయట ఇంటర్నెట్ సెంటర్ దగ్గరకు వెళ్లాల్సివస్తోంది.

– శంకర్, ఉన్నత పాఠశాల ఇప్పాయిపల్లి

నేర్చుకోవాలని ఉంది



మా పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఉన్నా నేర్చుకోలేక పోతున్నాం. ఎవరైనా కంప్యూటర్ గురించి అడిగితే ఏమీ చెప్పలేకపోతున్నాం. కనీసం వాటినిచూసే భాగ్యం కూడా లేదు. ప్రస్తుతం ప్రతి ఒక్కటీ ఆన్‌లైన్ అయ్యింది. కనీసం బయట నేర్చుకుందామన్నా అందుబాటులో లేవు.

– శిరీష, బాలికల ఉన్నత పాఠశాల, కుల్కచర్ల

ఎలాంటి ఆదేశాలూ రాలేదు



పాఠశాలల్లో కంప్యూటర్ ఆపరేటర్లను నియమించలేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదు. చాలా చోట్ల కంప్యూటర్లు వృథాగా ఉన్న మాట వాస్తవమే. ఉపాధ్యాయులకు కంప్యూటర్‌పై అవగాహన ఉంది. వారితో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం. ట్యూటర్ల విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

– అబీబ్‌హమ్మద్, ఎంఈఓ, కుల్కచర్ల

న్యూస్ బాక్స్

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి

కుల్కచర్ల: ఉపాధ్యాయుల సమస్యలపై పీఆర్‌టీయూ నిరంతరం పోరాటం చేస్తున్నదని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా సంఘం ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో మండల పీఆర్‌టీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతన్న చెన్నకేశవరెడ్డి

హరితహారం టార్గెట్లు పూర్తి చేయాలి

పూడూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పూడూరు ఎంపీడీఓ సుధారాణి అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో నోడల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిగ్రామానికి ఇచ్చిన టార్గెట్లు పూర్తి చేయాలని సూచించారు. ఉపాధిహామీ ద్వారా మొక్కలు నాటేందుకు గుంతలు తీయించాలని అన్నారు. అనంతరం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాదర్బార్‌లో అయిదు ఫిర్యాదులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కిషన్, వ్యవసాయ అధికారి రామ్మోహన్‌రావు, ఆర్ఐ మహేష్, ఈఓఆర్డి జయరాం తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎంపీడీఓ

సీపీఎస్ రద్దు చేసే వరకు పోరాటం

పరిగి: సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ సెప్టెంబర్ 1న సమూహిక సెలవు ప్రకటిస్తున్నామని ఆయా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్ కార్యదర్శులు ఎంపీడీఓ విజయప్పకు నోటీసులు అందజేశారు. ఇదే సమయంలో వీఆర్వోల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ అమీద్‌అలీకి నోటీసులు అందించారు. పాతపెన్షన్ విధానం పునరుద్ధరించే వరకు ఈ పోరాటం ఆగదని వారు పేర్కొన్నారు.



పరిగి: ఎంపీడీఓకు నోటీసు అందజేస్తున్న ఆయా సంఘాల నాయకులు

సామూహిక సెలవు నోటీసు

దోమ: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసే వరకు పోరాటం ఆగదని సీపీఎస్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు ఆర్ఐ సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అన్ని శాఖల సీపీఎస్ ఉద్యోగులు సెప్టెంబర్ 1న సెలవు కోరుతూ అధికారులకు సెలవు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగులు చాలా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వీఆర్‌ఓలు నరేందర్, కృష్ణ, రాజేందర్, మొగులయ్య, వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దోమ: డిప్యూటీ తహసీల్దార్‌కు సెలవుపత్రం అందజేస్తున్న ఉద్యోగులు


టీడీపీది అప్రజాస్వామిక గెలుపు

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య

పరిగి: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించి అధికారాన్ని అడ్డుపెట్టుకుని గెలిచిందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కోళ్ల యాదయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గెలుపుకోసం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని తెలిపారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు మకాం వేసి ధనప్రవాహం పారించారని అన్నారు. ఈ ఎన్నికలో అధికార పక్షం ప్రజాస్వామ్య విలువలు పూర్తిగా గాలికొదిలిందన్నారు.

లోకల్ వాయిస్

చెట్లనూ సంరక్షించాలి



హరితహారం పేరుతో ప్రభుత్వం కోట్లు ఖర్చు చూసి మొక్కలు పెంచుతోంది. కాని వివిధ గ్రామాలలో భారీ వృక్షాలను నరికి అక్రమ కలప సరఫరా చేస్తున్నారు. వాల్టా చట్టం ఎక్కడా అమలు కావడం లేదు. చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.

- కనకం మొగులయ్య
తిర్మాలాపూర్, కుల్కచర్ల

ఫాగింగ్ చేపట్టాలి



రాత్రి, పగలు దోమలతో వేగలేక పోతున్నాం. మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమలు విపరీతంగా పెరిగాయి. ఫాగింగ్ చేపట్టాలి. మండల సమావేశంలో చర్చిస్తున్నారే కాని, ఎక్కడా అమలు చేయడంలేదు. గ్రామాలలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలి.

- గోపాల్‌గౌడ్, ఘణపూర్, కుల్కచర్ల

మరిన్ని జోన్ వార్తలు
12వ పేజీలో

12
మన పరిగి
సాక్షి వికారాబాద్
మంగళవారం | ఆగస్టు | 29 | 2017



వెండితెర



వివేకం: సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
జయ జానకి నాయక: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
నేనే మంత్రి.. నేనే రాజు: భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

గణనాథులకు ఘనంగా పూజలు



పరిగి: హనుమాన్ మందిర్‌లో వినాయకుడు..



పరిగి: ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



పరిగి: వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న విద్యార్థులు

పరిగి:

పట్టణంలోని ఆయా కాలనీల్లో కొలువుదీరిన గణనాథులు రోజుకో రీతిలో పూజలందుకుంటున్నారు. పరిగిలోని టీచర్స్ కాలనీ, బాహర్‌పేట్, బోయవాడ, బాలాజీనగర్ తదితర కాలనీల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పరిగిలోని ఉన్నత పాఠశాల(1)లో ప్రతిష్ఠించిన వినాయకున్ని విద్యార్థులు భజనలు చేస్తూ ఊరేగించి అనంతరం నిమజ్జనం చేశారు.

ఊరూరా సందడి

పూడూరు: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వాడవాడలా కొలువుదీరిన ఘణనాథులకు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఉండ్రాళ్లతో నైవేద్యం పెట్టి విఘ్నేశ్వరున్ని వేడుకున్నారు. యువకులు, మహిళలు మండపాల వద్ద పూజలు నిర్వహించారు. గ్రామాలు భక్తిపాటలతో సందడిగా మారాయి. ఈ సందర్భంగా సోమన్‌గుర్తిలో ప్రతిష్ఠించిన గణనాథునికి చన్గోముల్ ఎస్‌ఐ ఆంజనేయులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘురాంరెడ్డి, విశ్వనాథం, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పరిగి: బాహర్‌పేట్ వినాయకుడికి పూజలు



పూడూరు: అంగడిచిట్టంపల్లి మల్లికార్జున ఆలయంలో..



పూడూరు: సోమేశ్వర ఆలయంలో గీతా పారాయణం



పూడూరు: సోమన్‌గుర్తిలో పూజలు చేస్తున్న ఎస్‌ఐ తదితరులు

న్యూస్ బాక్స్

తహసీల్దార్‌కు సన్మానం



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న టీడీపీ నాయకులు

పరిగి: ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న తహసీల్దార్ అబీద్‌అలిని సోమవారం టీడీపీ నాయకులు శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఉత్తమ సేవలందించే అధికారులు తమ మండలంలో ఉండటం గర్వకారణమని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి. చంద్రయ్య, పరిగి మండల అధ్యక్షుడు లాల్ కృష్ణప్రసాద్, నాయకులు ఉస్మాన్, ఫారుక్ తదితరులు పాల్గొన్నారు.

అంగడిచిట్టంపల్లి గేటువద్ద చెక్‌పోస్టు



అంగడిచిట్టంపల్లి గేటు సమీపంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టు

పూడూరు: అక్రమ రవాణాను అరికట్టేందుకు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని చన్గోముల్ ఎస్‌ఐ ఆంజనేయులు తెలిపారు. మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లిగేటు వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాలను తనిఖీ చేస్తున్నామని అన్నారు. అనుమతులు లేకుండా నిషేధిత వస్తువులు తరలిస్తుంటే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అంగడిచిట్టంపల్లిగేటు వద్ద ఆరు మంది సిబ్బందిని ఏర్పాటు చేసి అనుమానం ఉన్నవాహనాలు తనిఖీ చేస్తున్నామని తెలిపారు.

విద్యార్థులకు రుబెల్లా టీకాలు

పరిగి: మండల పరిధిలోని నస్కల్, బర్కత్‌పల్లి ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీకాల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ అనంతమ్మ, నార్మాక్స్ మాజీ డైరెక్టర్ రాజేందర్, టీఆర్ఎస్ నాయకుడు అనంతయ్య, ఉపాధ్యాయుడు వెంకటేశం, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తప్పనిసరి వేయించాలి..

పూడూరు: తట్టు, రుబెల్లా టీకాలను తప్పని సరిగా వేయించాలని పాఠశాల హెచ్ఎం కిషన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నిజాంపేట్‌మేడిపల్లి, మన్నెగూడ జడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలలో చిన్నారులకు టీకాలు వేయించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీకాలు వేయించి ప్రాణాంతకమైన వ్యాధుల భారినుంచి పిల్లలను కాపాడాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం పరిదాబేగం. ఉపాధ్యాయులు నజీమోద్దీన్, ఎస్ఎంసీలు చైర్మన్ యూనుస్,అఫ్జల్‌ఖాన్, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పరిగి: బర్కత్‌పల్లిలో టీకాలు వేస్తున్న సిబ్బంది



పూడూరు: నిజాంపేట్‌మేడిపల్లి పాఠశాలలో టీకాలు వేస్తున్న దృశ్యం

Zone Guide

రేపు గూడూరులో న్యాయ విజ్ఞాన సదస్సు

పరిగి: దోమ మండలం గూడూరులో ఈ నెల 30న న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నట్లు పరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అందె విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించే ఈ సదస్సుకు పరిగి కోర్టు న్యాయమూర్తి భారతి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

దోమ: తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు వచ్చే నెల 4వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని దోమ ఉన్నత పాఠశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ దశరథ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి కోసం రూ. 100, ఇంటర్మీడియెట్ కోసం రూ.200 రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అపరాధ రుసుముతో వచ్చే నెల 14 వరకు చెల్లించవచ్చన్నారు. మధ్యలో బడి మానేసిన వారు, ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పంచాయతీ ఏర్పాటుకు వినతి

బంట్వారం: బస్వాపూర్ గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించాలని కోరుతూ ఆ గ్రామస్తులు కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. దాదాపు 3 వేలకుపైగా జనాభా ఉందన్నారు. తొర్మామిడికి అనుబంధంగా ఉండడంతో అభివృద్ధిలో కుంటుపడుతోందని పేర్కొన్నారు.





మండల పరిషత్ కార్యాలయంలో నాటిన హరితహారం మొక్కలు మేకలకు మేతగా మారుతున్నాయి. రక్షణగా ఇనుప కంచె ఏర్పాటు చేసిన ఫలితం లేకుండా పోయింది. సోమవారం సిబ్బంది ఉన్న సమయంలోనే ఓ మేక హరితహారం మొక్కలను తినేసింది. - బషీరాబాద్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫోటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

లింక్‌కు మోక్షమెన్నడో?



కొత్తూరు మార్గంలో కోతకు గురైన బీటీ రోడ్డు



నాగిరెడ్డిపల్లి మార్గంలో గుంతల్లో నిలిచిన వర్షం నీరు

- దేవనూరు – నాగిరెడ్డిపల్లి రోడ్డు అస్తవ్యస్తం
- 10 కిలోమీటర్ల మేర గుంతలమయం
- 20 కిలోమీటర్లు అదనంగా తిరగాల్సిన దుస్థితి

యాలాల:

మండల సరిహద్దులో ఉన్న ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వానంగా మారి వెక్కిరిస్తోంది. ఈ రోడ్డు గురించి అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు, గిరిజనతండావాసులు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్–బీజాపూర్ అంతర్రాష్ట్ర రహదారికి లింకుగా ఉన్న రోడ్డుకు ఏళ్లుగా మోక్షం కలగకపోవడంతో వాహనదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని దేవనూరు నుంచి బొంరాస్‌పేట మండలం నాగిరెడ్డిపల్లి వరకు సమారు 10 కిలోమీటర్ల రహదారి గుంతలమయమై అస్తవ్యస్తంగా మారింది. ఈ రోడ్డు అటు అంతరాష్ట్ర రహదారికి లింకు అవడంతో పాటు హైదరాబాద్, పరిగి, షాద్‌నగర్ ప్రాంతాలకు వెళ్లే వారికి దగ్గరి మార్గం. తాండూరు నుంచి కొడంగల్ మీదుగా కాకుండా దేవనూరు, కొత్తూరు మీదుగా పరిగి, హైదరాబాద్ వెళ్లే వారికి సుమారు 20 కిలోమీటర్ల దూరం తగ్గే అవకాశం ఉంది. అయినప్పటికి ఈ దారి విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తాండూరు నుంచి దేవనూరు వరకు ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డు సౌకర్యం బాగానే ఉన్నప్పటికి సరిహద్దు దాటిన తరువాత అధ్వానంగా ఉందని వాహనదారులు పేర్కొంటున్నారు. దీంతో దూరప్రాంతాలకు వెళ్లేందుకు దగ్గరి మార్గం అయినప్పటికీ, రోడ్డు దుస్థితి కారణంగా వాహనదారులు కొడంగల్ మీదుగా వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ విషయంలో రెండు మండలాల అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి రోడ్డు మంజూరుకు నిధులు అయ్యేలా కృషి చేయాలని కోరుతున్నారు.

zone guide

నిమజ్జనంలో డీజేలకు అనుమతి లేదు

యాలాల: వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని మండలంలో ప్రశాంతంగా జరుపుకొనేలా ప్రతిఒక్కరూ సహకరించాలని యాలాల ఎస్ఐ వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. నిమజ్జన కార్యక్రమంలో డీజే ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని తెలిపారు. నిమజ్జన ఊరేగింపు సందర్భంగా కదిలే వాహనాలకు.. తీగలతో కూడిన విద్యుత్ కనెక్షన్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇటువంటి తీగలతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున జనరేటర్ వాడుకోవాలని సూచించారు. మద్యం తాగి ఊరేగింపులో పాల్గొనవద్దని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతిఒక్కరూ సంయమనంతో వేడుకలు ముగించుకోవాలలని పిలుపునిచ్చారు.

బషీరాబాద్‌లో భారీ బందోబస్తు

బషీరాబాద్: మండలంలో మంగళవారం నిర్వహించనున్న వినాయక నిమజ్జనానికి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ షర్ఫొద్దీన్ తెలిపారు. మండలంలో మొత్తం 123 విగ్రహాలు ప్రతిష్ఠించారని, మంగళవారం 73 విగ్రహాలు నిమజ్జనానికి తరులుతాయని చెప్పారు. మధ్యాహ్నం వరకు శాంతియుతంగా నిమజ్జనాలు పూర్తి చేయాలని సూచించారు. బక్రీద్, గణేశ్ నిమజ్జనం(9 రోజుల) ఒకే రోజు ఉన్నందున కులమతాలకు అతీతంగా వ్యవహరించాలని కోరారు. ఉత్సవ కమిటీల నిర్వాహకులు ఇందుకోసం చొరవ తీసుకోవాలని తెలిపారు.

తాండూరులో కూరగాయల ధరలు.. కిలోకు

టమాట	రూ.50	బీన్స్	రూ.50
ఆలుగడ్డ	రూ.20	బీర	రూ.40
దొండ	రూ.50	కాకర	రూ.40
క్యారెట్	రూ.80	వంకాయ	రూ.40
ఉల్లి	రూ.35	చిక్కుడు	రూ.40
పచ్చి మిర్చి	రూ.40	క్యాలీఫ్లవర్	రూ.30
క్యాబేజి	రూ.30	కీర	రూ.40
బెండ	రూ.40	క్యాప్సికం	రూ.60

చీరల పంపిణీకి వివరాలివ్వండి

బషీరాబాద్: బతుకమ్మ పండుగకు రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న చీరల పంపిణీ కోసం తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న మహిళల వివరాలు అందజేయాలని తహసీల్దార్ వెంకటయ్య డీలర్లకు సూచించారు. కార్డులో పేరు ఉన్న 18 యేళ్లు నిండిన మహిళలందరూ రేషన్ కార్డు, ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలను ఈ నెల 30లోపు అందజేయాలని సూచించారు. సోమవారం మధ్యాహ్నం తహసీల్దార్ కార్యాలయంలో ఈ విషయమై డీలర్లతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజు, వివిధ గ్రామాల డీలర్లు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు చేసేవరకూ పోరాటం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

యాలాల: సీపీఎస్ రద్దును కోరుతూ సెప్టెంబర్ 1న చేపట్టనున్న సామూహిక సెలవుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఉపాధ్యాయులు, మండల పరిషత్ ఉద్యోగులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాలాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో టీపీయూఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీకాంతరావు, నరహరిరెడ్డి మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేసే వరకూ పోరాటం కొనసాగిస్తామని చెప్పారు. టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో చేపట్టనున్న సామూహిక సెలవు కార్యక్రమానికి టీపీయూఎస్ పూర్తి సహకారం అందిస్తుందని వెల్లడించారు. సీపీఎస్ రద్దు కోరుతూ చేపడుతున్న సామూహిక సెలవు కార్యక్రమం పట్ల కొన్ని సంఘాలు యూటర్న్ తీసుకున్నాయని ఆరోపించారు. అనంతరం ఎంపీడీఓ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. మండల పరిషత్ ఉద్యోగులు నరేందర్, ముకుంద్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు కలీం, ఉదయ్‌కుమార్ ఉపాధ్యాయులు బస్వరాజ్, కాలప్ప, భరత్, అంబదాస్, శ్రీశైలం ఉన్నారు.

పెద్దేముల్ మండలంలో చిరు జల్లులు



పెద్దేముల్‌లో కురుస్తున్న వర్షం

పెద్దేముల్: మండలంలోని పెద్దేముల్, మారేపల్లి, జనగాం, గాజీపూర్, బుద్దారం, నాగులపల్లి, తట్టెపల్లితో పాటు పలు గ్రామాల్లో సోమవారం చిరు జల్లులు కురిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు అడపాదడపా వర్షం పడింది. దీంతో రైతులు సాగు చేసిన పత్తి, చెరుకు, కంది, పసుపు పంటలకు ఊరట లభించింది. చెదురుమదురు వర్షాలకు కర్షకులు పొలం పనుల్లో బిజీబిజీగా కనిపిస్తున్నారు. పత్తి పంటల్లో కలుపు తీసి మందులు వేస్తున్నారు. పురుగుల బెడద నుంచి పంటలను కాపాడుకునేందుకు మందులు పిచికారీ చేస్తున్నారు. పెసర పంటలు వర్షాభావంతో ఎండిపోయాయని కనీసం పత్తి, కంది పండితేనే బతుకు బండి సాగుతుందని చెబుతున్నారు. భారీ వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు.



వెండితెర



వివేకం: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
అర్జున్‌రెడ్డి: శాంతిమహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00

లోకల్ వాయిస్

అక్రమ మైనింగ్ ఆపాలి



తాండూరు మండల పరిధిలోని ఓగీపూర్ గ్రామ సర్వేనంబర్ 129/21 పట్టాభూమిలో కొందరు వ్యక్తులు చొరబడి అక్రమ మైనింగ్ చేస్తున్నారు. ఈ విషయంపై తాండూరు తహసీల్దార్‌తో పాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమాలకు అడ్డుకట్టవేయాలి. లేదంటే సహజ సంపద అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తుంది.

- నర్సింలు, ఓగీపూర్, బషీరాబాద్

ప్రభుత్వ భూములు కబ్జా



అనుమతులు లేకుండా నాపరాతి తవ్వకాలు జరుపుతున్నారు. ప్రభుత్వ భూముల్లో కబ్జాలకు పాల్పడి వ్యాపారులు రూ.కోట్లు ఆర్జిస్తున్నారు. ఒకప్పుడు ఏమీ లేని వ్యక్తులు ఓగిపూర్, కరన్‌కోట్ గనుల పుణ్యమా అని కోట్లకు పడగలెత్తారు. అధికారులు మామూళ్లకు అలవాటు పడి అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. ఇప్పటికైనా స్పందించి సర్కారు భూములను కాపాడాలి.

- శ్రీనివాస్, కరన్‌కోట్, బషీరాబాద్

నిమజ్జనానికి సహకరించాలి

తాండూరు: వినాయక నిమజ్జన సందర్భంగా నిర్వహించే శోభాయాత్రకు అందరూ సహకరించాలని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ కోరారు. పట్టణంలోని తులసీ గార్డెన్‌లో పోలీసు శాఖ ఆధ్వర్యాన సోమవారం ఉత్సవ కమిటీ సభ్యులతో శాంతి సమావేశం నిర్వహించారు. హిందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగే శోభాయాత్రను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. డీఎస్పీ రామచంద్రుడు మాట్లాడుతూ.. మధ్యాహ్నంలోపు ఊరేగింపు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ సీఐ ప్రతాపలింగం, రూరల్ సీఐ సైదిరెడ్డి, ఎస్సై నాగార్జున, నర్సింహులు, పాండు ఉన్నారు.



ఇళ్ల మధ్య మురుగు గుంత

గొట్లపల్లిలో ఇళ్ల మధ్య ఉన్న ఓ పెంట గుంత.. బావిగా మారింది. దీనిలో చేరిన మురుగు నీటితో దుర్గంధం వ్యాపించడంతో పాటు దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. కార్యదర్శి రాములును అడగగా గ్రామ సభ ఏర్పాటు చేసి గుంతను పూడ్చి వేస్తామన్నారు. **- పెద్దేముల్:**

జయములివ్వు బొజ్జగణేశా



తాండూరు: మండపం వద్ద భక్తులకు అన్నదానం



యాలాలలో పూజలందుకుంటున్న గణేశుడు



కరన్‌కోట్: ముదిరాజ్ యువజన సంఘం వినాయకుడు



బషీరాబాద్: పూజలో రోహిత్



పెద్దేముల్‌లో గణనాథుడు

తాండూరు: తాండూరు పట్టణంలో వినాయక చవితి ఉత్సవాలు నాలుగో రోజైన సోమవారం వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు గణేశుడి మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాము చేసే పనుల్లో విజయం సాధించేలా చూడాలని వేడుకున్నారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ పట్టణంలోని పలు వినాయక మండపాల్లో స్వామివారికి పూజలు చేశారు. నాయకులు రాజుగౌడ్, పట్లోళ్ల నర్సింహులు ఉన్నారు..

పూజల్లో బీజేపీ నేతలు..

తాండూరు టౌన్: పట్టణంలోని మొదటి వార్డులో సోమవారం బీజేపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. వార్డు కౌన్సిలర్ బొప్పి అంజలి, బీజేపీ బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొప్పి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు బంటారం భద్రేశ్వర్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వామివారి భజనలు..

యాలాల: మండలంలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. రాత్రి వేళ ప్రత్యేక భజన కార్యక్రమాలతో మండపాలు సందడిగా కనిపిస్తున్నాయి. దేవనూరు, యాలాల, బెన్నూరు, జుంటుపల్లి, అగ్గనూరు, లక్ష్మీనారాయణపూర్, తిమ్మాయిపల్లి తదితర గ్రామాల్లో గణనాథుడు ఘనంగా పూజలందుకున్నాడు. ఐదో రోజు నిమజ్జనం చేసేందుకు ఆయా గ్రామాల ప్రజలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

భక్తులకు అన్నదానం..

పెద్దేముల్: మండలంలోని పెద్దేముల్, జనగాం, గాజీపూర్, కందనెల్లితండాతో పాటు పలు గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథుడు భక్తుల పూజలందుకుంటున్నాడు. ఉదయం, సాయంత్రం వేళల్లో భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేస్తున్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

కిక్కిరిసిన మండపాలు..

కరన్‌కోట్: వినాయక చవితి సందర్భంగా తాండూరు మండలంలోని వాడవాడలా కొలువైన గణనాథుడి మండపాలు భక్తులతో కిక్కిరిసి కనిపిస్తున్నాయి. స్వామివారికి ప్రీతిపాత్రమైన ఆహార పదార్థాలతో నైవేద్యాలు సమర్పిస్తున్నారు.

మంతట్టిలో అన్నదానం..

బషీరాబాద్: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిష్ఠించిన గణేశుడికి కాంగ్రెస్ పార్టీ నేత రోహిత్ మహరాజ్ స్వామి. రాజరత్నం శివవప్రసాద్, నరేష్‌చౌహాన్, రాములు, పవన్ తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. మంతట్టి గ్రామంలో బుడగజంగాలు ఏర్పాటు చేసిన స్వామివారి వద్ద అన్నదానం చేశారు.

న్యూస్ బాక్స్

పాఠశాల అభివృద్ధికి కృషి



దుస్తులు,కుర్చీలు అందజేస్తున్న సర్పంచ్ తదితరులు

పెద్దేముల్: స్థానికుల సహకారంతో మంబాపూర్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచు రేణమ్మ అన్నారు. స్థానిక పాఠశాల విద్యార్థులకు సోమవారం యూనిఫారాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగానికి అనేక నిధులు మంజూరు చేస్తోందన్నారు. విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. సర్పంచ్‌తోపాటు గ్రామస్తులు నర్సింహులు, ప్రవీణ్‌లు తమ ఖర్చులతో పాఠశాలకు కుర్చీలు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచు గోవర్ధన్‌రెడ్డి, పాఠశాల వైస్‌చైర్‌పర్సన్ సరస్వతి, హెచ్‌ఎం చంద్రయ్య, ఎస్‌ఎంసీ మాజీ చైర్మన్ వెంకటయ్య, బీడీసీ నిర్వాహకులు ఇస్మాయిల్,బాలమణి, ఉర్మిళ పాల్గొన్నారు.

స్ప్రే పంపుల కోసం ఎదురుచూపు

వికారాబాద్: పత్తి, కూరగాయ పంటలకు స్ప్రే చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే పంపుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. సకాలంలో ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది పత్తి వేయరాదని చెప్పిన వ్యవసాయ అధికారుల మాటలు విన్న రైతులు సోయాబీన్ ఇతరేతర పంటలు వేసి ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు చవిచూశారు. ఈ ఏడాది వ్యవసాయ అధికారుల మాటలు నమ్మకుండా మండలంలో రైతులకు ఇష్టమైన పత్తి పంటను అధిక విస్తీర్ణంలో సాగుచేశారు. నెలరోజులుగా వర్షాలు లేక పత్తిపంటకు ఎర్రతెగుళ్లు సోకి పాడవుతోంది.

ఇంటర్వ్యూ

రామచంద్రుడు
అంశం: నిమజ్జనం, భద్రత
హోదా: డీఎస్పీ



ప్రశ్న: డివిజన్ పరిధిలో ఎన్ని వినాయక మండపాలు ఏర్పాటు చేశారు.
జవాబు: మొత్తం 780 వరకు మండపాలున్నాయి. పట్టణంలో 251 మండపాలు ఏర్పాటు చేశారు.
ప్రశ్న: ఎంత మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేశారు.
జవాబు: నిమజ్జన కార్యక్రమంలో 600 మంది పోలీసు బలగాలతో భద్రత ఏర్పాటు చేస్తున్నాం. అందులో ఒక అడిషనల్ ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు, 15 మంది సీఐలు, 45 మంది ఎస్సైలు, ఐడీ పార్టీలు, మఫ్టీ పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నాం.
ప్రశ్న: నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఎలాంటి ఏర్పాట్లు చేశారు.
జవాబు: కోకట్ గ్రామంలో ఉన్న కాగ్నానదిలో నిమజ్జనం చేసేందుకు బందోబస్తు చేస్తున్నాం. 10 ఏళ్ల లోపు ఉన్న చిన్నారుల నది వద్దకు రాకుండా చర్యలు తీసుకుంటున్నాం.
ప్రశ్న: శోభాయాత్రలో డీజేలకు అనుమతులు ఇస్తున్నారా..
జవాబు: డీజేలను అనుమతి ఇవ్వడం లేదు. ఎవరూ నిబంధనలను అతిక్రమించవద్దు. నిమజ్జనానికి ఒక్క రోజు ముందుగానే మద్యం దుకాణాలు మూసివేసేలా చర్యలు తీసుకున్నాం. నిమజ్జనం వరకు మద్యం విక్రయాలు ఆపేస్తాం.
ప్రశ్న: సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేశారా.
జవాబు: సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేశాం. పట్టణంలోని అన్ని చోట్ల కెమెరాలున్నాయి. ప్రతి ఇన్‌స్పెక్టర్ వెంట ఒక వీడియో గ్రాఫర్‌ను అందుబాటులో ఉంటారు.

- తాండూరు:



బడిలో అన్నీ సమస్యలే



పాఠశాలలో వర్షం నీటి గుంట



పాఠశాల ఆవరణలోకి వస్తున్న మురుగు నీరు



మురుగు నీటిలోంచి వస్తున్న విద్యార్థులు

వికారాబాద్: మండలంలోని ఘనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు తాండవిస్తున్నాయి. పాఠశాలలో సుమారు 140 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వారికి సరిపడు గదులు, మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ముందు ఉన్న క్రీడా మైదానం గుంతలమయంగా మారడంతో వర్షం నీరు పాఠశాల ఎదుట వర్షం నీరు నిలువ ఉండడంతో దుర్గంధంగా వ్యాపిస్తోంది. దీంతో విద్యార్థులు తరగతి గదుల్లోకి వెళ్లాలంటే ఆ నీటిగుంట నుంచే వెళ్లాల్సి వస్తోంది. మరుగుదొడ్లు ఉన్నా నీటి వసతి లేక నిరుపయోగంగా మారాయి. మురుగు కాలువలు లేక గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వచ్చే మురుగు నీరు పాఠశాల ముందుకు వస్తోంది. ఈ నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలకు ఆవాసంగా మారింది. పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు లోనికి చొరబడి చదువులకు ఆటంకం కలిగిస్తున్నాయని విద్యార్థులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

ప్రహరీని నిర్మించండి



ధారూరు: నాగారంలోని ప్రాథమిక పాఠశాలకు నిర్మించిన ప్రహరీ పాడైంది. దీంతో మేకలు, పశువులు లోపలికి వస్తున్నాయి. హరితహారం కింద నాటిన మొక్కలను నాశనం చేస్తున్నాయి. ప్రహరీ లేక పందులు కూడా పాఠశాల లోపలికి వస్తున్నాయి. దీంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

న్యూస్ బాక్స్

స్ప్రే పంపుల కోసం ఎదురుచూపు

వికారాబాద్: పత్తి, కూరగాయ పంటలకు స్ప్రే చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే పంపుల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. సకాలంలో ప్రభుత్వం సరఫరా చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గతేడాది పత్తి వేయరాదని చెప్పిన వ్యవసాయ అధికారుల మాటలు విన్న రైతులు సోయాబీన్ ఇతరేతర పంటలు వేసి ప్రకృతి వైపరీత్యాలతో నష్టాలు చవిచూశారు. ఈ ఏడాది వ్యవసాయ అధికారుల మాటలు నమ్మకుండా మండలంలో రైతులకు ఇష్టమైన పత్తి పంటను అధిక విస్తీర్ణంలో సాగుచేశారు. నెలరోజులుగా వర్షాలు లేక పత్తిపంటకు ఎర్రతెగుళ్లు సోకి పాడవుతోంది. ఈ క్రమంలో పంటకు క్రిమి సంహారక మందులు పిచికారీ చేసి కాపాడుకునేందుకు స్ప్రే పంపుల కోసం రెండు నెలలుగా వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు స్పందించడంలేదు. మూడు రోజుల క్రితం కురిసిన వర్షాలకు పత్తిపంట చిగురించడంతో ఆశలు పెంచుకున్న రైతులు సబ్సిడీ స్ప్రే పంపుల కోసం ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్ప్రే పంపులు సరఫరా చేయాలని కోరుతున్నారు.

సామూహిక సెలవు పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

ధారూరు: సెప్టెంబర్ 1న సామూహిక సెలవు పోస్టర్‌ను మండల పరిషత్, రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది సోమవారం విడుదల చేశారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దు చేయాలని, పాత పెన్షన్ స్కీంను మంజూరు చేయాలని డిమాండు చేస్తూ సామూహిక సెలవు కార్యక్రమాన్ని వారు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మాస్ లీవ్ పత్రాన్ని రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది తహసీల్దార్ గాయత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ మున్నయ్య, ఆర్ఐలు యాదయ్య, శ్రీలత, ఐకేపీ ఏపీఎం దేవయ్య, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

నత్త నడకన ‘భగీరథ’



ఎన్కేపల్లిలో కొనసాగుతున్న భగీరథ పనులు

మోమిన్‌పేట: మిషన్ భగీరథ పనులు నత్త నడకన కొనసాగడంతో మండలంలోని ఎన్కేపల్లి గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి వెంట వేస్తున్న పైపులైన్ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. పైపులైన్ పనులు మందకొడిగా నడవడంతో పొలాలకు ఎరువులు, వ్యవసాయ పనిముట్లను తీసుకెళ్లేందుకు గ్రామస్తులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. గ్రామం సమీపంలో పనులు చేయడంలో జాప్యం చేస్తున్నారు. మర్పల్లి మండలానికి చెందిన నాలుగు గ్రామాల ప్రజలు నిత్యం వికారాబాద్‌కు ఎన్కేపల్లి మీదుగా వెళ్తుంటారు. వారంతా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. కాంట్రాక్టర్ పనులు వేగవంతం చేయడం లేదని ఆరోపిస్తున్నారు. వర్షాలు పడితే రోడ్డంతా బురదమయంగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పనులు వేగవంతం చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

పూజలందుకుంటున్న గణనాథులు



ధారూరు: వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు



ధన్నారంలో పూజలు చేస్తున్న ప్రసాద్‌కుమార్

ధారూరు: మండల కేంద్రంలో నెలకొల్పిన వినాయక విగ్రహాలకు నాలుగు రోజుల నుంచి పూజలు కొనసాగుతున్నాయి. గ్రామంలోని వివిధ కాలనీల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. మండపాల వద్ద ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేస్తున్నారు. సోమవారం వీరభద్రేశ్వర ఆలయంలో వినాయక మండపం వద్ద అన్నదానం చేశారు. అనంతరం కోట్‌పల్లి ప్రాజెక్టులో నిమజ్జనం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని ధన్నారంలో మాజీమంత్రి ప్రసాద్‌కుమార్ గణనాథున్ని సోమవారం దర్శించుకున్నారు.

లోకల్ వాయిస్

వీధిలైట్లు వేయడం లేదు



నవాబుపేట: గ్రామాల్లో వీధిలైట్లు కూడా వేయడంలేదు. ఇదేమని స్థానిక సర్పంచ్‌ను అడిగితే నిధులు లేవని సమాధానం చెబుతున్నాడు. ఏడాది నుంచి గేట్‌వనంపల్లిలో వీధిలైట్లు లేక స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. గ్రామం మొత్తం అంధకారంలో మునుగుతోంది. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు. అధికారులు స్పందించి లైట్లు వేయించాలి.

– రత్నం, టీఆర్ఎస్ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు

బీటీ రోడ్డు వేయాలి



మోమిన్‌పేట: కోల్కుందకు చంద్రాయన్‌పల్లి మీదుగా ఉన్న రోడ్డుకు బీటీ వేయాలి. మండల కేంద్రానికి వచ్చేందుకు మూడు గ్రామాల ప్రజలు 8 కిలోమీటర్లు అదనంగా తిరిగి వెళ్లాల్సి వస్తోంది. బీటీ రోడ్లకు రీబీటీ, మెటల్ రోడ్లను నూతన బీటీ రోడ్లుగా ప్రభుత్వం మారుస్తున్నా ఈ రోడ్డుకు మోక్షం లభించడం లేదు. రోడ్డు మొత్తం కంకర తేలి గుంతలమయమైంది.

– శంకర్, ఎంపీటీసీ సభ్యుడు కోల్కుంద

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



వెండితెర



నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : (వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00
జయ జానకి నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30



నాసిరకం మ్యాన్‌హోల్స్

వికారాబాద్ అర్బన్: పట్టణంలోని మల్లికార్జున దేవాలయం ఎదుట ఉన్న నడి రోడ్డులో లోతైన గుంత ఏర్పడింది. శాటిలైట్ పనుల్లో భాగంగా ఈ రోడ్డులో ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్ నాసిరకంగా నిర్మించారు. దీంతో ఈ పరిస్థితి ఏర్పడింది. రైల్వేస్టేషన్ వెళ్లేందుకు ఇదే ప్రధాన దారి కావడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

Zone Guide

నేడు రైతులకు అవగాహన సదస్సు

అనంతగిరి: ప్రభుత్వం చేపడుతున్న సంకల్పంతో కార్యసిద్ధి కార్యక్రమంపై రైతులకు మంగళవారం అవగాహన ఇచ్చేందుకు సదస్సును నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం వికారాబాద్‌లోని అంబేద్కర్ భవనంలో ఉదయం 10-30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సంజీవరావు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పిల్లలకు ఎంఆర్ టీకా తప్పనిసరి

అనంతగిరి: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పాఠశాలల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది తరుపున విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని వైద్యాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం పీరంపల్లిలోని పాఠశాలలో విద్యార్థులకు, అంగన్‌వాడీ పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రఘురాం, వైద్య సిబ్బంది శంకరమ్మ, సంతోష, సరిత తదితరులు పాల్గొన్నారు.



పీరంపల్లిలో టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

మొక్కల పంపిణీ



మొక్కలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని నారాయణపూర్, పెండ్లిమడుగు గ్రామాల్లో విద్యార్థులు, అంగన్‌వాడీలు, రేషన్‌డీలర్‌తో పాటు పలువురికి సోమవారం మొక్కలు పంపిణీ చేశారు. హరితహారంలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని సూచించారు.

10 గంటలకే ప్రారంభించాలి

– శాంతి సమావేశంలో ధారూరు సీఐ ఉపేందర్

ధారూరు: వినాయక విగ్రహాల సామూహిక ఊరేగింపును ఉదయం 10 గంటలకే ప్రారంభించి సాయంత్రం వరకు నిమజ్జనం చేయాలని సీఐ ఉపేందర్ తెలిపారు. ధారూరు పోలీస్‌స్టేషన్‌లో వినాయక కమిటీల శాంతి సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. కొంతమంది అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తారని, వారిని గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీలకు సూచించారు. ధారూరులో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా టీఆర్‌ఎస్‌వీ ఇన్‌చార్జి కుమ్మరి శ్రీనివాస్, టీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కావలి అంజయ్య, ధారూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజునాయక్, కోఆప్షన్ సభ్యుడు హఫీజ్, వివిధ పార్టీల నాయకులు చంద్రమౌళి, అవుసుపల్లి అంజయ్య, ఎం.రమేశ్, ఇబ్రహీం, శెట్టి శివానందం, చిన్నయ్యగౌడ్, మల్లేశంగౌడ్, యాకూబ్, ముజాఫర్, పోటరీ చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



శాంతి సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ఉపేందర్

పంచాయతీ ఏర్పాటుకు వినతి

బంట్వారం: బస్వాపూర్ గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించాలని కోరుతూ ఆ గ్రామస్తులు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. దాదాపు 3 వేలకుపైగా జనాభా ఉందన్నారు. తొర్మామిడికి అనుబంధంగా ఉండడంతో అభివృద్ధిలో కుంటుపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోహన్‌రెడ్డి, శాఖం నర్సింహులు, బీ.కృష్ణ, టీ.నర్సింహులు, పురోషత్తం, బీ.నర్సింహులు, హన్మంత్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో పాల్గొనాలి: ఎమ్మెల్యే

మోమిన్‌పేట: ఉద్యోగ విరమణ తర్వాత సమాజ సేవలో పాల్గొనాలని ఎమ్మెల్యే సంజీవరావు అన్నారు. మండల కేంద్రంలోని ఏజీఆర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించిన వీఆర్‌ఓగా పదవి విరమణ చెందిన పీ.మాధవరెడ్డి సన్మానసభలో ఆయన మాట్లాడారు. మేధావులకు సలహాలు అందిస్తూ నవ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు ఉద్యోగ బాధ్యతలు చేపట్టినందున ప్రస్తుతం మార్గదర్శకులుగా ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి ఎంపీపీ సుమిత్ర, మోమిన్‌పేట మండల పరిషత్ ఉపాధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, సర్పంచ్ వడ్ల చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యుడు ప్రభు, టీజీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బల్వంత్‌రెడ్డి, రాచప్ప, కృష్ణారెడ్డి, అశోక్‌కుమార్, శంకర్, సమద్, రఘు, మల్లేశ్, మహేశ్వర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాధవరెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

బతుకమ్మ చీరల పంపిణీలో పారదర్శకత పాటించాలి

మోమిన్‌పేట: బతుకమ్మ చీరల పంపిణీలో పారదర్శకత పాటించాలని ఎంపీడీఓ శైలజరెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ షాహిదాబేగంతో కలిసి సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్ల పైబడిన ప్రతీ మహిళకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలన్నారు. ఆహార భద్రతా కార్డులో పేరు నమోదై ఉంటే చాలని, సెప్టెంబరు 20 నుంచి గ్రామాల్లో పంపిణీ చేయాలని సూచించారు. ప్రతీ గ్రామానికో నోడల్ అధికారిని నియమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ లక్ష్మీ, ఆయా వీఆర్‌ఓలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

దర్బారుకు రెండు దరఖాస్తులు

మోమిన్‌పేట: మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బారుకు రెండు దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీఓ శైలజరెడ్డి తెలిపారు. ఇందులో ఆసరా పింఛన్ల కోసం రెండు దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యదర్శులచే విచారణ జరిపించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ లక్ష్మి, ఎంఈఓ శంకర్, ఏపీఎం ఆనంద్, ఏపీఓ అంజిరెడ్డి, ఏఈఈ పీఆర్ ప్రణీత్‌కుమార్, కార్యదర్శులు పాల్గొన్నారు.

బంట్వారంలోనూ..

బంట్వారం: మండల కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదర్బారులో రెండు దరఖాస్తులు వచ్చాయి. ఆయా గ్రామాల నుంచి వచ్చిన అర్జీదార్ల దరఖాస్తులను ఎంపీడీఓ కృష్ణకుమారి స్వీకరించారు. అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఈఓపీఆర్‌డీ లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జగదాంబ, ఐకేపీ ఏపీఎం రాజు, ఈజీఎస్ ఏపీఓ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



సత్యనారాయణరెడ్డి
అంశం: నిమజ్జన ఏర్పాట్లు
మున్సిపల్ కమిషనర్, వికారాబాద్



ప్రశ్న: వినాయక మండపాల వద్ద, శోభాయాత్రకు వెళ్లే రోడ్లు ఏమాత్రం బాగా లేవు, వాటిని బాగుచేస్తారా?
జవాబు: రోడ్లు బాగా లేకుంటే మా దృష్టికి తీసుకొస్తే నల్లమట్టి వేయిస్తున్నాం. రోడ్లలో కంకరతో గుంతలు పూడ్చేస్తున్నాం.
ప్రశ్న: ప్రతిసారి శోభాయాత్ర సమయంలో గుంతలు పూడ్చేస్తారు. సమస్యల అలానే ఉండిపోతుంది. ఎందుకు?
జవాబు: శాటిలైట్ పనుల్లో భాగంగా మ్యాన్‌హోల్స్ నిర్మాణానికి రోడ్లను తవ్వడంతోనే ఈ పరిస్థితి నెలకొంది. త్వరలో రోడ్లను బాగుచేసేందుకు ప్రణాళికలు చేస్తున్నాం.
ప్రశ్న: నిమజ్జనం సందర్భంగా చెరువు వద్ద, రోడ్లపై గుంతలు పూడ్చడానికి ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారు?
జవాబు: సుమారు రూ.4లక్షలు ఖర్చు పెట్టి శోభాయాత్ర వెళ్లే రోడ్లను బాగుచేస్తున్నాం. ఎక్కడ గుంతలు ఉన్నాయో అక్కడ పూడ్చేయాలని సిబ్బందిని ఆదేశించాం.
ప్రశ్న: ఏ చెరువు వద్ద నిమజ్జనానికి ఏర్పాటు చేస్తున్నారు?
జవాబు: గతంలో కొంపల్లి చెరువులో నిమజ్జనం చేసేవారు. ఇప్పుడు నీరులేదు. ఈసారి ఎబ్బనూరు చెరువులో నిమజ్జనం చేయాలని అనుకుంటున్నాం.
ప్రశ్న: ప్రధాన రోడ్లల్లో వీధిదీపాలు ఏర్పాటు చేస్తున్నారా?
జవాబు: అన్ని రోడ్లలో ఇప్పటికే ఎల్‌ఈడీ లైట్లు ఏర్పాటుచేశాం. ఎక్కడైనా లేకుంటే కొత్తగా ఏర్పాటు చేస్తాం.
ప్రశ్న: వినాయక మండపాల వారికి ఏం చెబుతారు?
జవాబు: నిమజ్జనం ఏ రోజు చేస్తారోనే విషయాన్ని ముందుగా సమాచారం ఇవ్వాలి. అక్కడ క్రేన్, ఇతర వసతులు కల్పిస్తాం. ఎవరికి వారుపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.

– వికారాబాద్ అర్బన్